MBOIS 309 H:-7.0
(w)-4.8

శరత్

దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

నాటికలు

దేవులపల్లి కృష్ణశాస్త్రి
సన్నానసంపు ప్రచురణ

SARMISHTA

Krishna Sastri's Plays

(All broadcast by
All India Radio)

© **Devulapalli Venkata Krishna Sastri**

Golden Jubilee
(First) Edition :
January 1975

Published by
DEVULAPALLI KRISHNA SASTRI
SANMAANA SANGHAM, MADRAS.

Printed at
FREEDOM PRESS,
Madras-600021.

Cover Design :
BUJJAI

Price :
Rs 8-00

ప్రాప్తిస్థానం :

కృష్ణశాస్త్రి సన్మానసంఘం
ప్రచారకార్యాలయం,
14. సుంకురామచెట్టి స్ట్రీట్,
మదరాసు-1.

V

ఆత్మీయుడూ

ఆప్తమిత్రుడు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి

మనది ఒకేఒక సంస్కార సమాజం - మనం ఒకేరకపు సాహితీకుటుంబంలో వారం. గురు దేవుని ఆంతేవాసులం - కనుక దగ్గరచుట్టాలం.

ఈ చుట్టరికం దాదాపు అర్ధశతాబ్దినుంచి విలబడి వస్తూంది. నా పద్యాలంటే, గేయాలంటే మీ కెంత ఇష్టమో నాకు తెలుసు, మీకు తెలుసు. మీ రెట్టి రసజ్ఞులో, కవులో నాకు తెలుసు.

మీరు పోరగా పోరగా ఇప్పటికి ఇవిగో శర్మిష్ఠ మొదలైన నా నాటికలు:

ఇందులోని నాటికలు :

శర్మిష్ఠ

కృష్ణాష్టమి

యమునావిహారి

ఏడాడిపొడుగునా

గౌతమి

వేణుకుంజం

కవితా స్వర్ణోత్సవం

శ్రీ కృష్ణశాస్త్రిగారికి 77 నిండాయి. అయితే వారి కలానికి ప్రౌఢయౌవనం వచ్చిందిగాని, వృద్ధాప్యం రాలేదు. వయసు పైబడుతున్న కొద్దీ వారి మనసుకు వైశాల్యం, భావనకు పదను పెరుగుతున్నాయి. ఆయన ప్రాపీన ప్రతి వాక్యంమీద, ఆయన ప్రత్యేకముద్ర ఉంటుంది. తెలుగు నుడికి జిలుగూ వెలుగూ సంతరించి, తెలుగుకవితను క్రొత్త పుంతలు త్రొక్కించిన వైతాళికులలో శాస్త్రిగారు ప్రముఖులు. భావకవితోద్యమానికి వారు ప్రవక్తలు. ఆ నవ్య కవితారీతికి ఒరవడి వారి 'కృష్ణపక్షము.'

'కృష్ణపక్షము' 1925 లో వెలువడింది. ఇప్పటికి 50 ఏండ్లక్రితం. ఒకవిధంగా ఆ ప్రచురణ నవ్యకవితకు నాంది. అందువలన, 1975 కృష్ణశాస్త్రి కవితకే గాక, ఆధునిక కవితావిర్భావానికి స్వర్ణోత్సవవత్సరం- ఈ సంవత్సరాన్నే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "తెలుగు సంస్కృతి వికాస వత్సరం"గా ప్రకటించి ఉండడం ఒక విశేషం- ఆ కారణంచేత శ్రీ శాస్త్రిగారిని తగువిధంగా సత్కరించాలని

కొందరు మిత్రులం, ఆరాధకులం, కలిసి, ఒక సన్మాన వంపుంగా ఏర్పాడ్డాం.

కవిసత్కారం అనేకవిధాలు. వెనుకటి యుగంలో రాజులు, జమీందార్లు, తమ ఆస్థానాల్లో పండితసమక్షంలో వారిచేత కవితాగానం చేయించి, వారికి, మెచ్చుకోలుతో పాటు, ధనకనక వస్తువాహనాలు సమర్పించి గౌరవించే వారు. 'రాజయుగం' పోయింది. 'ప్రజాయుగం' వచ్చింది. రచయితలను కొంతవరకు కేంద్రప్రాంతీయ ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి, గౌరవిస్తున్నాయి. రసజ్ఞులైన పౌర ప్రముఖులు అక్కడక్కడ కవులకు, కథకులకు, పండితులకు, నాటకకర్తలకు సన్మానాలు ఏర్పాటు చేస్తున్నారు. పూలమాలలు, దుశ్శాలువలు మొదలుకొని, 'పర్సు'లవరకు సమర్పించి రచయితల యెడల తమ గౌరవాదరాలు తెలియ పరచుకుంటున్నారు.

శ్రీ కృష్ణశాస్త్రిగారిని, ఈ స్వర్ణోత్సవసందర్భంలో ఏవిధంగా సత్కరించాలన్న ప్రశ్న చర్చకు వచ్చింది.

తెలుగు సాహిత్యరంగంలో విలువలు తారుమారయి పోతున్న ఈ దినాలలోకూడా, మారని విలువ శ్రీ కృష్ణశాస్త్రిగారు. వారి సినీమాపాటలకుకూడా సాహిత్యగౌరవం ఉంది. అయితే వారి 'కృష్ణపక్షము - ప్రవాసము - ఊర్వశి' గాని, ఆ తరువాత రచించిన వందలాదిపద్యాలు, భావగీతాలు, పాటలు, రేడియోనాటికలు, యక్షగానాలు, ప్రసంగాలు, వ్యాసాలుగాని ఈనాడు తెలుగునాట గ్రంథాలయాలలోనైనా

పొరకవు. అభిమానులనోటి ఏ వేదికపైననో, ఏ సుహృద్గోష్ఠిలోనో విని ఆనందించడమేగాని, పుస్తకరూపంలో వారి అపురూప రచనలు రసజ్ఞులకైనా అందుబాటులో లేవు. ఈ కొరత కొంతవరకైనా తీర్చాలని, సుమారు పది ఏండ్లక్రితం, కావలి విశ్వోదయవారు, కృష్ణశాస్త్రిగారి వచన రచనలలో కొన్నింటిని మూడుసంపుటాలుగా ప్రచురించారు. వారి మిగిలిన రచనలలో ఎన్ని సాధ్యమైతే అన్ని పుస్తక రూపంలో, స్వర్ణోత్సవ సమర్పణగా తెలుగుదేశానికి అందించాలని, సన్మానసంఘం నిశ్చయించింది. తత్ఫలితమే ఈ కృషి.

శ్రీ కృష్ణశాస్త్రిగారికి పూలమాలలు, కానుకలు, ప్రశంసలు, ఈవరకు ఎన్నో సన్మానసభలలో లభించాయి. ధనవిషయంలో కూడా వారికి లోటులేదు. ప్రతి తెలుగు ఇంట, వారి రచనలు పుస్తకరూపంలో అందించగలిగితే, కృష్ణశాస్త్రిగారి యెడల మాకు గల భక్తిగౌరవాలు వ్యక్తపరచడమేగాక, తెలుగుసాహిత్యానికి ఓపినంతవరకు సేవ చేసినట్లవుతుందని సన్మానసంఘం భావిస్తోంది. ఈ ప్రచురణలు రసజ్ఞులందరూ అభిమానంతో కొని, మా కృషికి తోడ్పడతారని మా ఆశ -

ఇట్లు,

మద్రాసు
ఆగస్టు, 1975

దేవులపల్లి కృష్ణశాస్త్రి సన్మానసంఘం

దేవులపల్లి కృష్ణశాస్త్రి సన్మానసంఘం

కన్వీనర్లు :

శ్రీ ఎమ్. ఆనందం. M. P.

శ్రీ పి. వి. రమణయ్య (రాజా)

ఆర్గనైజింగ్ కమిటీ :

డా॥ పి. వి. రాజమన్నారు

పద్మభూషణ్ డా॥ ఎమ్.

వెంకటరంగయ్య

డా॥ బి. గోపాలరెడ్డి

శ్రీ ఎస్. బి. పి. పట్టాభి

రామారావు. M. P.

పద్మభూషణ్

డా॥ బి. యన్. రెడ్డి

పద్మవిభూషణ్ డా॥ శ్రీమతి

దుర్గాబాయి దేశముఖ్

శ్రీ వార్ల వేంకటేశ్వరరావు

శ్రీ ఎ. ఎస్. రామన్

శ్రీ బి. కృష్ణమూర్తి

శ్రీ పి. బ్రహ్మయ్య

శ్రీ యం. యన్. రావు

శ్రీ డి. రజనీకాంతరావు

శ్రీ డి. రామచంద్రారెడ్డి

శ్రీ ఎస్. ఎమ్. వై. శాస్త్రి

శ్రీ ఎమ్. ఎస్. రెడ్డి

శ్రీ విద్వాన్ విశ్వం

శ్రీ డి. సీతారాం

శ్రీ గోరాశాస్త్రి

శ్రీ ఎ. కె. ఎస్. రావు

శ్రీ ఎమ్. వి. శాస్త్రి

శ్రీ విజయరాఘవరావు

శ్రీ డి. ఆంజనేయులు

శ్రీ తారకం

శ్రీ టి. వి. కె. శాస్త్రి

శ్రీ ఎ. రామబ్రహ్మం

శ్రీ వాకాటి పాండురంగరావు

ట్రెజరరు :

శ్రీ ఆర్. కె. రావు

అభినందన సంచిక కూర్పు :

శ్రీ పాలగుమ్మి పద్మరాజు

నా కథా టి

1

ఏ నాటివో ఈ నాటికలు!
ఎప్పటివో గాని ఈ పద్యాలూ, పాటలూ
ప్రసంగ వ్యాసాలూనూ!
ఎప్పుడెపుడో గిలికినవీ బరికినవీని.
దూరాన మంచి వెన్నంటి వచ్చాయా, ఎవరో చిరపరిచితుడైన
బాటసారి పదధ్వనుల లాగున - వన్ను వదలకుండా!

2

మా అన్నగారు శ్రీ శివశంకరస్వాములు నా 'కృష్ణపక్షము' 1926 లో అచ్చు వేయించేసేరు. అప్పటికి ఆయనకు అందిన నా వద్యాలన్నీ - కొన్నిటిని వదలివేయాలని నే నంటున్నా వినక - ఒక ధోరణిలో కూర్చి, తమ సింహావలోకనంతో ముద్రింపించేసేరు. 50 ఏళ్ళు అయింది. అలాగే నా సోదరుడు ముద్దుకృష్ణ 'ప్రవాసము-ఊర్వశి' అనే గ్రంథాన్నిని - 1929 లో. ఎవరో ఒకరు తామే పట్టు పట్టి పూనుకుని చేయించాలి, నా చేత ఏ మంచిపని అయినా.

దాదాపు పాతిక సంవత్సరాలక్రితం ప్రారంభం - నా రచనలు అచ్చువేయించి తీరాలని ఆప్తులు ఒత్తిడి చేయడం. ప్రాణాధికులైన కాటూరి వేంకటేశ్వరరావు, మరి పాలగుమ్మి పద్మరాజు, ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఎమ్. ఆర్. అప్పారావు, నార్ల వేంకటేశ్వర రావు మొదలైనవారు - అచ్చుకాని నా రచనలన్నీ పుస్తకరూపాన ప్రకటించా లంటూ గట్టిగా పట్టుకునేవారు. ఇక నా ఆప్తమిత్రులు బెజవాడ గోపాలరెడ్డికి కనబడడం భయం- 'యేవండీ పుస్తకాలు?' అని మొట్టమొదటి ప్రశ్న. అయినా వదుగురిలో పీవిని పడవేయడం వదలేదు.

3

ఏదో బెదరూ, భయం;
వల్లమాలిన బిద్ధకమూ.
కొంతవరకు, జమీందారీ సావాసంవల్ల వచ్చిన ఉపేక్ష కూడాను.
తరుముకు వచ్చిన ఏ రేడియో ప్రోగ్రాంకో ఆ సమయానకు.
గబగబ ఏ రజనీకాంత రావుకో, శివరామ రావుకో, కురిమెళ్ళ వేంకట రావుకో నేను చెప్తుంటే వ్రాసినవీ. లేదా ఏ ప్రయాణంలోనో. నడుస్తూనో చిన్నచిన్న కాగితాలమీద వంకర టింకరగా గీసినవీ రక రకాల రచనలు ఇవి.

మరి అచ్చు వేయించాలంటే తిరిగి ఒకసారి చదువుకోవాలి- వంస్కరించాలి - సాధ్యమైనంతవరకు ఏ లోపమూ లేకుండా నిర్మించాలి - ఇది నా సంకల్పం. పద్మరాజు నిర్మొగమాటి. ఖచ్చితంగా 'ఇది బాగుంది, ఇది బాగా లేదు' అని చెప్పేస్తాడు - ఎవరి రచన అయినా సరే; గొప్ప మేధావీ, సాహిత్య రసవేత్త, రసజ్ఞుడు - అతగాడే వీనిని వేయమంటున్నాడే;

ఇంతలో మూగతనం వచ్చిపడింది నాకు.

Grow old along with me అని బ్రౌనింగు చాలా ఉల్లాసంగా అన్నప్పటికీ, ముసలితనం చెడ్డది.

ముసలితనంలో మూగతనం భయంకరం - శిథిలమందిరంలో అంధకారం లాగున.

ఏదో తోపేస్తున్నాను బ్రతుకు - 'దినములు పరస్పర ప్రతిధ్వనులుగాగ' - అనాటి మా వేదుల లాగున.

I am like the road in the night listening to the footfalls of its memories in silence అని రవీంద్రుడన్నట్లు-

'దీపకాంతిలో కిటికీ
దిగువ నెవ్వరా గోష్ఠి;
నేను - నా పీఠ'

అని వళీకాంతరావు అన్నట్లు.

4

ఇలా ఉండగా 1964 లో నా ప్రాణమిత్రుడు దొడ్ల రామచంద్రారెడ్డి హైదరాబాదు వచ్చి నా వచనరచనలు కొన్నిటిని తమ్ముడు ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి చదువుతుంటే విని, నా వైపు చూడకుండా, వానిని అలాగే పట్టుకొనిపోయి, కావలిలోని విశ్వోదయ సంస్థద్వారా అచ్చు వేయించేనాడు—నాకు మాత్రం ఎందుకో నా వచన రచనలు నా పద్యాలకీ గేయాలకీ తీసిపోవు అనిపిస్తుంది.

అయితే, పద్యాలూ, ఎన్నో గేయాలూ, నాటికలూ, యక్షగానాలూ, వ్యాసాలూ ఉండిపోయాయి.

5

ఇంతలో ఒకాయన నా జీవితంలో ప్రవేశించాడు, చీకటింటి కిటికీలూ తలుపులూ తీసి వసంతకాలపు ప్రభాతవాయువు లాగున. ఈయన ఎవరిద్వారా విన్నాడో నా సంగతీ, నా రచనల సంగతీని:- నాతో అనలేదు, నన్ను అడగలేదు - ప్రముఖులూ పెద్దలూ అయిన కొందరితో సంప్రతించి ఒక సంఘం ఏర్పరచాడు - నా ప్రియసోదరుడు మామిడిపూడి ఆనందం తనకన్నా ఉత్సాహంగా, పట్టుదలతో ఉన్నాడనీ - అంతే కాదు, నా పరమగురువులు వెంకటరంగయ్యగారు కూడా ఆదేశించారనీ, తమ యత్నాన్ని ఆశీర్వదించారనీ అన్నాడు -

ఈయన శ్రీ పి. వి. రమణయ్య- స్నేహితులం అందరమూ 'రాజా' అంటాము. 'నేనేమీ చదువుకోలేదు, నా కేమీ తెలియదు' అంటూంటాడు. అదేమో నాకు తెలియదుగాని, అతనికి ఒక వింత సంస్కారం ఉంది, ఆతని మూర్తికి సుకుమారమైన ఏదో పరిమళం వంటిది ఉంది; నన్ను చాలా గాఢంగా ఆకర్షించింది -

కాగితాలధర భయంకరంగా ఉన్న ఈ రోజులలో కొన్ని సంపుటాలకు సరిపోయే కాగితం కొని ముందే తెచ్చేశాడు. ఎవ్వరూ చేయని పని, చేయలేని పని ఈయన చేసేశాడు.

ఈయనకు మరొకరు తోడయ్యారు, అసాధ్యుడు, శ్రీ యం. యన్. రావుగారు. అచ్చు వేయించేభారం తనమీద వేసుకున్నాడు-

అనలు. అచ్చుగాని తెనుగుగ్రంథం ఈయనకు అందడం భయం! ఎంత అభిమానం నా యెడ ఉంచే, అంత మక్కువ ఆంధ్రసాహిత్యం మీద ఉంచే, అంత పనుల ఒత్తిడిలో, ఈయన ఈ పనికి పూను, కుంటాడు!

ఇద్దరూ కలిసి నావద్ద ఉన్న రచనలను - చిత్తు కాగితాలనూ, చిల్లర పీలికలనూ-పట్టుకొని వెళ్లిపోయారు.

వీరికి ఎంత శ్రమకలిగించానో! కృతజ్ఞుణ్ణి అని వేరే చెప్పి వీరికి అన్యాయం చేయను.

మరి - రాజాకీ, యం. యన్. రావుగారికీ నాకూ మధ్య. వీనికీ నాకూ మధ్య ఆసులో కండెలాగున తిరుగుతూ. మిత్రుడు శ్రీ ఆర్. కె. రావు, తన పనులన్నీ మానుకుని తెగ కష్టపడుతూ. వన్ను విశ్రాంతిగా ఉండనీయక తాను విశ్రాంతి తీసుకోక, బాకీ వసూలుచేసే కాబూలీ లాగున నన్ను పట్టుకుని ఈ పని అంతా నడిపిస్తున్నాడు.

ఇక చిరంజీవి నళినీకాంతరావు మహాకవి కుమారుడు. తానే మంచికవి, సాహిత్యవేత్త, బాగా చదువుకున్నవాడు - నా యెడ గాఢానురాగం అతనికి. నా మేనల్లుడు వింజమూరి శివరామారావు ప్రెస్సుకాపీలు తయారుచేసిపెట్టగా, తాను సంపాదకబాధ్యతలు పైన వేసుకొని, ప్రూఫులు తానే పట్టిపట్టిచూస్తూ, అవసరమైన మంచి దిద్దు బాట్లు చేస్తూ చెప్పలేనంత శ్రమ పడుతున్నాడు.

ఈ గ్రంథాలకు ముఖచిత్రాలు వేసినవాడు నా కుమారుడు చి॥ బుజ్జాయి అనే సుబ్బరాయశాస్త్రి.

వీడూ, చిరంజీవి నళినీ నూరేళ్ళు హాయిగా వర్ధిల్లాలి.

వీరందరికీ - ఎందరికో - నా యెడ ఈ అకారణమైన అనురాగం ఎందుకో!

అందరికీ కృతజ్ఞుణ్ణి.

కృష్ణశాస్త్రి

ప్రశంస

"చిన్నన్న ద్వివద కెరగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమున కెరగున్
మిన్నంది మొరయు వగపిం
గన్న కవిత్వంబు పద్య గద్య శ్రేణిన్ ।"

అని చాటువుగా వలికిన తెనాలిరామకృష్ణునినాటికే ద్విపదకు అధమ స్థానమూ, పదమూ లేక గేయానికి మధ్యమస్థానమూ, పద్యగద్య కవిత్వానికి 'మిన్నంది మొరయు' ఉత్తమస్థానమూ సాహితీపరుల హృదయాలలో నెలకొని ఉన్నాయి. తాళ్ళపాక అన్నమాచార్యులూ, ఆయన కుమారుడు పెద తిరుమలయ్యా అందుకొని ఎత్తి ఉండక పోతే గేయానికి వారికి ముందుకాలంలోలాగ మధ్యమస్థానంకూడా వచ్చిఉండేది కాదేమో అనిపించడం సహజం. అలాగే ఆధునిక సాహితీపరులలోకూడా, పద్య గద్య కవిత్వానికి కంటె గేయకవితకు గౌరవం సాధారణంగా కొంత 'నాసి' అనే చెప్పాలి. పద్య గద్య కవితతోపాటు గేయకవితా ప్రక్రియనుకూడా అవలంబించి గేయకవితకు కూడా అదే స్థాయిలో ఎత్తైన పీట వేయించుకున్న ఘనత చాలా కొద్ది మందికే దక్కుతుంది. ఆ కొద్దిమందిలో ఒకరు శ్రీ కృష్ణశాస్త్రి.

పద్య గద్య గేయాలతోకూడిన కృష్ణశాస్త్రిగారి నాటికా సంపుటాలు రెండు (గేయాత్మకముల దొకటీ, భక్తిరసాత్మకముల దొకటీ) మిగిలిన మరికొన్ని సంపుటాలతోపాటు స్వర్ణోత్సవ సమర్పణగా వెలువడుతున్నాయి. అసంఖ్యాకులయిన 'కృశా' సాహిత్య పిపాసులకు ఇది శుభవార్త.

'రేడియో' అనేది పుట్టిఉండకపోతే, అందులో మొదట తన అభిమానులూ స్నేహితులూ కార్యనిర్వాహకుడుగా పనిచేస్తూ, తన

చేత బలవంతాన రాయించి ఉండకపోతే తను అసలు వాటికాలు రా ఉండనేమో అని అంటూంటారు శ్రీగారే. ఆయన వ్యతహా ఉత్తమ శిల్పంలో కమ్మని పద్యాలు చెక్కగల ప్రథమశ్రేణికవులలో ఒకరు. నన్నయ శ్రీనాథాదుల నాటినుంచీ సానదేరి రూపుదిద్దుకొన్న తెఱగు వద్దెపు బాణీలు ఆయనకు కొట్టిన పిండి. ఆయనే ఒక Perfectionist కావడాన మంచిదో చెడ్డదో ఆయనకు ఒక గుణం ఉంది - ఎంత పెద్దగా పేరుమోసినకవి పద్యమైనా పాటయినా ఆయనముందు పెడితే, 'ఆ మాట తీసివేసి ఈ మాటవేస్తే ఆ పద్యం (లేదా పాట) అంతకంటే ఇంకా బాగుండేది'-అనడం. అందుకే తాను రాసినవికూడా ఏ పత్రికకో అచ్చుకు వెళ్ళేదాకా, లేదా, రేడియోలో గాఁలో వెళ్ళేదాకా లేక సినిమాలో రికార్డు అయేదాకా తనపాటలోనో పద్యంలోనో మాటలు ఏవో కొన్ని ఎక్కడో ఒకచోట మరి కాస్త దిద్ది తీర్చితేగాని ఆయనకి తృప్తి ఉండదు - అంతెందుకు, ఇప్పటికి సిద్ధమయి ప్రచురణ కాబోతున్న పాటలూ పద్యాలూ, ఇంకా ఎక్కడో ఏదో దిద్దుకోవాలనే తాపత్రయమే ఆయన్ని తన రచనలను ఇన్నేళ్ళుగా పుస్తకరూపంలోకి తీసుకు రానివ్వలేదన్నా అతిశయోక్తి కాదు. అంత పెర్ఫెక్షనిస్టు గనకనే తాను రేడియోకి రాసిన పాటలకయితేమేం, చివరికి సినిమాకి రాసిన పాటలకికూడా ఉత్తమ కవితాగౌరవం దక్కించగలిగిన రాయన. ఈ పద్యం కృష్ణశాస్త్రిది, ఈ పాట కృష్ణశాస్త్రిది అని ఇట్టే పోల్చుకోవచ్చు. అవి ఆయన గేయ నాటికలలో పులకాంకురాలతో పరవశంచేవే ఘట్టాలుగా రూపొందాయి.

ఆ మాటలి యెంపికలో ఉంది ఆ మత్తుకూర్చే ప్రత్యేకత. ఆయన అసలు మాటకారి. ఎదటివిషివిగాని, సభనుగాని నిలబెట్టి అలా గంటలకొద్ది మాటలాడుతూనే ఆకట్టుకునే స్వభావం. అప్పుడు ఆ ఆడేమాటలనే ఇప్పుడు పాపం, కాగితంమీద తెగరాసే స్తూంటారు. స్నేహితులూ, బంధుగులూ, అభిమానులూ, శిష్యులూ ఆయనకు ఎప్పుడూ దగ్గరగా ఉండాలి. లేకపోతే తానే వెతుక్కుంటూ

[illegible]శ్వదగ్గిరకి వెడతారు. అందుకే ఒకసారి నే నిలా అన్నాను ఆయన్ని గురించి—

"నీ తలపు వెలుగు క్రమము
నీ యెడద స్నేహసుధాపూర్ణ కనకసౌధవప్రము
నీ యెలుగు శ్రావణాభ్రము
అచంచల కారుణ్య చంచలాప్త జలదశుభ్రము"-

అని. నన్నయ్యనుంచి నేటివరకూ అందరి కవుల అందమైన తెలుగు పలుకుబడులూ ఆయనకి సొంతం. అంతే కాదు. బామ్మ మాటలలో తాతయ్య ఊసులలో. పాటకపుజనుల పలుకుల్లో కూలివాళ్ళ కూతలలో ఇమిడిఉన్న తెలుగుబాసకి జాత్యమయిన ప్రయోగాలను పట్టుకోడంలో ఆయన దిట్ట.

శర్మిష్ఠలో రాచకూతురి ప్రణయగీతలాస్యమూ. గుహుడిలో పడవవాని భక్తిపారవశ్యమూ. 'ఏడాపి పొడుగునా'లోను 'వేణుకుంజం' లోనూ తెలుగు పల్లీజనపు జీవితమాధుర్యాన్ని ఉట్టిపడేట్లు చేసే నుడికారపు సొంపులూ - ఔచిత్యం చెడకుండా. చవకబారు అనిపించకుండా ఎంత అందంగా ఎంత ఉదాత్తంగా చెప్పారూ అన్నట్లుగా ఉంటాయి.

ఆయనకుపూర్వం ఎందరో గేయకర్త లున్నారు. ఆయనకు సమకాలికులూ తరువాతివారూ ఉన్నారు. కాని. ఆయ నంతగా ఆలోచించి పరిశీలించి పరిశోధించి పాటకూర్చే రహస్యం. పాటకూర్పులోని అందాలను తెలుసుకున్నవారు చాలా తక్కువ. ఆయనా మొదటి ఖండకావ్యసంపుటాలలో మిశ్రఖండగతులలో సాగే మాత్రాగణాలతో నడిచే గేయాలను రాశారు. బ్రహ్మసమాజ ప్రార్థనలకోసం మహతి. కార్తికి అనే చిన్ని సంపుటాలలో రీతులను గతులను మార్చిమార్చి రాశారు. గాత్రం పోయేవరకూ ఆయన చేసే కవితాగానాలకు ఆంధ్రదేశం అన్నిపక్కలా సాహిత్యసభలు ఉర్రూతలూగేవి. తనవే కాదు. గురజాడనుంచి తనదాకా ఆధునికకవు లందరి రచనలూ. నన్నయ

మంచి తమ బాబయ్య. నాన్నగార్లదాకా పూర్వకవులందరి రచనలూ ఆసభలలో మొదట గానమే చేసేవారు. గురజాడవారి ముత్యాల నాలూ, పుత్తడి బొమ్మవంటి కథాపదాలూ (ballads), నండూరివారి యెంకిపాటలూ, బసవరాజు అప్పారావుగారిపాటలూ, అడివి బాపిరాజుగారి పాటలూ ఇవన్నీ సంగీతపు ఊపు అంటీఅంటని రచనలనిపిస్తాయి. కృష్ణశాస్త్రిగారి ఖండకావ్యాలలోని మాత్రాగణ గేయాలు కూడా సాహిత్యపరుల పాటలే. అంచే వాటిలోని కవితాభాగం ఎక్కువ బరువు - దానికి పెట్టే సంగీతం పైగా చేర్చుకున్న ఒక తొడుగుమాత్రం అవుతుంది. అవికాక, శాస్త్రిగారు ఆతరువాత రాసిన గేయాలూ గేయనాటికలూ అనసూయా సీతలనో, రజనినో (ననున్నే), శ్రీ పాలగుమ్మి విశ్వనాథమునో, మల్లిక్కునో దగ్గర కూర్చోబెట్టుకుని, కొన్ని సందర్భాలకు తగిన సంగీతపువరుసలు పాడిస్తూ, ఆ వరుసలకు తగిన మాటలు కూరుస్తూ వ్రాసినవాటిలో గేయానికి కావలసిన సంగీతరచనలోని విశిష్టతా, సాహిత్యగౌరవమూ ఇవి రెండూ ఎలా ఉండితీరాలో అలా సమకూడుతూ వచ్చాయి. ఇలాటి రచనలన్నీ రేడియో ప్రారంభం అయాక వచ్చినవే. ఇప్పుడు సంపుటాలుగా వస్తున్న వాటిలోని వస్తు అవే. వీటిలో సగానికి పైబడిన వాటితో నాకెంతో పన్నిహితసంబంధం వుంది.

స్వర్ణోత్సవ ప్రచురణగా ఇవి వెలువడుతున్నసందర్భంలో ఈ పరిచయ ప్రశంసావాక్యాలతో నా సంబంధాన్ని మరింత సన్నిహితం చేసుకొనే అవకాశం నాకిచ్చిన ప్రకాశకులకి నా కృతజ్ఞతలు.

రజని

శర్మిష్ఠ

0

శర్మిష్ఠ

మొదటి రంగము

[దూరాన్నుంచి అంత కంతకూ దగ్గరగా వస్తూ, నిలిచి నిలిచి ఉస్సు రుస్సు రంటూ, పాడుతూ, హేమంతుడు వస్తాడు]

హేమంతుడు

ఏల ఇంత జాలి వీడు కోలు? నేడు నిలువ జాల!
ఆలసించి చేరనా సీహోర దూర తీర వేల?
అలసి అలసి ఈ హసంతి కానలమ్మ నిదురించునొ!
మలసి మలసి చేమంతి సుమాళి బాళి పలవించునొ!
లోల మ్లాన లోధ్రసూన మేఖల దిగజారి సోలు!
తూలి తూలి నా ద్వీపటీ తుహినాంచలములు తేలు!
ఏస రేగు, ఎటుల మ్రోగు, ఈ ఈదరగాలి పిలుపు!
ఓసరిలెను కాటోలును ఉత్తరపుం గవను తలుపు!

[ఈదరగాలి గోల, దానితో కలిసి ఉస్సు రుస్సు రంటూ కీర్ఘు మైన నిట్టూర్పు]

దేవయాని

ఓసరిల్లిన తలుపు బాగా తీయవూ వాసంతికా! ఎవరి దీపాట?
మన ముంగిలి వద్దకే వచ్చింది. తలుపు తీయవూ?

వాసంతి

అమ్మయ్యో! తీయను దేవయానీ! ఆ పాడేవానిని నీవు చూడ లేదు. ఎంత ముసలివాడో! లోపలికి వస్తా దేమో!

దేవయాని

వాకిలిదాకా వచ్చినవాడు లోపలికీ వస్తాడు.

వాసంతి

రానీయను. తలుపు బిగిస్తా.

దేవయాని

అయ్యో. వెర్రిదానా! అంత వడిలిన శరీరంలోనూ ఎంత పట్టుదల ఉందో! తలుపు బిగించినా, లోపలికి రాగలిగినట్టు లేదూ!

వాసంతి

నీ మాటలు వింటే భయం వేస్తుంది.

దేవయాని

ఎందుకు! అతనిమూర్తి ఎంత చల్లగా, మోహనంగా, శాంతంగా ఉంది! ఎంత సంతృప్తి ఉందో అతని నిలువునా!

వాసంతి

ఆఁ! మరీని నీవు! మాపో రేపో మాయమైపోయే ముసలి వానికి సంతృప్తేమిటి! అన్నిసుఖాలూ, అనుభవాలూ సెలవు పుచ్చుకుని మళ్ళీ రాకుండా పోయాయి కదా అతని దగ్గరనుంచి! అది నిస్పృహా! సంతృప్తా!

[హేమంతము పాట - 'ఆలసించి చేరనా నీహార దూర తీర వేళ']

దేవయాని

వాసంతీ: లోపలికి పెల్లగించి చూడలేవు నీవు: అతని వార్ధక్యం, విశ్వాసం ఎంత అనుభవపరిపాకంతో, పాటవంతో భావి కాలంలోకి చల్లగా చూస్తున్న ట్లున్నాయో:

[వాసంతి నవ్వుతుంది]

ఏం: నామాటలు వింటే నవ్వు వస్తూందా:

వాసంతి

(నవ్వుతూ) ఏమిటో పెద్దమాటలు: భావికాలం, విశ్వాసం: (మళ్ళీనవ్వు)

దేవయాని

నవ్వకు వాసంతీ: నే నెన్నిసార్లో చూశాను దూర భావి కాలాలూ, అమరజీవనపు టంచులూనూ: కనుకనే నేనొక అచంచల విశ్వాసంతో బ్రతుకుకుంటూ వచ్చాను సుమా:

వాసంతి

దేవయానీ: అలా మాట్లాడుతున్నా వేం:

దేవయాని

ఏం:

వాసంతి

నీమాటలు వింటే ఏదో దిగులు వేస్తుంది. నువ్వు బ్రతుకుకుంటూ రావడ మేమిటి: రెక్కలమీద ఎగిరిపోతూ వస్తున్నావు: మహారాజ్ఞివి.

[హేమంతము పాట : 'అలసి అలసి ఈ వానంతి కానలలో నిదురించునో']

దేవయాని

నీకు కళ్ల లేవు తల్లీ! ఇందాకా చెప్పాను కదూ మువ్వు చూడలే వని! నాకేపి చూడు ఈసారి. విదానంగా! ఊఁ! నేనూ అందరిలాగే ఉన్నానా! నీలాగ! కర్మిష్ఠలాగ! మహారాజులాగ! ఈ నగరంలో ఎవరిలాగున అయినా ఉన్నానా! ఎప్పుడైనా! ఎందుకు తెల్లబోతావు చెప్పు! చెప్పు చెప్పూ! ఏం వానంతీ!

వానంతి

[నిట్టూర్చి] అవును దేవయానీ! నీ వా ముసలివానివలె ఉన్నట్లున్నావు!- శాంతంగా. నిర్మలంగా. సంతృప్తిగా హేమంతంలో సరస్సులాగ! విజమే సుమా! నీక ళ్లెప్పుడూ బయటికి పరుగెత్తవు. నాట్యం చెయ్యవు. నీ పెదవులు విరిగి విరిగి నవ్వవు. దేవయానీ! నీ చీరకూడా ఎంత గాలిలోనైనా చలించదు. వడకదు. విన్ను చుట్టుకుని ఎంత విశ్చలంగా శాంతంగా అంటిపెట్టుకుని ఉంటుంది!

దేవయాని

వానంతీ! నేనూ మొట్టమొదట మీ అందరిలాగే ఉండేదాన్ని. విను వానంతీ! ఈ దేవయాని అప్పుడే కుటీరప్రాంగణంలో లత లాగ విలసిుంది. అప్పుడే అరుణకాంతుల్ని ఒత్తిగించుకుంటూ ఒక వసంతమూర్తి వచ్చి విలబడ్డాడు. నేను అల్లల్లాడి పోయాను. ఉదయ మారుతంలో అతని దీర్ఘకుంతలాలు నల్లని సర్పాలలాగ ఊగిపోయి ఊగిపోయి పిలిచాయి. నా చూపులు కూడా ఊగిపోయాయి. నా హృదయమూ ఊరికే ఊగిపోయింది. వానంతీ! అతని చేతిలో మధుభాండం

నైపు చెయ్యి చాపాను. నీకు కా దన్నట్లు అతను అటూ ఇటూ తల ఊపాడు. నాకళ్ళు తిరిగిపోయాయి. లోపల లోపల ఏదో అగాధం దొలచుకొని పోయిన ట్లయింది. నేను కింద పడిపోకుండా ఎలాగ నిలబడ్డానో అప్పుడు; అతడు వెళ్ళిపోయాడు. నేను కింద ఎందుకు పడిపోలేదోగాని. అలాగే గృహాంతరాళంలోనికి వెళ్ళిపోయాను. నే నిప్పటికీ పడిపోలేదు వాసంతీ! అమ్మ! అమ్మ! [కొంచెం ఏడిచినట్లు]

[హేమంతము పాట: 'లోల మ్లాన లోధ్రసూన కేళుల దిగజారి సోలు']

వాసంతి

అయ్యో! వద్దు దేవయానీ వద్దు! వద్దు! మ మ్వ్వలా కావద్దు!

దేవయాని

ఈవేళ న న్నేడవనీ ఒక్కసారి.

ఈలా గైనానా!
ఈలా గైనాన చెలీ! ఏ నాడైనా!
నాలో విషకీల దాచుకొన్నానే గానీ
లోన శోకళంకు వుంచి పైన నవ్వు పూయించి
లేనిహాయి నటియించుట ఎంత కషమే!
కాని- ఈలా గైనానా ఏ నాడైనా!
మానసమున చీకటిశిల పైన పీడకల
ఏ నాడును నిట్టూర్పక ఎపుడు కనులు చెమ్మగిలక
ఈ వ్రతు కిన్నా శ్నీడ్చుట ఎంత కష్టమే!

వాసంతి

దేవయానీ! రేపు వసంతోత్సవం.

[హేమంతము పాట: 'ఏనగేగు, ఎటులో క్రొగు ఈ ఈదర గాలి పిలుపు']

దేవయాని

వద్దు వసంతోత్సవం నాకు లేదు! నేను చల్లగా వెళ్ళిపోతాను.

వాసంతి

ఇప్పుడు ఎంత సుందరంగా కనపడుతున్నావు. మంచులో తడిసిన పారిజాతంలాగ! లోపల రక్తహృదయం. పైకి శాంత ధవళ మూర్తిస్ని!

దేవయాని

వాసంతికా!

వాసంతి

అమ్మా!

దేవయాని

వానంతీ!

వాసంతి

అమ్మా. వింటున్నా!

దేవయాని

వానంతీ! నేను వెడుతున్నాను. ఆ ఉత్తరపు గవను తలుపు తెరు. అటు మృతసంజీవనికి దగ్గిర - తెరు ఆ ఉత్తరపు తలుపు!

[హేమంతము పాట: 'ఓసరిలెను కాబోలును ఉత్తరపుం గవను తలుపు']

రెండవరంగము

[పెనుకటి రంగంలోనుంచి ఈరంగంలో ప్రవేశించడానికి అనుకూలంగా ఏదైనా వీణావాద్యధ్వని]

శర్మిష్ఠ

తెరు మాధవీ, ఆ దక్షిణద్వారం;

[తెరచిన చప్పుడు]

మాధవి

ఎందుకో శర్మిషా; ఇన్నాళ్ళనుంచీ మూసి ఉన్నది ఇప్పుడు; ఓహో! మహారాజుమందిరం కనపడుతుం దనా;

శర్మిష్ఠ

ఔనే; మాధవీ: చూడవే, రాచనగరు ఇదివరకు దేవయాని మందిరంవైపు తిరిగిన ట్టుండేది కదే;

మాధవి

ఓహో; ఇప్పుడు ఇటు తిరిగిన ట్టుందో; అంతే కాదమ్మోయ్; ప్రభువు ప్రాసాదమూ, మన మందిరమూ, గవాక్షాలు కళ్ళల్లాగ తెరుచుకుని ఒకదానివై పొకటి చూస్తున్నా యిపుడు.

శర్మిష్ఠ

[నిట్టూర్చి] ఈమధ్య తరుచు అనిపిస్తుందే నాకు—

(సాకీ)

మూసిన తలుపేరో తోసినయట్లు
ప్రాసాదమున కవల ప్రోసి అలికిడు లౌను;

అనుకోని ఒక అతిథి అరుదెంచునట్లు
అంతరంగములోన అడుగు సడు లౌను:

(పాట)

ఎన్నాళ్ళకు విన్నానే.

మాధవి

ఏ మని: ఏ మని:

కర్మిష్ఠ

ఆమని అరుదెంచు నని
స్వామిని కనుగొందు నని
ఇన్నాళ్లకు విన్నానే. ఏమో అనుకొన్నానే:

మాధవి

ఏ మని: ఏ మని:

కర్మిష్ఠ

ఈ ఎడబా టిక పో దని.
ఇక వేకువ రా దని.
నా కిక సుఖమే లే దని.
ఎన్నో అనుకొన్నానే:

మాధవి

ఏ మని: ఏ మని:

శర్మిష్ఠ

ఆ నదిచే అడుగులు ఆరామములో గాలి వని.
ఆ విరిసే పరిమళాలు అచట తోటమాలి వని.
ఏమో అనుకొన్నానే. ఇన్నాళ్లకు విన్నానే!

(సాకీ)

ఒకపరి వేసగివలె కోపించును గానీ
ఒక్కసారి వానకారు మాదిరి ఏడ్పించు గానీ
ఒకపరి కార్తిక శశివలె హసియించును గానీ
ఇక హిమయవనికల దాగి విరసించును గానీ
ఏమైనా తానే నని, ఈనాటికి ఆమని యని
ఇన్నాళ్ళకు విన్నానే!

మాధవి

ఔ నమ్మా దేవీ! రేపే వసంతాగమం గదా! ఆ ప్రభువు అడుగునవ్వాడులు అంత కంతకూ దగ్గరగా వినబడుతున్నాయి కదా! ఇప్పు డెందు కమ్మా ఇంత అలజడీ!

శర్మిష్ఠ

ఎంత బాధ చెలీ! అంతవరకూ మనసు నిలుపుటి!
అంతు లేని నిరాశ కన్న అగాధ మైన నిశీథి కన్న
బతుకు బతు కంతా కన్నుల ఎదురుతెన్నులు చూచి
వేగుటి
ఎంత బాధ చెలీ!

తనువుకన్నా మున్నె ఎదుర్గొగ కనులు పరుగిడునే
కనులకన్నా మున్నె నిలువక మనసు త్వరపడునే
గాలిలో తలిరాకువలె
లోల వీణా తంత్రివలె
బేలయై ప్రియురాకకై ఊయాల లూగే మనసు నిలుపుటి
ఎంత బాధ చెలీ!

మూడవ రంగము

[యయాతి మందిరము - మళ్ళీ మరో వాద్యధ్వని]

యయాతి

మహామంత్రీ విన్నారా? ఈ పలితకేశం మా మనస్సుకు చాలా తొందర కలిగిస్తున్నది. రేపే వసంతోత్సవంకూడాను.

మంత్రి

మహాప్రభువులు కొంచెం విదానంగా—

యయాతి

ఎందుకు విదానం?

మంత్రి

ఈ మహారాజ్యభారం ఇంతకాలం ఇంత గొప్పగా వహించిన ఏలినవారికి నాలుగు శిరోజాలు నెరపినా నెరుస్తవి.

యయాతి

ఇంతేనా మీరు చెప్పగలిగినది?

మంత్రి

మనవిచేస్తా. మహాప్రభువుల కెన్ని బాధ్యత లున్నాయి ! జైత్ర యాత్రలు నడిపించాలి. శత్రువుల్ని నిర్జించాలి. ప్రజను వేయికళ్ళతో రక్షించుకుంటూ రావాలి.

యయాతి

చాలు ! మీ రేమంటారు భిషగ్వరులు ?

భిషగ్వరుడు

ఇది-ఏది ? ఈ శరీరము నెరయుట అనుదానికి మూల కారణము ఏ మైయుండ వచ్చునూ అని కొంతముందు ఆలోచించాలి.

యయాతి

అన్నీ ఆలోచించి తొందరగా మాత్రం చెప్పండి.

భిషగ్వరుడు

చిత్తం. వస్తున్నా. ఇదీ- ఏది ? ఒక రుగ్మతే అయితే కొన్ని మూలికలు ఉన్నాయి. వార్ధక్యంవల్లనే అయితే - చిత్తం - సాక్షాత్తూ - శ్రీ ధన్వంతరులైనా ఏమీ చెయ్య లేరు అని ఖండితంగా చెప్పగలను.

యయాతి

సరే. ఆ మూలిక లేమిటి ?

భిషగ్వరుడు

చిత్తం- ఏదీ ? ఏలినవారి వయస్సు కొత్త పడమటి దిక్కునకు వాలుతూ ఉంది. కాబట్టి - చిత్తం - ఈవిషయమై అంత బాధ పడ నక్కర లేదు అనిపిస్తుంది.

యయాతి

[ఇవ్ మని నిట్టూరుస్తూ] గురుదేవా:

గురుదేవుడు

మహారాజా: దీనికోసం ఇంత అలజడి న్యాయమా: ప్రకృతి ధర్మం ప్రకారం కొన్ని జరిగితీరుతవి. బాల్యయౌవనాలు దాటిన వాయెను. వార్ధక్యం వచ్చితీరుతుం దాయెను. ఈ శరీరమే అశాశ్వతం శదా: పరమార్థం తెలుసుకుని ఆ శాశ్వతపదవి ఏదో—

[కవి ఊహరాగం తీస్తూ, పద్యం చదువుతూ వస్తాడు]

కవి

నా హృదయమందు విశ్వవీణాగళమ్ము
భోరు భోరున ఈనాడు ప్రేమోత వెట్టు
దళదిశా తంత్రు లొక్క సుధాస్రుతిని పె
నంగి చుక్కలమెట్లపై వంగి వంగి
నిలిచి నిలిచి నృత్యోత్సవమ్ముల చలించు:

మంత్రి

వస్తున్నాడూ కవి:

విషగ్వరుడు

ఏమి టారాగాలూ, పద్యాలూ, ఇక్కడనా:

గురుదేవుడు

ఇతని కెప్పుడూ సమయమూ, స్థలమూ అంటూ లేదు.

మంత్రి

మహాప్రభువుల సన్నిధానంలోకి వస్తూనా ఈ కూనిరాగాలూ. ఈ వేషాలూ ! ఇప్పుడా కాను రావడం. ఎప్పుడో ఏలినవారి వెల వెలే !

గురుదేవుడు

అన్నిటిలో ఎప్పుడూ ఇతగాడు ఆలస్యమే !

మంత్రి

తనబాధ్యత తెలుసుకుని అహోరిత్తేనా !

కవి

వెలుగులో, అమృతాలొ తావులొ మరేవొ
కురియు జడులు జడులు గాగ పొరలిపారు
కౌలువలు గాగ పూర్ణకల్లోలములుగ-
కలదు నాలోన క్షీరసాగరము నేడు

జయము జయము మహారాజునకు ! మిత్రమా. ఏ రందరూ ఏ ఆలోచనలు చెప్పారు !

యయాతి

ఏమీ చెప్పలేదు.

కవి

ఏమీ చెప్పలేరు ! వారు వృద్ధులు. పెద్దలు. సజ్జనులు. ఇలా చూడు మహారాజా ! నాదీ ఏ వయస్సేనా ! ఎలా ఉన్నానో చూడు ! ఎప్పుడూ ముప్పయిఏళ్ళు దాటను. నేను చెప్పినట్లు చేస్తావా !

యయాతి

(ఆ. చెప్పు:

కవి

సరిగ్గా నేను చెప్పినట్లు చేయాలి. విను.
ఒక జాజి విరితీవ ఓవరియైనది
తూరుపుకోన పూదోటలోన
రాగల పూర్ణిమా రజనీ ముఖాన, అ
ద్దాన, శిరీషతల్పాన నొరిగి,
వేబోక యగుదాక విడియుమా అట, మేన
తడి యైన నునుమంచు జడియు వాన
వలివీవలి పిసాళివలి నలంగి, తొరంగి,
వెన్నెలవెల్లిలో స్విన్న మైన
క్రొన్నన పరాగ మొక్కింత, కొంత క్రొత్త
బండిగురివెంద పూదేనె బాలచూత
రక్తపల్లవ పుటికలో రంగరించి
ఆరగించి వసంత వయస్వి వౌదు.

[మంత్రి పొంద లైనవారు "భేష్ బాగుంది, బాగుంది" అని వికటంగా నవ్వుతారు]

కవి

ఇంక నీవు విసర్జించవలసినవి ఉన్నాయి. ఇవి జాగ్రత్తగా విను. కొంతకాలం దాకా వీళ్ళసహవాసం కూడదు; అనగా, మంత్రులూ వాళ్ళమంత్రాంగాలూ, భక్తులూ, పండితులూ, నీతిపాఠాలు చెప్పే

వారూ, వియమపరులూ, దాధ్యతాభారంతో ఐడాలు వంగినవారూ, దీర్ఘమునులూ—

మంత్రి మొద లైనవారు

సరి సరి! ఇదేమిటి ఈ ధోరణి!

[వింతనవ్వు నవ్వుకారు]

కవి

మహారాజా! కాస్త పీళ్ళని ఊరుకో మనాలి. మిత్రమా! ఇది వమత్కారం కాదు. సరిగ్గా నేను చెప్పినట్టు చెయ్యాలి.

యయాతి

అలాగే!

మంత్రి

మహాప్రభూ! ఒక్క మనవి!

యయాతి

ఇప్పుడు కాదు. మీరు వెళ్ళవచ్చు!

కవి

ఇంక ఉల్లాసంగా లేచి వసంతోత్సవానికి సన్నాహాలు చేయించవచ్చు.

దారి దొరకవి నా గళద్వార సీమ
తరగహస్తాల పిలుపుతొందర విదల్చు
మోయలే వింక లోకాల తీయదనము
ఆలపింతు ఆనంద తేజోంబు నిధుల.

నాలుగవ రంగము

[దూరాన్నుంచి దగ్గరగా వస్తూ పాడుతూ యువతీ యువకులు. ఒకదాని తరవాత ఒకటి సన్నాయీ, వీణా, వేణువూ, మృదంగమూ, మొదలైనవాని ధ్వనులు కొద్ది కొద్దిగా. ఆ ధ్వనులతో కలిసి ఆడ, మగ గొంతుల నవ్వులూ, రాగాలాపాలునూ.]

యువతీ యువకులు

కదలి పోవ గలము
బెదరి తిరిగి రాము
చదలు కడలి కలియు కడ. మా
బ్రదుకులు వికసించుప్రొద్దు.
ఆశలు కళ్ళాలు లేని గుర్రాలు
ఆనందమ్మే రథం యాత్రాపథం అనంతం.

గానమే ఉన్నంతవరకు
కాలమే ఉన్నంతవరకు
కడపల మా కందువరకు
తడసిపోము అదరిపోము!

తాత

[ఊస్సు రస్సు రనుచు]

ఏమిటి వీళ్లూ! తరుముతున్నారు నన్ను! ఏమి టీ వేషాలూ! ఆటలూ! వీళ్ళకి పని లేదు కాబోలు. అయ్యయ్యో!

[వణుకుతూ పాటలాగున]

పని యనగా మూలధనము
ఆ టనగా పెద్ద అప్పు
ఏనాటి కే మానా ఎరుగము - కాన
ఈనాటికేని మేల్కొ నొనుగాదె!

యువతీ యువకులు

గానమే ఉన్నంతవరకు
కాలమే ఉన్నంతవరకు
కడపల మా కందువరకు
తడసిపోము తిరిగిరాము

తాత

ఇ దేమిటి నాచుట్టూ తిరుగుతూ వీళ్ళు! వీళ్ల ఇష్టప్రకారమే జరిగితే లోకం అంతా పనిలేని ఒక పాట అయి ఊరుకుంటుంది. ఇదిగో! మిమ్మల్నే!

వెదు ళ్ళవన్నీ వేణువు లై తే
కుంజా లన్నీ గొంతుక లై తే
వందిళ్ళకు మరి పాకలకు
వాసాలో! రాటాలో!

ఒక యువకుడు

ఏమి కవిత్వం తాతా!

ఒక యువతి

వణుకుతూ ఆ పాటో :

తాత

అమ్మాయీ : ఏమి టా వింతవేషం : పీ ఠాట్టులో ఆ పువ్వులా
ప్రస్తుతం పరిపోతాయా : నడిచి వస్తున్న పూలపొద వనుకుని భయ
పడ్డాను మొదట :

యువకులు

నన లన్నీ మీ సిగపాయలలో

యువతులు

నగ లై తే వగ లై తే

తాత

కాయలు పళ్లూ కర వై తే - మరి
తీయని తీయని తి ళ్లేపీ :

ఒక యువతి

తాతా, మాకు ఒకపాట వచ్చు - నేర్చుకుంటావా :

వసనా లన్నీ మసనా లై తే
తరుణు లందరూ తాతలె అయితే
ఆటలకూ పాటలకూ
చో పేదీ తో పేదీ ?

[అందరూ గొల్లున నవ్వుతారు]

తాత

అయ్యో నవ్వులూ ! మిమ్మల్ని చూస్తే జా లేస్తుంది.

మనకు సత్యానికీ మధ్య చిక్కని దొక్క
మంచుతెర పరచి కల దండీ,
మంచుతెర కావలే పొంచియున్నది కోటి
మించులను మించు వెలు గండీ !
మనకు తెరకూ నడుమ కనపడే దంతాను
మాయయే యనుచు నమ్మండీ.
సుకములూ, సొగసులూ, రాగాలు, భోగాలు,
సురిగి చను వమ్మ వ మ్మండీ !

యువతీ యువకులు

అగు అగు ! అయ్యయ్యో !

అయ్యయ్యో ఎవర వయ్యా, జగ త్తి
దంతా మా యని అంటావు ?
తియ్య తియ్యనీ రాగము భోగము
తెరలు బుడగ లనుకొంటావు ?
ఇది అంధకూప మిది అస్థికార బ్రతు
కంత పాడు పా డందువు ?
పది దిక్కులంటు మధుమల్లి వనము
తుది లేని వల్లకా డందువు ?
ఎలమావి కొమ్మశిఖరాల గుండె కో
కొ మ్మటించు కోయిలలు !

అలసావిలాన తల లూపి పైన, లత
నూగు పూవు టూయెలలు!
ఈ హాయిలోన ఈ తోటలోన
ఎవ్వారి కిట్టి బోధనలు!
ఓహో! విరాగి! ఓహో! విరాగి!
ఉడిగింపు కుష్క-సాధనలు
ఏ వారు విందు రోహో!
ఏ వారు విందు రోహో!

ఒక యువకుడు

ఓయీ నిరాశాజీవీ! ఓహో కుష్క-విరాగీ!
నీ అంతర నిశిత నిశితనేత్రము విడిపోసి!

ఒక యువతి

మసనము జగ మని, మనుగడ
శిశిరకాల మవి చాల
విసు గేల? విశ్వాసికి వేచియున్న
మధుమాసమె! మధుమాసమె!

యువతి యువకులు

లే దోయి మాకు విశ్వాస మింక
నీ దైన కుటిలవాక్యాన
ఏ దోయి చోటు హాలాహలమున
కషియ్య మమృతభాండాన!

ఒక యువతి

అరుగో అరుగో! యయాతి మహారాజుది వసంతునివేషంలో వస్తున్నారు.

యయాతి

[పాడుకుంటూ దగ్గరగా]

రేగు కోర్కెలగు త్తి నాగుండెవలె
ఎర్ర నెర్ర నైనది మావి ఱివురు గుబురు
మోగు పాటలపేటి నాగళమ్మటు
తీయ తీయ నైనది పుల్లుతెరవ గూడు
ననుచునూహల డోల నామన స్సటు
పారు నేరు లైనది గాలియోర యెరక
ననయు తావులకోవ నా మన్కియటు
సితహసిత మైనది మల్లె యలరుతీవ!

పొడుపు వాకిలి పసిడీ తల్పులు సడల్చి
కనబడని చేయి ఏది విప్పినదొ కావి
నాలుగాళలలోపల మూల మూల
లందు చొరబడీనా డిదే ఆమనిదొర!

ఒక యువతి

ఓహో ఎదురుగా పోయి మనం స్వాగతం ఇద్దాం.

ఒక గొంతు

ఎవ రావచ్చేరు? పువులతేరుపై

కొన్నిగొంతులు

క్రొత్తకారు క్రొత్తకారు

ఒక గొంతు

చైత్రరథంలోన శ్యామపత్ర పథంపైన

ఆ వచ్చే దెవ రని ?

కొన్ని గొంతులు

అది ఆమని ! అది ఆమని !

ఒక గొంతు

కుసుమ లతాపతాక !

కోయిల బాకా !

వహవా ! ఎన్నాళ్లకు రాక !

కొన్నిగొంతులు

ఎన్నాళ్లకు, ఎన్నాళ్లకు

ఒక గొంతు

కన్నుల కాయలు కాచెను

ఎవరా వచ్చే దని

కొన్ని గొంతులు

ఆమని, ఆమని, ఆమని !

ఒక గొంతు

మరకతముల కుళ్లాయి !
మావి చిగురు తురాయి !
అరదానికి పూన్చిన మల
యానిలం హుమాయి !
ఎన్నాళ్లకు ఎన్నాళ్లకు
కన్నులు కాయలు కాచెను
రమ్మ నండి లోనికి ప్రి-
యమ్ములు పలికి !

తూరుపు దెస బంగరుతలు పోరగ తెరచి
బారులుగా నరనారులు వాకిట నిలిచి
ద్వారముకద చిరునవ్వుల హారతు లెత్తి
ర మ్మనండి లోనికి; దయచేయమనండి !

కొన్ని గొంతులు

ఎన్నాళ్లకు ! ఎన్నాళ్లకు !

ఒక యువతి

ఇలా రావమ్మా శర్మిష్ఠా !

యువతులు

నీ యడుగులు నడిచే చోట
అలరులు పొడిచే తోట:
నవనవజీవన దాతా:
యువమానస నేతా:

ఇంకొక యువతి

శర్మిష్ఠా: నువ్వొక్కతే వేమి: నువ్వు పాడాలి.

శర్మిష్ఠ

ఓ:

యువతీ యువకులు

నీ యడుగులు నడిచే చోట
అలరులు పొడిచే తోట
నవనవజీవన దాతా:
యువమానస నేతా:
నీ చూపులు నిలిచే చోట
తోపులు మొలిచే తోట:
అవిరత రాగవిధాతా:
యౌవత భోగవిజేతా:

ఒక యువతి

వసంతా: విన్నావా: ఎలా ఉం దీపాట:

యయాతి

ఒకమాదిరిగా ఉంది.

ఒక యువతి

అలాగా: చూద్దాం పీపని: ఇలా రా అమ్మా శర్మిష్ఠా: మవ్వి వసంతదేవుని పక్కన నిలబడు- పక్కనే. మనం అందరం ఇలాగ చుట్టూ. (ఆ:

[యువతీ యువకులు యయాతిచుట్టూ నృత్యం చేస్తూ బృంద మ్రులుగా పాడతారు]

చలిత చలిత మచ్చరణకటక మం
జీర గళస్రుత సింజితమ్ము నిను
పిలిచి పిలిచినా, పలుకరించినా
చలియింపదు జడశిలయో: నీ యెద:

తరళతరళ మలయానిల లోల త
రంగచలిత వసనాంచలములు, విను

ఉసురుసు రనినా, గుసగుస మనినా,
ఊగి తూగదే కొరదో: నీయెద:

లలిత లలిత దరహసిత వినిర్గత
లలిత లలిత చంద్రాతపములు, కను

వెలిగి వెలిగినా, తళుక్కు మనినా
పులకరింపదే మొరదో: నీయెద:

ఒక యువతి

శర్మిష్ఠా, అదే మమ్మోయి! అలా ఓరగా ఒరిగావు ఓయ్యా
రంగా ఆమని దొరవై?

యువకుడు

ఆ పెలయేటిపై ఒరిగే కొమ్మ సంపెంగలాగ!

శర్మిష్ఠ

నేను కొమ్మసంపెంగనా!

తెలివి లేదా నీకు, ఉబుసు పోదా నీకు? నెలయేర!
గలగ లనుటే కాని, అలల రొదలే గాని
నిలువవే గడెయేని, నిలిచి యోచింపవే!
నెలయేర, నెలయేర!

తొలిప్రొద్దునుండి ఆ మలుసందెవరకు, నీ
అలల లోలోననే, ఆడు నా నీడ,
ఇన్నాళ్లనుండి ఎరుగవా నీవు?
ఎలుగెత్తి పిలిచినా తల యెత్తబోవ?
నెలయేర, నెలయేర!

యయాతి

అయితే నేను పెలయేటిని! నా పాట వింటారా?

తడసి తడసి పరికింపగ,
తరచి తరచి తెలిసికొనగ

నడక రాని దారినా ?
జడ మగు రహదారినా ?
ఓదిగి ఓదిగి నాలోపల
నిదురించే సీడలను
తుది నంచెడు వరకు నేను
తొంగి జూచికొననె లేను
ఇంత ఇరుకు బొడ్డులలో
ఎటులు సాగునో బ్రతుకు
ఈ పాటయె లేకుంటే కడలిచేరు వరకు!

యువతీ యువకులు

బా గుంది, బా గుంది!

ఒక యువతి

ను వ్వెవ రమ్మా ఆలాగున ఒక్కు మరచి పరుగెత్తుతున్నావు?

ఆ యువతి

న న్నెరగవూ? కో! కో! కో! చెప్పుకో!

[పాట - అందరూ ఊకొడుతుంటే]

చెప్పుకో చెప్పుకో నే నెవరినో?
ఓ, ఓ, ఓ!
చెప్పుకో నాపయన మెచటికో?
కో, కో, కో!

దొల కనిపించేను నీలాలబయలు
నీలాలబయలులో తేలేటి మొయిలు
ఆ మొయిలు నన్ను రమ్మంటే
నా మానాన నే పోవుచుంటే
ఒక్కపొదలో రెక్క చిక్కుకుం దమ్మా
అక్క డొక పూతావి అంటుకుం దమ్మా

కొన్ని గొంతులు

కలిగొట్టు పుప్పొళ్లు కాబోలు!

మరికొన్ని గొంతులు

వలిమంచులో తడిసె కాబోలు!

యువతి

దూరాన నొక పచ్చనారామ ముంది
ఆరామమున పచ్చనాఁ(మ తరు వుంది
మావికొమ్మల దాగి కావి వన్నెలది
మాణిక్య మొక టుంది
నన్ను రమ్మంది
అటకు పోతుంటే
ఒక్కపొదలో రెక్క చిక్కుకుం దమ్మా!
అక్క డేదో తావి అంటుకుం దమ్మా!

కొన్నిగొంతులు

కలిగొట్టు పుప్పొళ్లు కాబోలు!

మరికొన్ని గొంతులు

వలిమంచులో తడిసె కాబోలు!

ఒక యువకుడు

అవును గానీ, నీ కెలా తెలిసిపోయింది చైత్రం వచ్చిందనీ?

యువకులు అందరూ

కొండ కొండల నడుమ కోనలో
కోనలోపల కునుకు పల్లెలో
కెరడు కెరడుల మంచు కరగి విడిపోదే
మొరడు మొరడుల తొగరు పొడయె కనరాదే
చివురు మొలనూ లాద
చైత్ర మొచ్చిన జాడ
ఎవరు చెప్పిరి నీకు
ఎరుగ జెప్పవె నాకు.

యువతి

వే నెలా చెప్పగలము?

గుండె ఎగిరినంత మేర గొంతు పరవదు
గొంతు వెడలి పారు దవుల కెరక జరగదు
గండురాయి రెక్క విడక గుండెగొంతు మీటి
తోపు దాటి, తోట దాటి ఏ పులుంగు పాడు నోయి!

యువతులు అందరూ

కెలను కెలనుల నడుమ కొలనులో
కొలను లోపల కునుకు కలువలో
నిదుర నొదిగిన తేటికొదమ కను వీడదే ;
కదలి మెదలని తావి యెరక విడిపోదే ;
మరుగు పాత్రిక గొనుచు మధువు వచ్చే ననుచు.
ఎవరు చెప్పిరి నీకు, ఎరుగ జెప్పవె నాకు.

ఒక యువకుడు

నేను తుమ్మెద ననా అడుగుతున్నారు ; నేను మాత్రం ఎలా చెప్పగలను ;

చిమ్మినాడు చిరుపుప్పొడిదుమ్ము కనుల గాలి
ఎవరు చూచినారో, ఎపుడు వచ్చెనో ఆమని ;
నిండి నిండి పువు పువు పువు
గుండెనుండి పడదు మధువు ;
మును మున్నే గళ మెమ్మెయి
అనును జుమ్ము జుం జు మ్మని

యువతీ యువకులు

మాట్లాడకండి ; ష్ ; పాడకండి ; ఆ దేమిటి ;

ఒక యువతి

ఏమి టా చాటింపు ;

[దూరాన్నుంచి కవి చాటింపు చేస్తూ పాడుతూ వస్తాడు]

కవి

డాగ్రతండి ! జాగ్రతండి ! జంట విడిచి తిరగకండి !
ఏగ్రహచారమో మన్మథు డాగ్రహించి పడెనండి !

యయాతి

ఏమిటి మహాకవీ ! నీవే చాటింపు చేస్తున్నా వేమిటి ?

[యాపకము నవ్వులు]

కవి

ఈ చాటింపు నే నొక్కడనే చేయగలను. ఈ విషయం నాకు తెలిసినంత బాగా ఎవరికీ తెలియదు.

ముసరు మంచుతెరల మీటి
ముసలి ఆకుతెరువు దాటి
విస విస మని రేగి పడే
వెడ విలుకా డెంత మేటి ?

ఒక యువతి

ఏ మయ్యా కవీ ! మన్మథుడికి శరీరం లేదు కదా నీ కెలా కనపడాడు ?

కవి

స్పష్టంగా కనపడుతున్నాడు నా కడుగో ! మదనదేవుడు. ఆడుగో ! అబ్బా !

చెరకువింటి కెంత జోరు;
చెవుల తేటినారి హోరు;
పరచు గాలి బయలు వింద
చివురు జెండా ఎగిరి పారు;

అమ్మయ్యో;

ఒక యువకుడు

ఆదాధ మీ కెలా తెలిసింది;

కవి

పావం వీకు తెలియదులే; మీ వైఖరి చూస్తే మీ కెవరికీ తెలియవ ట్టుంది. పావం;

మొరగి కన్ను నిలిచె మరుడు
పొంచి పొంచి పుంత పుంత;
నరనారీ కోటి కెంత పెనునలంత వలివంత;
విరియు మల్లెకొసల కెంత మరిగిపోవు విసపువేడి
మరచి నిదుర మరగినప్పు డెంత దాడి ఎంత దాడి;

యువతీ యువకులు

అమ్మో; అమ్మో; అబ్బా అబ్బా;

కవి

"కాయజనాయకుం డలరుగద్దియ నెక్కె వసంతవేళ సుం
దో, యిల నెల్లవారలు తదుత్సవసంపదసొంపు చూడ రం

డో, యెలనాగల న్వీడిచి యొంటి చరింపకుడో"—

[భోజరాజీయము]

ఆహాహా! ఎంత త్వరగా జంటలు జంటలుగా ఆదుమగలు కలిసిపోతున్నారు!

[నవ్వుతూ] చివరికి నేనే ఒంటరిగా మిగిలిపోయాన ట్టున్నానే!

తాత

నేనూ మిగిలాను!

కవి

ఏం తాతా! ఇక్కడే ఒదిగి ఉన్నావా! నువ్వు కూడా వొణికి పోతున్నా వేం! పెద్దవాడవూ! జ్ఞానివీ! విరాగివీ! మరచిపోయావా!

"మనకు సత్యానికీ మధ్య చిక్కని దొక్క
మంచుతెర పరచి కల దండీ!"

[నవ్వుతాడు. పాడుతూ దూరంగా పోతాడు]

జంట విడిచి తిరగకండి ఒంటరిగా మీరు మీరు
తుంటవిల్తు వింటిహోరు వించేనే సరి చెడేరు!
జాగ్రత్త తండీ! జాగ్రత్త తండీ!

[దూరంగా పోతాడు]

ఒక యువకుడు

ఈ కాలువ దాటలేవా!

ఒక యువతి

ఇది కొత్త కేనె కాబోలు, కాలు జారుతుంది.

మరో యువకుడు

ఈ పొదరింటి కింద దూరి!-

ఇంకొక యువతి

అమ్మయ్యో! దూరలేము. కళ్లనిండా మల్లెపుప్పొది వడింది.

మరొక యువకుడు

అదిగో మన వీడు. ఆ గోరింటలు పరిచిన దారినే వెడితే!

మరొక యువతి

అటు వెడితే మాలతీలత కాలికి చుట్టుకుంటుంది.

[ఇటు ఇటు అన్నట్లూ. పరుగెత్తుతున్న అడుగుల చప్పుళ్ళు వినిపించినట్లూ. 'జాగ్రత్త' అన్నపాట దూరాన వినిపిస్తున్నట్లూ! విన వచ్చారి]

అయిదవ రంగము

యయాతి

శర్మిష్ఠా!

శర్మిష్ఠ

మహారాజా!

యయాతి

ఇది స్వప్నమేమో!

శర్మిష

వత్యంగా మారిన స్వప్నం మహారాజా!

యయాతి

మ వ్వెవరవు? వసంత వనలక్ష్మివా? చైత్రాగమనానికి శుభ
కించి పోయా, వారీరూపంలో సాక్షాత్కరించిన ప్రకృతి దేవతవా?

శర్మిష

పి చరణదాసిని మహారాజా!

యయాతి

ఇన్నాళ్లనుంచీ పీ వెక్క డున్నావు?

శర్మిష

ఈ కోటలోనే, మీ వన్నిధినే!

యయాతి

అప్పుడు వి న్నెందుకు చూడలేదు నేను?

శర్మిష

ఎప్పుడూ మీ అంతికాన్నే ఉన్నాను. కాని అప్పుడు అద్దుగా
మంచుతెరలూ, శిరవస్త్రాలూ ఉన్నాయి.

యయాతి

నా దెన్నడో నూతిలోనుంది వచ్చిన దేవయాని ఇప్పటి
పీలాగే ఉంది సుమా అప్పుడు!

శర్మిష్ఠ

మహారాజా! మీరు వసంతులు! అప్పుడు వసలక్ష్మి దేవ యాని. ఇప్పుడు—

యయాతి

శర్మిష్ఠా! ఎంత గొప్పసమయం! ఇప్పుడు ఈ లోకంలో ఏవస్తువునూ ప్రేమించకుండా ఉండలేము. ఇంత అనురాగమూ ఆవందమూ ఎక్కడ దాగి ఉన్నాయో ఇన్నాళ్ళూ!

ఏచోట దాచితివో, ఈ చైత్రజీవమ్ము,
ఇన్నాళ్లు మాకనుచు దేవా!

ఈ చీకు హృదయాలు, వేచి కననేలేవు
నీ చిత్రములు దేవదేవా!

ఏ నీలిపందిళ్ళ, ఏ విదుర పొదిగిళ్ల
ఈ తార లలనెనో దేవా!

నీ వందనమ్ములో, నేటి అర్చనములో
పూవులై విరిసెనో దేవా!

ఏ సీతుకాలాన ఏమంచు ననుసోన
గళములో కునికెనో దేవా!

నీ వసంతమ్ములో నేటి కీర్తనములో
పికములై పలికెనో దేవా!

ఇక హిమర్తువు వలదు, ఇక విశీథము వలదు.
నీ పన్నిధియె దేవదేవా!
ఒక వసంతము పైన, ఒక ప్రభాతము లోన
వికసింప జేయవా దేవా!

[పక్కల కూతలూ, పెంపయేళ్ల గగగలూ, చిరుగాలి తూలూ,ఆవు కదలికలూ, ఇలాంటి చప్పుళ్లన్నీ వినబడి, తర్వాత రకరకాల వాద్యాల ధ్వనులు ఒకటి తరవాత ఒకటి తస్తాయి]

కృష్ణాష్టమి

కృష్ణాష్టమి

[బైట హోరుగాలి వీచివీచి ఆగుతుంది. వానజల్లు పడిపడి ఊరుకుంటుంది. తర్వాత ఉంటుందే నిశ్శబ్దం - అది ఉంటుంది. నందుని యింట్లో - గదిలో - యశోద, రోహిణి, రాధ]

యశోద

[మూలుగుతూ] ఏమమ్మా రాధా! అబ్బా! ఊఁ! ఎందుకమ్మా ఇలాగా! ఊఁ! [మూలుగు]

రోహిణి

సరిసరి! రాధా! అలా పెడుతున్నావేమిటి మొహం? ఇప్పుడు పాట మొదలెడుతున్నావేమిటి? ఈ పిచ్చి నిన్ను వదలదు.

రాధ

ఊరుకో! ఈవేళ పాడకపోతే ఎలాగ?

[ఆనందభైరవి రాగము - జంపెతాళము]

ఈ వింత లీలాటి వే రేయి చూచేనె!
ఏ వీటి యతిథి ఇపు దేగుదెంచేనె!
వేగు కన్నులు విచ్చి వేచియుండుటె కాని
తూగదే, నిదురలో తోగదే మా యిల్లు!
వ్రేపల్లె వాడలో ఏ పున్నెమో గాని
విశ్వవిశ్వమ్ములే విచ్చేసి విడియునే!

పెరటిలో కడిమిళాఖ రవంత యోరగా
తిరిగి, కనువిరిసి, మందిరములోనికి చూచు!

రోహిణి

హయ్యో హయ్యో! నిజంగా! ఇందాకా నేనూ ఇలాగే అను
కున్నాను సుమా! మా యాంట్లో దొడ్డివైపు గవాక్షంలోనుంచి కడిమి
చూలు అలా కళ్ళు విప్పి లోపలికి చూస్తున్నట్లు - పరిగ్గా! పరిగ్గా!

యశోద

ఊఁ! ఊఁ! ఊఁ! [మూలుగు]

రాధ

ఏమ మరీ! వదినా!
మోసాల వకుళమ్మ మైసోల, పూల, కు
ప్పలుగ తిప్పలుగ కొండలుగ రాలుచు నేల!
ఈ వింత లీలాటి వేరేయి చూచేనె!
ఏ పీటి యతిథి ఇషు డేగుదెంచేనే!

యశోద

[మెల్ల గా నవ్వుతూ] మా రాధమ్మ ఏమి చెప్పినా పాటలోసే
చెప్పాలి - రోహిణీదేవీ!

రోహిణి

దాని కేమి గాని, ఇందాకా శశిరేఖా నేనూ వస్తాంకే, అను
కున్నాం గూడా నమ్మోయ్! మా పొగడా మీ పొగడే కాదు - శోప

పొడుగున పొగడలన్నీ గుట్టలు గుట్టలుగా కురిపించేశాయమ్మో
పువ్వుల్ని - ఈ రాత్రి - చిత్రం :

యశోద

రాధా : [మూలుగు]

రాధ

ఇదిగో నమ్మా : విను మరి :

పొదువెల్ల కరగగా, మొదవు వెన్నెలపాలు -
కొలువలు చాలులో కసవు వామిని చుట్టి :
ఈ వింత లీలాటి వేరేయి చూచేనె :
ఏ పీటి యతిథి ఇపు డేగుదెంచేనె :

రోహిణి

ఒరు : విజంగానే ఒరు : మా యింట్లో పాకలోనుంచి పెరటి
లోకి కారాయి తెలుసునా మా కర్రావు పాలు - ఇప్పుడే - ఊరికే :

యశోద

ఏమమ్మా రాధా : [మూలుగు]

రాధ

[నవ్వుతూ] వదినమ్మా : వినవమ్మా :
ఏ పాల కడలి నీలో పొంగునో కాని
తడియు నీ తెలిరైక - తడియు నీ వెలిపైట :
ఈ వింత లీలాటి వేరేయి చూచేనె :
ఏ పీటి యతిథి ఇపు డేగు దెంచేనె :

[రోహిణి కిలకిల నవ్వుతుంది. గది అవతల నందుడూ - ఉద్ధవుడూ - రాయణుడూ]

నందుడు

ఏమయ్యా ఉద్ధవా! దూరాన ఏ సవ్వడి వినబడ్డా వసుదేవుడు వస్తూన్నట్లే అనిపిస్తూంది. దైవజ్ఞులు చెప్పిందే నిజమైతే, ఇక్కడ - మన యింట్లోనూ - అక్కడ దేవకమ్మకూ ఒక్కసారే పురుడు రావాలి.

ఉద్ధవుడు

అంతే కాదు నందా! పురుడు రాగానే యశోదమ్మకు నిద్ర లాంటి దేదో మగత క్రమ్ముతుందట! ఆ సమయంలో దేవకీదేవి బిడ్డ ఇక్కడ యశోదమ్మ పొత్తిళ్ళలో ఉంటాడట!

నందుడు

నా కీ మార్పు బాధగా తోచడం లేదయ్యా! ఏదో అంతా త్వరగా జరిగిపోవాలనీ, ఎందుచేతనో మహానందంగానూ ఉంది. ఏమిటో చెప్పలేను తెలుసా!

ఉద్ధవుడు

ఇది గొప్పసమయం నందా! అహాహా!

[వెన్నెల్ల పాట వినపడుతుంది]

అదిగో! అలా! వింటున్నావా?

కొసరు పీవలి వలిపేలి కొసలు కూడ
వేగిరింపవు, వేధింప; వేలొ కాని

ఊరి పొలిమేర పుంతల మోర లెత్తి
నిదుర విడి పాడు నీ రేయి వెదురుపొదలు ;

రాయణుడు

అవునయ్యా ; ఆ వెదురు పొదలుమాత్రం ఎందుకు మేలుకుని పాడుతున్నాయో ;

నందుడు

ఆహా ; ఏమి రాత్రయ్యా ఇది ఉద్ధవా ;

ఉద్ధవుడు

అయ్యా ; నాకేనా, మీకూ ఇలాగ తోస్తోందా ;

ఒక తలిరుటాకు తుదయేని, ఒక లతాగ్ర
మేని, తలయూపఁ దొక సూనమేని వలచి
ఉస్సు రన, దే నిరీక్షణ నున్నయదియె -
ఈ విభావరి వేళ బృందావనమ్మ్మ !

రాయణుడు

అటు యమునదాకా అ తోపులన్నీ జవం చేస్తున్న ట్లున్నవి.

నందుడు

యమున అంటే తోచింది - యమునానది కెరటాల చప్పుడు
ఏమీ వినబడదేం ఈ రాత్రి ;

ఉద్ధవుడు

ఇందాకా నేను వస్తూన్నప్పుడే అలా ఉంది. పక్కనున్న సైకత వీథికంటే మూగగా ఉంది యమున.

కదల, కూపిరి వదలక, యెదురు తెరువు
లరసినట్లు, ఎవ్వరొకావి దరిసినట్లు
తరగ యెగయక, పొగయక నురుగు, యమున
నిదురగాని నిదుర మని కదలలేదు.

రాయణుడు

(ఆశ్చర్యంతో) ఆఁ ! ఆఁ ! ఆఁ ! అదేమిటి ?

ఉద్ధవుడు

అహా ! అహా ! నందా ! మహాముహూర్తం వచ్చిం దయ్యా !

నీలిగగనాంచలమునుండి, నేలపైకి
శ్రావణవలాహక స్నిగ్ధశకల మొండు
జారగా —

రాధ

(లోపలనుండి) శీర్షోదయ మయింది.

రాయణుడు

ఓహో ! ఆహా ! అదేమిటి ?

ఉద్ధవుడు

— తోడ నోరగా జాలువారె
చంచలా కాంచనాంచిత కాంచి యొకటి !

అబ్బా ! నాలుగు గడియలు ఓపిక పట్టాలి.

రాధ

[ఇవతలకి వచ్చి] నాలుగు గడియలు ఎలాగ ఓపిక పట్టడమో! అన్నయ్యా! ఆడపిల్ల. వదిన మగతగా పడుకుంది. ఇంకా రాదేం వసుదేవుడు! అబ్బా! లోపల ఈ హృదయం ఇమిడి ఉండడం లేదు.

[లోపలినుంచి చంటిబిడ్డ యేడుపు వినబడుతూంటుంది; దూరాన్నుంచి, మధ్య మధ్య, చంటిబిడ్డ యేడుపు వినబడుతూన్నట్టుంటుంది...వసుదేవుడూ అక్రూరుడూ మాట్లాడుతూ, అంతకంతకు దగ్గరకు వస్తారు.]

వసుదేవుడు

పాపం, అక్రూరా! బిడ్డను వదలలేక ఎంత యేడ్చింది దేవకి!

అక్రూరుడు

కాని, ఎటువంటి గొప్ప హృదయం ఆమెది! పిల్లవాణ్ణి మీ కిచ్చేటప్పుడు మీ రామె వైపు చూడలేక పోయారు గాని, నేను చూశాను.

వసుదేవుడు

అలాగా!

అక్రూరుడు

ఆమె కళ్ళు రెండూ, రెండు సూర్య మండలాలలాగ, ఒక్క-చిటిక ధగధగా మెరిసేయి - దూరదూరాలను స్పష్టంగా చూస్తూన్నట్లు! వాటిలో తన భావ్యానందమే కాదు - కంసమర్దనమే కాదు - ఖిలలోక కల్యాణమూ - ఏవో, ఎన్నో!...ఆ! ఆ! జాగ్రత్త! యమున ఒడ్డుకు వచ్చాము, వసుదేవా!

కృష్ణాతి వాటికలు

వసుదేవుడు

ఇదేమి చిత్రం! భగవతి యమున కెంతదయ వనమీద!
కత్తితో కోసివట్లు, వరిగ్గా రెండుపాయలై, ఎలాగ దా రిచ్చిందో!

అక్రూరుడు

ఈ యసుక తిన్నెలా కా స్త శ్రమవడి దాటాలి.

వసుదేవుడు

అక్రూరా! ఇది బృందావనమా?

అక్రూరుడు

అవును. అదుగో. దూరాన ఆ తోపులలో ఆది వ్రేపల్లె. ఇటా ఇటూ! ఈ వైపు వెళ్ళాలి. అదుగో అది - తూర్పువైపు పెద్ద యిల్లా-వందునిది. అదుగో - గుమ్మం దగ్గర నందుడూ ఉద్ధవుడూ! అదుగో. దంటిద్ధ నెత్తుకొని రాధ! ఎదురుగా వరుగెత్తి వస్తున్నారు.

[ఆడుగుల చప్పుడు]

నందుడు

అయ్యా! వసుదేవా!

వసుదేవుడు

వందా!

రాధ

అబ్బ!

[ఇద్దరు పిల్లల ఏడుపు- తరవాత కేలుగానమూ, అంభా రవమూ, చాలా దూరాన యమున గలగలా వినబడతాయి. తర

[పాత్రలొక్కనిముషం నిశ్శబ్దం...కొక్కొరోకో అని కోడికూత. చల్లబడిచినట్లు చప్పట్లు. ఇంట్లో చంటిపిల్ల ఏడుపు.]

రాధ

ఊరుకో; ఊరుకోవయ్యా మరి; ఎంత దొంగవు; అప్పుడే ఎన్ని సేర్చావు; ఇప్పుడు విప్పావా పీకలు. రాధ ఒళ్ళో పడుకున్నాక;....ఆదిగో; మళ్లీ కళ్ళు మూసుకున్నావా నిద్రపోతున్నట్లు; అబ్బో; పీ సంగతి నాకు తెలుసులే;

[ఆకాశవాణి-త్రిశ్రగతి త్రిపుట తాళము]

అదిరా; అది మాయ విదర గదరా;
కదిలే రెప్పల వెనక మెదిలే తుమ్మోద లవిగో;
వా చక్కిలి గిలి సైచి నంగనాచి ఏమౌదువు;
పూచే నవ్వులం, మంకెన పూపెదవుల దాచలేవు;
మేలు కొన్నవాని లేప బేల యశోదమ్మ గాను;
ఏలా నీ లీలలు నా మ్రోల నీలమోహనా;

[ఓ కొడుతున్నట్టు మానరాగం తీస్తూంటే, దూరాన్నుంచి పరుగెత్తుతని వస్తున్నట్టు అడుగుల చదులు. తలుపు తలుపు తలుపు అని అడ గొంతుకల కేకలు]

గోపిక ం

తలుపమ్మోయ్;

గోపిక ం

పురు దొచ్చిం దమ్మా;

గోపిక :

అదిగో - రాధమ్మ కూనిరాగం తీస్తోంది :

అందరూ

తలుపు తలుపు తలుపూ : తలుపు తీయ వమ్మా :

[తలుపు తీసిన చప్పుడు]

రాధ

ఇంకా తలు పేమిటర్రా వెర్రివాళ్ళల్లారా :

[భీమ్‌పలాస్ రాగం - జంపె తాళం]

వేయ బోవని తలుపు తీయమంటూ పిలుపు :
రాధ కెందుకో నవ్వు గొలుపు :
సీలోన నాలోన నిదురపోయే వలపు
మేలుకుంటే లేదు తలుపు :

విశ్వమంతా ప్రాణవిభుని మందిరమైన
పీథివాకిలి యేది చెల్లెలా :
విశ్వవిభుడే రాధ వెంటనంటీ రాగ
పిలుపేది తలుపేది చెల్లెలా :

[అందరూ గొల్లున నవ్వుతారు]

రాధ

నవ్వండి : నా కేం సిగ్గులేదు. నేనూ నవ్వుతాను. (నవ్వుతుంది). రండి - లోపలికి. మాధవీ : రా శశిరేఖా. మంజుఘోషా.

కృష్ణాష్టమి

అందరూ రండమ్మా! ఈ ఉయ్యాల దగ్గిరికి. లాలిపాట నేర్పనా?
ఇ దొక్కటే అందరూ అనండి!

యశోద

(మెల్లిగా) సేనో!

రాధ

మవ్వు కదలకు వదినా!

[శహన రాగము - జంపె తాళము]

జో జో చిన్నికృష్ణ! జో ముద్దుకృష్ణా!
జో కృష్ణ జో కృష్ణ! జో బాలకృష్ణా!

అగండి! వినండి! ముందు నేర్చుకోవాలి!

రోహిణి

ఏం నేర్చుతావు! అలా ఒళ్లు మరిచిపోయా! ఆ నవ్వేమిటి!
ఆ కళ్ళంట పి ళ్ళేమిటి!

రాధ

'జో జో చిన్నికృష్ణా' అన్నది ఒక్కటే అందరూ పాడండి!
తెలిసిందా!

అందరూ

జో జో చిన్నికృష్ణ! జో ముద్దుకృష్ణా!
జో కృష్ణ జో కృష్ణ! జో బాలకృష్ణా!

రాధ

వెన్నెల్లో పరచిన విన్నుపానుపు మీద
కన్ను విప్పక తాను పన్నుండె కరివబ్బ!
చల్లగాలులు తెచ్చి చామరమ్ములు తెచ్చి
ఊయాల నవ్వరల్ ఊపేరె వావి!

అందరూ

జో జో చిన్నికృష్ణ! జో ముద్దుకృష్ణా!
జో కృష్ణ జో కృష్ణ! జో బాలకృష్ణా!

రాధ

మరుగుల్లో పరచిన తరగపై కలువపై
ఒరిగి గాటపువిదుర మరగెనే చిరుతేటి!
విసరు ఊర్పులు తెచ్చి వింజామరలు తెచ్చి
ఊగించిరే వావి నాగకన్యలు వచ్చి!

అందరూ

జో జో చిన్నికృష్ణ! జో ముద్దుకృష్ణా!
జో కృష్ణ జో కృష్ణ! జో బాలకృష్ణా!

[అవతలనుంచి, వస్తున్న మగవాళ్ళ నవ్వు వినబడుతుంది]

రాధ

ఆరుగో - అన్నయ్యా ఉద్ధవుడూ వాళ్లూ వచ్చేరు....ఏది -
అన్నయ్యా! మీరుకూడా నేర్పుకుంటారా పాట?

నందుడు

[ఘర్షూ] వేర్పమ్మా అమ్మాయీ ! రండయ్యా అందరూ !

రాధ

మీరు ఆటు ! మేము ఇటు ! తమరు పడుకోండి యశోదమ్మ గారూ !

[తింగ్ కామోద్ రాగము - ఆదితాళము]

జయ జయ కృష్ణా ! జయ జయ కృష్ణా !
జయజయ జయజయ జయ గోవిందా !

జయజయ గోపకిశోర ! యశోదా
నందా నందకుమార ! మనోహర !
జయజయ శ్రావణ జలదేందీవర
తరుణ తమాల కిసాల సమాన
శ్యామల కోమల చారు శరీరా !
మామక హృదయాంతర సంచారా !
జయజయ కృష్ణా !
జయజయ నవనవ సుందర సుమధుర
దరహసి తోన్మిష తానన మోహన
రజనీకర ! మధుకరమృదుచికురా !
రాధా మానసధన పాటచ్చర !
జయజయ కృష్ణా !

జయజయ కదంబ కకుభ్ర్పసూన
కేసర కేసర నవకువలయదళ
సురభిళ మృదుశయ్యా ప్త విహారా!
గోపీ జనతా ఘనతాప హరా!
జయ జయ కృష్ణా!

[కణుగానము. పట్టుల కూతలు. యాదవ గళికలు. చిరు గాలి పుష్పాడి]

గోపకుమారులు

లే లే లే లే!

తెల్లారక మునుపే మా పల్లియ లేస్తుంది!
పల్లెలోన ప్రతియిల్లూ కళ్లు తెరచి చూస్తుంది!
చల్లతరిచి తరిపివెన్న గొల్లపడుచు తీస్తుంది!
ఘల్లు ఘల్లుమని అందెల సందడి వినిపిస్తుంది!
కర్రిఆవు పొదుగు కరిగి కడివెడు పాలిస్తుంది!
జుర్రుమంట ప్రాగమంటు తల్లి పిల్ల కిస్తుంది!
తుర్రుమంటు వాద లేగదూడ ఉరక లేస్తుంది!
మర్రిచెట్టు నీడ ఆలమంద ఆగి చూస్తుంది!

గోపికలు

ఏ దమ్మా మీ వాడు?
వాడల తిరిగే కోడెకాడె, వా-డేదమ్మా?

సదిచేయక చొరబడి మాలోగిటి
కడివెడు వెన్నల మెసవేనే:
ఓడిసి పట్టి మా బుడుగావు పొదువు
దుడుకు లేగవలె కుదిచేనే—ఏదమ్మా:
మడుగున జలకము లాడునపుడు మా
మడుగుల నెల్లను దోచేనే:
బుడుతడని చంక నిడుకొన్న, నన్ను
పడుచు పోకడల రేపేనే: —ఏదమ్మా:

[పద్యం]

వెదు రిదిగో పాటలకై,
ఇదిగో పించమ్మా, చిక్క మిదిగో కృష్ణా:
చదువా సంధ్యా: పెయ్యల
కదుపుల గాయంగ నింక కదలగదయ్యా:

తానే నాకయి స్వామి వచ్చెనట బృందన్‌పీడి, గోగోప బృం
దానన్ విందులకూడ పీడి, ప్రియరాధాసుందరీ రాగ గా
ధానవ్యోత్సవమైన పీడి; అటుకాదా, యేల నాలోన ని
ట్లౌనా, నాహృదయాన శారదశశాంకాంశుప్రభల్ పర్వనో:

ఏ నెరుంగుదునే సఖీ తప్పదే విను
అవి దేవదేవుని అడుగుసడులె:

ఈరకే ఈలాగు కోరగించునె చూడు
మేను మేను కడిమిమ్రానువోలె!
ఇటు నటు తూగాడు నేయెద శ్యామసుం
దరుమెద పొగడ పూసరము కరణి!
ఏలాగు రాగమ్ము లెగయునో యమున హృ
దయమున తరగదొంతరల పగిది!

అఖిల హరిదంతరాళమ్మునందు విండి
స్వాంతమందు శరద్విభావరియె పండె!
అదె అదే స్వామి వేంచేసె, నదె, అతండె
అస్మదానంద జలధి నీహారరోచి!
అయ్యయో నీలమోహనమూర్తి కాదది
సాంద్ర కదంబక చ్ఛాయగాని -
అదిగొ చలచ్ఛంద్ర కావతంసము కాదు,
చపల కిసాల మంజరియె సుమ్ము -
వినరాదొ మరల పిల్లనగ్రోవి కాదె, వె
దుళ్ల పయ్యెర పరవళ్ల రవళి -
అది చిరునవ్వు కాదమ్మ, కొమ్మలపందు
లందలి వెన్నెల యలరు కనుము -

ఏటి బృందావనీ వాటి, ఏటి తరణి
నంద నానందరాగ విష్యంద గీతి,

ఏటి వ్రజపల్లి, అవ్వి ఏనాటి కథలా,
ఏల రాధా వృథావ్యథలా, ఏల తల్లి!

[పాట]

ఈ దారి నా స్వామి వదచేనా!
పాదాల జాడ లివి విడిచేనా! -

ఎవరైన నా విభుని చూచేరా! - స్వామి -
ఏమైన నామాట అన్నారా!

ఎన్నాళ్లు తెన్నాళ్లు కన్నారా! - మీరు -
కన్నార నా స్వామి కన్నారా!

కరిమేను చిన్నెల్లు విరిసేనా! స్వామి
చిరునవ్వు వెన్నెల్లు కురిసేనా!

శిఖపైని శిఖిపించ మూగేనా! స్వామి
ఒకసారి నవవేణు వూదేనా!

మనసంత కోరికలు మూగేనా! మీ
మనికంత ఊయాల లూగేనా!

బృందావనీ సీమ ఇదియేనా! కా
లింది నదీతీర మిదియేనా!

రాధా మనోపీథి విడిచేనా! స్వామి
ఈదారి నాకొరకు నడిచేనా!
ఏవైన నామాట లడిగేనా!

[పద్యం]

విద్రమానె వెన్నెలలు, విర్ణిద్రరాగ
రేయి నిట్టూర్చు, తమాల వృక్షమూల
నైకత వితర్ది కోపరి శ్యామపర్ణ
పాళి పానుపుగాగ నేర్పడె తనంత।

దరియుకొలది చాల దవ్వొను; దవ్వైన
కొలది దరిసి దరిసి పలుకరించు;
నిలువనీదు కదలనీదు వేణువు కృష్ణ।
పిలుపొ, వలపొ, మేలుకొలుపొ గాని।

తనది కరిమబ్బుమేని సౌందర్యమంట।
నిండుపున్నమి నెటుల పండించు కడల।
అంత శిశిరమ్మ తన సుషిరామృతమ్మ।
ఎటుల రగిలించునో కదే ఈ దవాగ్ని।

అలరు పన్నీరొ నా చలువ కన్నీరు నీ
తలిరు పాదములకై కృష్ణా।
అలసి వచ్చెద వేని నలగి నొచ్చెద వని
కలగిపోదా మనసు కృష్ణా।

యమునా విహారి

యమునా విహారి

[రాత్రి పూర్తిగా, కొంత రాత్రి కడచింది. దూరాన్నుంచి యమునానది రొదలో కలిసి వేణుగానం, ఇంతలో వేణుగానంలో కలిసి ఆడుగుల చప్పుళ్ళు]

మగగొంతు

ఓ హో హో ! [పిలుస్తూన్నట్లు]

ఆడగొంతు

ఓ హో హో ! [మారు పలికినట్లు]....ఓ హో హో !

[ఆడగొంతులు వాలుగు వైపులనుంచీ, ఇక్కడనుంచి పిలిస్తే పలికినట్లూ, వాలుగు మూలలనుంచీ వచ్చినట్లూ, గొంతులు వినబడాలి]

మగగొంతు

[పాట]

ఓ హో హో !

ఆడగొంతు

ఓ హో హో !

అందరు

ఓహో ! ఓహో ! ఓహో !

ఆడగొంతు ం

ఎవరయ్యా పిలిచేరు ?

ఆడగొంతు ౨

ఇటు గుండెలు కలచేరు ?

అందరు

బృందలోన మంద లోల మారుతములా తరలా ?

మందానిలములను యమున అందెరవలి పొరలు ?

మగగొంతులు

ఓహో ! ఓహో ! ఓహో !

ఆడగొంతులు

ఓహో ! ఓహో ! ఓహో !

ఆడగొంతు ౧

ఎవరయ్యా పిలిచేరు ?

ఆడగొంతు ౨

ఇటు గుండెలా కలచేరు ?

అందరు

సాలతరువు తలపై నెల పైన మాపి వినును ?

మాలతి శేఫాలి కొమ్మపైకి ప్రాకి కనును ?

మగగొంతులు

ఓహోహో ! ఓహోహో !

ఆడగొంతులు

ఓహో : ఓహో : ఓహో :

ఆడగొంతు ౧

ఎవరయ్యా పిలిచేరు ?

ఆపగొంతు ౨

ఇటు గుండెలు కలచేరు ?

అందరు

పల్లెలో పెరళ్లలోని ఆలు చిందులాడు ;

గొల్లలి లోగిళ్ల లోగి గుండె లాండ వోరు ;

మగగొంతు

ఓహోహో : ఓహోహో :

ఆడగొంతులు

ఓహో : ఓహో : ఓహో :

ఎవరయ్యా పిలిచేరు ?

మగగొంతులు

ఓ హో హో : [కిన్నుంగా పిలుస్తూన్నట్లు]

ఒక ఆపగొంతు

ఎక్కడే ?

మరొక ఆవగొంతు

ఎప్పుడూ ఇంతేనే ! యమున ఒడ్డునుంచి పిలిచినట్లూ -

వేరొక ఆవగొంతు

కడిమి తోపులో నుంచి పిలిచినట్లూ -

మరొక ఆవగొంతు

ఆలమందల పడుమ నుంచి పిలిచినట్లూ -

ఒక ఆవగొంతు

[కించిత్ నవ్వుతూ] ఉద్ధవుడు ఎలాగ పరుగెత్తుకుని వస్తు న్నాడో ! మనకన్నా కూడా మతిపోయి....[అందరూ నవ్వుతారు]

వేరొక ఆవగొంతు

మురళీ మ్రోగినప్పుడు మాత్రమే మనకు మతిపోతుంది అంతే ! ఉద్ధవుడు అస్తమానమూ ఉలికిపడుతూ ఉంటాడు.

ఒక ఆవుగొంతు

మొన్నరాత్రి ఓ చిత్రం జరిగిందర్రా ! హఠాత్తుగా తలుపు తీసుకొని అర్ధరాత్రి ఉద్ధవుడు యమునవైపు పరుగెత్తుతున్నాట్ట ! "ఏమిటిది నువ్వు కూడానా !" అని నందుడు ఆపి పలకరిస్తే, "అందరమూ ఒక్కటే - ఆవవాళ్ళమే ! అత నొక్కడే మగవాడు" అని చెప్పి తొందరగా వెళ్ళిపోయాట్ట ! [అందరూ గొల్లుమని నవ్వుతారు]

మరొక ఆవగొంతు

అదుగో ! అటు - వినండర్రా !....[వేణువు మ్రోగుతుంది]

పేరొక ఆవగొంతు

కాదే ఇటు - మొగలి పొదల వైపు।

ఒక ఆడగొంతు

అయ్యో కాదర్రా। ఆ కడిమిచెట్టు వైపే। ఆయనకి ఆ చో
టిష్టం.

మరొక ఆవగొంతు

ఓ పని చేద్దాం. కొందరం అటు వెడదాం; కొందరం ఇటు
వెడదాం. దొరక్కపోడు దొంగ।

కొందరు

అటు మీరు। ఇటు మేము।

అందరు

అలా అలా అలా। ఇలా ఇలా ఇలా।

ఆడగొంతు ం

మొగలి దారు లంట -

ఆడగొంతు ా

పొగడ దారు లంట -

అందరు

అటు మీరు। ఇటు మేము।

కొందరు

అలా అలా అలా। ఇలా ఇలా ఇలా।

కృష్ణాపి వాటికం

ఆదగొంతు ం

కసవుబీడు దాటి -

ఆదగొంతు ా

ఇసుకబయలు దాటి -

ఆందరు

అటు మీరు - ఇటు మేము ।

కొందరు

అలా ఆలా అలా । ఇలా ఇలా ఇలా ।

ఆదగొంతు ం

మోటు బావి దాకా -

ఆదగొంతు ా

పాటి రేవు దాకా -

కొందరు

అటు మీరు - ఇటు మేము ।

అందరు

అలా అలా అలా । ఇలా ఇలా ఇలా ।

[పరుగత్తే అడుగుల చప్పుళ్లు]

నీలవేణి

కలవాణి । మంజుఘోషా । రాగిణి । ఏమర్రోయ్ । పారిజాతం

ఒరిగిన పాటిరేవు దగ్గరికి రండర్రా ।

[అందరూ ఆటు నుంచీ ఇటు నుంచీ ఓయ్ ఓయ్ ఓయ్
అని పరుగెత్తుతని వస్తారు. మగ గొంతుక గంగలమని వచ్చుతుంది.]

ఆడగొంతు ం

కార్తిక రాత్రుల్లూ -

అందరు

ఊఁ!

ఆడగొంతు ం

కరిమ బ్బుంటుందా?

అందరు

ఆఁ!

ఆడగొంతు ం

నీలమేఘ మాకాశము విడిచి నేల నడుస్తుందో;

మగగొంతు

ఓ!

ఆడగొంతు ం

నడిచే మబ్బునకూ -

అందరు

ఊఁ!

ఆడగొంతు ం

నవ్వే పెద వుందా?

అందరూ

ఆ:

ఆడగొంతు :

పెదవు లందితే పేద వెదుళ్లే అవరి పాడతాయో ?

మగగొంతు

ఓ:

[ఆడా మగా స్వరస్వరగా గృహ్యం చేస్తూ చెరో చరణం పాడుతూన్నట్లు]

తెల్లని వెన్నెల్లో
నల్లని మబ్బుల్లా:
నీలపు మబ్బుల్లా
నేల నడుస్తాయా:

నడిచే మబ్బులకూ
నవ్వే పెదవుల్లా:

నవ్వే పెదవులకూ
మువ్వల వేణువులూ:

[ఒక చిటిక వవ్వులతో కలిసిన నాట్యం చప్పుడు. పాట ఆగిపోతుంది.]

మగగొంతు

పాటిరేవులో పదవుంది:

నీలవేణి

అది- ఏటివాలుగా వంచకపోతే

కలవాణి

ఎలా గెక్కుతాం?

రాగిణి

ఇలా గెక్కుతాం: [నవ్వుతుంది]

మగగొంతు

అందరు ఎక్కారా?

ఆడగొంతులు

ఆ:

నీలవేణి

వడవ ఒరిగితే భయమేస్తుంది:

కలవాణి

అమ్మయ్యో:

రాగిణి

అమ్మయ్యో:

ఆడగొంతులు

దూకే వాకలి ఉదుట్లో-
తాకే కాళ్ళు అవటుల్లో -

శృష్టాతి వారణ

నావ తడిస్తే -
బోవ జడిస్తే -

అందరు

నేర మెవరిదోయ్ ;

మగగొంతు

నాది ;
లేచే తరగల మురుగుల్లో -
పీచే పయ్యెర పరుగుల్లో -
పీర తడిస్తే -
ఠార విడిస్తే -

అందరు

నేర మెవరి దోయ్ ;

మగగొంతు

మీది. మీరంతా ఒక వైపు. నే నొక్కడ్డి ఒక వైపు....వడక
ూరగదు. జడియదు. మునగదు. చూద్దామా ;

అందరు

అమ్మయ్యో ; అమ్మయ్యో ;

ఆడగొంతు ం

ఈ ఒడ్డు డగ్గరనుంచి పడవని సాగనివ్వ గూడదు.

ఆడగొంతు :

ఏం : ఒరిగిన కొమ్మల్లో పరంగు చిక్కుడతాడా :

[వ్యంగ్యం]

మగగొంతు

ఆవ్వుడే చిక్కుడ్డాడు.

ఆడగొంతు

ముల్లు దాటుకొని మళ్ళే నావ -
వీళ్లు మీటుకొని తుళ్లే నావ -
నడిపిస్తావా :

మగగొంతు

నడిపిస్తాను :

ఆడగొంతు

వల్లని నా సామీ :

మగగొంతు

హై లెస్సా :

ఆడగొంతు

వల్లని నా సామీ :

మగగొంతు

ఓ లెస్సా :

ఆడగొంతు

హోరుగాలిలో పారే నావ -
పైరగాలిలో పాకే నావ -
నడిపిసావా ;

మగగొంతు

నడిపిస్తాను ;

ఆడగొంతు

నల్లని నా సామీ ;

మగగొంతు

హై లెస్సా ;

ఆడగొంతు

నల్లని నా సామీ ;

మగగొంతు

ఓ లెస్సా ;

[పాట దూరంగా కళ్ళిపోతూ వెన్నెలలో కరిగి పోతుంది. నిశ్శబ్దం...ఒక్కసారి కేరింపు మ్రోత...]

కార్తిక

రెల్లుపూలా పానుపుపైనా
జల్లూ జల్లులుగా - ఎవరో
చల్లీ నారమ్మా ; వెన్నెల చల్లీ నారమ్మా ;
కరిగే పాలా కడపలపైనా

మరుగూ నురుగులుగా -
మరిగే రాధా మనసూ పైనా
తరకా తరకలుగా - ఎవరో
పరచీ నారమ్మా! వెన్నెల పరచీ నారమ్మా!

కడిమి తోపుల నడిమి బారుల
ఇసుకబైళుల మిసిమిదారుల
రాసీ రాసులుగా - ఎవరో
పోసీ నారమ్మా! వెన్నెల పోసీ నారమ్మా!

• • •

వలిగాలి కేలి కౌగిలి మూగు కాళింది
కాలియందెలు గలగలని మ్రోగు -
కెలకున రెల్లులో కొలకున దాగు బె
గ్గురు పుల్గు కను లరతెరచి జోగు -
దరిలేని విరహాన మరుగు చిగురు నెజ్జి
పొరలుచు మంకెనపూవు వేగు -
కనుచూపు మేర దాటిన తేటివల పేర్చ
గా నవమాలతి మేను కాగు -

కడిమి తెరుపులా, పొగడ మార్గములా, మొగలి
నందులా, వెదుళ్ల గొందులు సాగి, కోవి
దారసుమముల దారులా దాటి, మరల
తరుణ మురళీ కర న్నిశోత్సవము సాగు!

విద్రమానె వెన్నెలలు, ఉన్నిద్రరాగ
రేయి పిట్టూరుచు, తమాలవృక్షమూల
నైకత వితర్దికోపరి శ్యామపర్ణ
పాళి పానుపుగాగ నేర్పడె తనంత;

• • •

ఓరా! ఏమని నిద్రవో వలతురమ్మా గోపికల్ మీరు బృం
దారామమ్మున పాలమీగడల వానల్ జారు ఈ రేయి సు
స్మేరాస్యమ్మగు శ్యామసుందర ఘన శ్రీమూర్తి కాలోల వం
శీరాగమ్ముల పిల్పులన్ వినరటే —

అంతశిశిరమ్ముకదె సుషిరామృతమ్ము
ఎటుల మరగించునే సఖీ! ఈ విరహము!
తనది కరిమబ్బుమేని సౌందర్యము కదె
విందు పున్నమి నెటుల పండించు లోన!

దరియుకొలది చాల దవ్వాను; దవ్వైన
కొలది దరిసి దరిసి పలుకరించు;
విముసమేని నిలువ నీయదు వేణువు -
పిలుపొగాని, మేలుకొలుపొగాని;

ఏడాది పొడుగునా

ఏడాది పొడుగునా

[తెనుగుసాట ఒక పల్లె - గోదావరి మండలం లోనిదేమో! ఆ పల్లెలో ఒక కుటుంబం. ఏడాది పొడుగునా ఆ కుటుంబపీఠం- కుండుగలూ, పబ్బాలూ, పొలాలూ, వ్యవసాయపు పనులూ కొండ లైనవి.]

ఆడ మగ గొంతుకలు

కల దొక పల్లె - అది ఏదైతే నేం?
తెలుగు నాట ఉంది - అది ఏ డుంటే నేం?

ఊళ్లో పదిమంది చెమటోడ్చే వారైతే -
ఊళ్లో పదిమంది కలిసుండే వారైతే -
అది ఏదైతే నేం? అది ఏడుంటే నేం?

కాలువ ఒడ్డున ఒదిగి సీడ చూసుకొనేదో -
చేలనడుమ పడుచులాగ చేయెత్తి పిలిచేదో -
కొంగ్రపక్క విలిచేదో -
తోటవెనక కాస్త కాస్త తొంగి తొంగిచూచేదో-
ఏదో ఒక పల్లె - అది ఏడుంటే నేం?

కష్టసుఖాలూ కలుములూ లేములూ
కలిమి లేములూ కరువులూ బరువులూ

ఏవొచ్చిన గానీ ఎండలై వానలై
ఎదురొచ్చిన గానీ వెన్నెలై చీకటై
విలబడె నా పల్లె - చిరకాలం నుండి
అది ఏదైతే నేం? తెలుగు నాటి పల్లె -
అది ఏదుంటే నేం?

ఉన్నా డా గ్రామంలో ఒక భూస్వామి -
పే రేదైతే నేమీ?
అందరికీ అనుకూలుడు ఆ ఆసామీ -
కుల మేదైతే నేమీ?
అల్లుకొన్న దోసపాదు ఆతని సంసారం?
పిల్ల జెల్ల పొలం పుట్ట భగవంతునిపై భారం?

ఒక పురుష కంఠం

అయనా, పేరంటూ ఉండాలి గమక, ఆ పెద్దమనిషి పేరు రామస్వామి.

ఒక స్త్రీ కంఠం

అతని భార్య పేరు సీతమ్మ.

పురుష కంఠం

ఒక వైశాఖ మాసంలో ఒకనాడు ఆ రామయ్య యింటి వాకిట్లో....

సీతమ్మ

వదవయినా. బిన్నయినా. ఈపాటికి రావాలి గదా: ఇద్దరు పిల్లలా - ఓపలేవిదీ - ఒక్కత్తే వస్తుంది కూడాను.

రామయ్య

రేవుకాడే కాదూ. బస్సు స్టాండు కూడాను. పెద్దబ్బాయి వెళ్ళ లేదూ వాగరాజూ:

సీతమ్మ

వాడూ పాలేరు కోటయ్యా పొలంలోకి వెళ్ళారు. గట్లూ గమ్ములూ బాగు చెయ్యడానికి.

రామయ్య

మరి చిన్నాడు:

సీతమ్మ

వారాయణా:

రామయ్య

ఆఁ

సీతమ్మ

వా డెలా వెడతాడండీ. ఈవేళే పెళ్ళికొడుకును చేస్తే:

రామయ్య

సరే: ఆ పంచె ఇలా పడేయ్. వెళ్ళొస్తామరి. కోటిగాడొస్తే అక్కడికి పంపు.

[చెప్పులి చప్పుడూ వెళ్ళిపోతూన్నట్లు.]

• • •

[కాస్త జనం కలకలం బస్సుస్టాండు దగ్గరలాగ. బస్సు హారన్...బస్సు ఆగిన చప్పుడు..."దిగండి దిగండి" అనీ, "పెట్టె

దింపు" అని, "పిల్ల పెత్తులో" అని, "శంక రగులుతుంది" అని; ఇంకా ఇలాంటి కేకలు తొందర తొందరగా...]

పిల్లవాడు

కాకయ్యోయ్!

రామయ్య

హారి! వచ్చావురా! అమ్మా-వచ్చావా. లచ్చిమ్మ! పాపాను దింపవోయ్! అమ్మా! ఆ పిల్ల నిలా ఇయ్యా. ఇదిగో - కోటిగాడు కూడా వచ్చాడు. బండిలో సామాను పెట్టించరా! అమ్మా! బం డెక్కండి! ఒరేయ్ కోటిగా. ముందు ఇంటికి పరుగేయ్! అమ్మాయీ. పిల్లలూ వచ్చారని చెప్పు.

[బండి నడిచిన చప్పుడు...ఆగిన చప్పుడు.]

* * *

సీతమ్మ

అమ్మా వచ్చావా! కాస్త దిష్టి తీయసీ. లోపలికి వద్దువుగాపీ!

పిల్లవాడు

అమ్మమ్మోయ్! నాకు మర ఇంజను నాన్న పంపాడు.

సీతమ్మ

అట్పో! అట్పో! దాని మీ దెక్కి- వచ్చి వేమిట్రా! ఏదిరా! చూపించు. అమ్మమ్మ నెక్కిస్తావా!....ఆ పంటి దెలా చూస్తోందో - పులుకు పులుకుమంటూ. పిచికలాగ! దాన్ని ఇలా తేవే ఒకసారి.... పిల్లలు చిక్కిపోయారే వేమే అమ్మాయీ!

లక్ష్మి

వాళ్ళ నాన్నగారికోసం బెంగ పెట్టుకున్నారు....తమ్ముడేడమ్మా - నారాయణ: పెళ్ళి కొడుకుని చేశారా:

సీతమ్మ

అ: బిడియంవచ్చి పెరట్లో కూచున్నాడు....ఒరే. పెళ్ళి కొడకా: మీ అక్క-య్యొచ్చిందిరా:

[అడుగుల చప్పుడు]

పిల్లవాడు

చిన్న మామయ్యా: నాకు మర ఇంజి నుంది. నాన్న పంపాడు.

నారాయణ

అది కూస్తుందిరా: పొగొస్తుందా:

లక్ష్మి

దానికి మర ఇయ్యగానే. వాడి చెల్లి కూస్తుంది. వాడు గువ్ గువ్ మంటాడు. ఒక్క నిముషంకూడా ఆ ఇంజన్ పట్టుకుని వదలడు. ఇక ఆ చంటిది ఏదో కాగితం పట్టుకుని. అది నాన్న ఉత్తరమని ఊఁ ఊఁ అని చదువుతుంది.

సుబ్బమ్మ

[దూరంనుంచి దగ్గరగా వస్తూ] ఏవఁమ్మోయ్ సీతమ్మా: ఏదీ మా కోడలు వచ్చిందట: అందుకే ఊరూ వాడా కలకల్లాడుతూ ఉంది అప్పుడే: నేను రేవు దగ్గిరే ఉన్నాను పడవ వచ్చినప్పుడు.

లక్ష్మి

లాంచిమీద రాలేదు సుబ్బమ్మత్తా: బస్సుమీద వచ్చాం.

సుబ్బమ్మ

మహారాణీ! దేనిమీ దొత్తే వేం?....[పాటలాగ]

ఏరు దా టొచ్చిందొ - కారుమీ దొచ్చిందొ -
ఎవ రాడబడుచమ్మ? ఎవ రాడబడుచు?

లక్ష్మి

ఏదీ సుబ్బమ్మక్తా - పీ పాట విని చాలారోజా లయింది! పాడుతున్నావా ఇప్పుడు?

సుబ్బమ్మ

ఆ! ఆదే కాలూ పాదే నోరూ ఊరుకుంటాయా? అయినా వా పాచే వినాలా! తూనలమ్మ సంగీతం వించే పుణ్యం లేదు; వినక పోతే పాపం లేదు.

సీతమ్మ

ఇప్పుడు మా సుబ్బమ్మొదిన కున్న వలాకుదిడి మునసబు కరణాలకు లే దీ ఊళ్ళో. సినీమాపాటలు కూడా నేర్చుకుం దీమధ్య! ఏదీ వొదినా! పాడు.

సుబ్బమ్మ

మరి తప్పుతుందా? మా మహలక్ష్మమ్మను చూ స్తే పాట పుట్టు కొస్తుంది కూడా!

ఎవ రాడబడుచమ్మ - ఎవ రాడబడుచు?
ఏరు దా టొచ్చింది ఎవ రాడబడుచు?
కుచ్చులా పల్లకిని కూర్చున్నదీ - లోన
అచ్చంగ రాణీలా అమరున్నదీ!
పరుపు బాలీసుపై ఒరిగున్నదీ!

అన్నలైతే పసిది అందెలిస్తారు
తమ్ములైతే వేలు సొమ్ములిస్తారు
పెట్టి పోసేవారు పుట్టింటి వారు
పుట్టింటికే తాను పురుటి కొచ్చింది ।

లక్ష్మి

[నవ్వి] అందుకు కాదమ్మోయ్ వస్తా ।

సుబ్బమ్మ

అదెంత పేపమ్మోయ్ పిల్లా ।

మరదళ్లు అడుగులకు మడుగులొత్తేరు
వదినల్లా కనుసన్న ఓదిగి మెదిలేరు
గౌరవానికి గాని ఘనతకు గాని
తన పుట్టినింటిలో తాను దొరసాని ।

అబ్బాయి తాతయ్య అంక మెక్కేను
అమ్మాయి అమ్మమ్మ చంక నెక్కేను
తన పుట్టినింటిలో తాను దొరసాని ।
మగనింటిలో ఉంచె మగువ యువరాణి ।

ఏం కోడలా ! మీ ఆయన్ని తీసుకొచ్చావు కావేం ?

సీతమ్మ

ఆఠగాడు సీమకెళ్ళాడు పెద్ద చదువుల కోసం. ఇంకో యేడాదిలో వస్తాడు.

సుబ్బమ్మ

ఏమి చేమిటీ: పెద్ద చదువుకే: బొను మరి. అతగాడి కేం: పెద్ద ఉద్యోగాలుకూడా చేస్తాడు. అయినా, అందరికీ ఆ అదృష్టం పడు తుందా: మొరకపీథి కామయ్యగారి కొడుకు వల్లమాలిన పరీక్ష లిచ్చాట్టి: కాని, మేస్టరీపనే చేస్తున్నాట్ట: నే నన్నానుకూడా - ఇంత వట్టి నామాలు పెట్టడమూ ఈ ప్రసాదం కోసమేనా అని. అయితే లక్ష్మి - పురిటికీ కాక, వందక్కూ కాక, ఎందుకొచ్చినట్టు పుట్టింటికి:

లక్ష్మి

మా తమ్ముడు నారాయణ పెళ్ళని వచ్చాను - రేపు పంచమి నాడు.

సుబ్బమ్మ

ఏమి చేమిటీ: స్సేం రామస్వామన్నయ్యా. చెప్పేవే కాస్త వవ్వన్నాలవీ: మేనరికమేనా:

రామయ్య

ఆ:

సుబ్బమ్మ

అమకున్నా: చాలా వంతోషం. చిలకలాంటి పిల్లి: బొనా: ఏం నారాయణా: నీ పెళ్ళికి పాటలు పాడొద్దూ నేమ: [అందరూ నవ్వుకొంటారు] పెళ్ళినుంచి వచ్చాక ఇక్కడ వేడుకలు పెట్టించు. అన్నయ్యా: నే వెళ్లొస్తా: [కదుతుంది]

రామయ్య

ఇక మనం పిలాపులు పెట్టుకో వక్కరలేదు. పెళ్ళికార్డులూ

అచ్చువేయ వక్కరలేదు. మరో గంటలో గ్రామమంతా తెలుస్తుంది. మంచినీళ్ళబావి దగ్గరకే వెడుతుంది కూడా సరాసరి.

* * *

[మంచినీళ్ళబావి దగ్గర...నీళ్లు తోడే చప్పుడు - బిట్ట లంతికే చప్పుడు - మొదలైనవి. పాట - సంభాషణలో-ప్రశ్నోత్త రాలు]

"సూరమ్మా పేరమ్మా చూశారమ్మా?
బొరా! పెళ్లంట మన నారిగాడికీ!"
"ఆఁ! నారిగాడికా?"
"ఊఁ! నారిగాడికే!"
"ఏ ఊరో?"
"గుంటూరు!"
"ఎవరమ్మా పిల్లా?"
"కోదండం కూతురే - గోవిందమ్మా!"
"మేనరికంచే?"
"అవ్వా! మెల్లకన్ను కాదుచే?"
"మెల్లకంటి కైదెకరాల్
పల్లపు చేనుకి చెల్లా!"

"కట్నాలూ కానుకలూ
కావలి పొచ్చాయా ?
కోలెడంత చదువు చదివి
పొయ్యే కాలమా ?"

"మొగుడి కన్న పెళ్లామే
మూరెడు పొడుగు.
కావలిస్తే ఆ సంగతి
కాంతా వ్నడుగు ?"

గోవిందమ్మ

ఏం విద్దూరా లర్రా ? మెల్లిక న్నేమిటి దానికి ? నే వెరగ
నేమిటి పిల్లవి ? దారెడేసి కళ్లూ -

పేరమ్మ

మూరెడేసి వళ్ళూ ? ఊఁ ? [బట్ట ఉతుకుతూన్న చప్పుడు]

గోవిందమ్మ

ఇదిగో ఇల్లాగే మరి కాస్తపేపటికి దానికి పొట్టికాళ్ళూ లొట్ట
ముక్కూ కూడా అంటగడతారు.

పేరమ్మ

నేనేం అవలే దమ్మోయ్ ? అలా కోపంతో నా మీద పీళ్లూ
య్యకు. వాకేం మధ్యవ ? దానికి దొప్ప చెవు లయితే నాకేం - దోవె
కడు పయితే వాకేం ? నా అందానికి నే నొకరి వనడం కూడానా ?

గోవిందమ్మ

మనసులో ఉన్న మన కోరికనుబట్టి మాటలాతూడా వచ్చే ప్తాయి. కాస్త వచ్చగా ఉంది రామస్వామి వంసారం. కొడుకులూ కోడళ్ళూ కూతుళ్ళూ రత్నమాణిక్యాలు.

పేరమ్మ

వాకేం కోరికమ్మోయ్ ఆ పిల్లకి మెల్లికన్ను కావాలని: అంతగా కోరికే ఉంచే, పోయిన మొగుడే రావాలని కోరుకొందుమ.

గోవిందమ్మ

కోరుకునే దల్లా జరుగుతుందా:

నుబ్బమ్మ

పిపీమాత్రారో పీమరాణీయో కావాలని కోరుకుంచే జరుగు తుందా:

పేరమ్మ

ఊరుకోంది మీరందరూ: కాలాయిగాడికి పోలాయిగాడు శోదన్నట్లు: [వెళ్ళిపోతుంది]

గోవిందమ్మ

ఇంతకూ గడియకో గడియకో పెళ్ళివారు వచ్చేస్తారుగా - గృహప్రవేశానికి: పెళ్ళికూతురు నందరూ చూడొచ్చు....ఆరుగో - పెళ్ళివారు - రానే వొస్తున్నారు.

* * *

[బళ్ళ గంటలు చప్పుడూ, పల్లకీ పాట]

మొయ్యర అమ్మోర్ని మొయ్ :
మెల్లగ - ఆ - మెల్లగ :
మేనాపల్లకి మొయ్యర :

పాటవింటూ ఊగెరా
ఆ పైర గాలికి పువ్వులా :
దాటుకుంటూ సాగెరా
ఆ యేటి నురగల పిట్టలా :

ఆ పైరగాలికి పువ్వులా
ఆ యేటి నురగల పిట్టలా : ....మొయ్యర :

జారెరా ఒయ్యారి కలలూ -
దోర పెదిమల నవ్వులా
మొయ్యరా : దారాన ముత్యం
మో స్తరు - అమ్మోర్ని మొయ్ :

ఉయ్యాలలా ఒయ్యారముగ
మొయ్యోస్ : పల్లకి మొయ్ :

మన పాటవింటూ కరిగెరా
మంచు తడిసిన చుక్కరా :

ఏటికెరటం అంచుపై దూకేటి నెందర వంకరా :
ఏటిపై నెలవంకరా - గెంతేటి పిల్ల జింకరా :

దిలాసగా మొయ్యండిరా ! కులాసగా మొయ్యండిరా !
పెళ్లికూతురు కళ్లనుంచీ క్రుళ్లిరాలే సుక్కరా !
మొయ్యరా దారాన ముత్యం మోస్తరు-అమ్మోర్ని మొయ్ !
చల్లగా ఆ సాపుగా ఆ-సవ్వారి పాపం మొయ్యరా !
మొయ్యరా అత్తోరి యింటికి-అమ్మోర్ని పల్లకి మొయ్యరా !

* * *

రామయ్య

కాస్తుర్లుగారూ ! వర్షాలు ఎగబట్టేటట్టున్నాయి ఈ యేడు !

కాస్తుర్లు

అలా తీరుకుంటామా ? ఎందు కెగదట్టి విస్తాము ?

కోటయ్య

భేషుగ్గా అన్నారు. తమ రూడుకోగూడదు బాబూ ! కంగడేసు కోవాలి.

నాగరాజు

ఏం ? [నవ్వుతూ] కాస్తుర్లుగారు మబ్బుల్ని పిలిపించి, వాటిని పిండించి, కురిపిస్తారా ఏమిట్రా కోటయ్యా ?

రామయ్య

ఊరుకోరా అబ్బాయి ! పెద్దల్తో అలా మాట్లాడతా వేమిటి ? ఈ ఇంగ్లీషు చదువు లొచ్చాయి కాస్తుర్లుగారూ ! వీళ్ళకి దేవిలోనైనా వమ్మకం అహోరిత్తే బాగుండును.

శృష్టాపి వాటికది

కాత్రి

వాళ్ళా కురిపిస్తున్నారటగా వర్షాలి అమెరికాలో అక్కడా:

నాగరాజు

కురిపిస్తున్నారు గాని. ఉపవాసా లుండీ ఉప్పెండి తినీ కాదు.

కాత్రి

మరేం చేసి:

నాగరాజు

కాత్రప్రకారం గొప్ప ప్రయోగాలి చేసి -

కాత్రి

మేం మన ధర్మంప్రకారం గొప్ప ప్రయోగాలి చేసి. చూసి -

నాగరాజు

మంత్రాలి చదివీ పాటలి పాడీ వానల్ని వెన్నెల్ని రప్పిం చలేం.

కోటయ్య

మరి. పిలిసినప్పు డల్లా యెన్నెల్లూ. కావల్సినప్పుడల్లా వానలూ పిసీమాల్లో రావటంలా: అలా గనకండేం నాగరాజు బాబూ: యెనక ఓపాలి ఇట్టాగే వాన లెగేసినయ్: అప్పు డేం చేశామా: గొంతెమ్మ కోతర పేశాం. పండేల దోసిళ్ళు పల్లించినాం. ఓ: ఆపళంగా - మాసుకోండి - ఓక్కపారి కొండకు పిల్లడి పోయాండి. అంతే:

రామయ్య

ఉండ్రా కోటయ్యా: ఉపన్యాస మివ్వడమంతే పీడికొక్కడా మహా పరదా.

కోటయ్య

పిత్తం.

రామయ్య

కాఫ్రిగారూ, మీరు విరాటపర్వం చదివిస్తున్నారు గదా వానలు కోవం.

కాఫ్రి

అది చాలలే దవ్వమాటి.

నాగరాజు

హమేషా చదవటంవల్ల దాని పవర్ పోయిందా?

కాఫ్రి

పోయినా పోతుంది. ఇహ మనం ఋషహస్రఘటాభిషేకం చేయాలే -

రామయ్య

అలాగే చేయిద్దాం. ఇంతకూ నా నమ్మక మేమిటంటే, మన దుశ్చింతలూ పాపకార్యాలూ పెచ్చుపెరిగిపోతూంటే, ఇలాంటి ఆపత్తులు వస్తూంటాయి. ఆమధ్య టీహారులో భూకంపం వచ్చినప్పుడు మహాత్ముడు ఏమన్నాడు? "అస్పృశ్యత అనే దోషం పాటిస్తున్నాం గనక, అది, భగవంతుని ఆగ్రహసూచనగా వచ్చింది" అన్నారు. కనక, మనం అర్థంలేని ఆచారంగా ఏమి చేసినా లాభం లేదు. నిష్కల్మషంగా మనస్సును ఉంచుకొని, ఆ పరమేశ్వరుణ్ణి పిలిస్తే, ఆయన అనుగ్రహిస్తే, వర్షం కురుస్తుంది - "ఓ దేవుడా" అని విశ్వాసంతో చిన్న పిల్లల్లాగ.

* * *

[కొంత దూరాన్నుంచి పాట వినిపిస్తుంది]

వానదేవుడా ఓ వానదేవుడా!
రాణతోను రావయ్య వానదేవుడా!
రాజులాగ రావయ్య వానదేవుడా!

మిన్నంతా సీ తేరు వానదేవుడా!
మేఘాలు గుర్రాలు వానదేవుడా!

మెరుపులై తె జెండాలు వానదేవుడా!
ఉరుములై తె బాజాలు వానదేవుడా!

దగపుట్టి భూదేవి వగరుస్తు చూస్తుంది!
కడుపులోని పంటలు పైకి తీసి ఇస్తుంది!

డాలిపుట్టి రావయ్య వానదేవుడా!
చల్లన్ని సిరియ్యి వానదేవుడా!

ఏళ్లకీ కాళ్లొచ్చి మళ్లపైకి పాకాలి!
చెరువులకీ వొళ్లొచ్చి వేలపైకి దూకాలి!

[పాట ముగియగానే వాన ఐరిసినట్లూ, మేఘాలు తొలిసినట్లూ చప్పుడు]

ఒక పిల్లవాడు

వానా వానా వెల్లిప్పా! వాకిలి తిరిగే వెల్లిప్పా!

రెండవ పిల్లవాడు

ఈ కాగితంతో పడవచేసి పెట్టు తాతా!

రామయ్య

ఒరేయ్ తడవకురా! నువ్వు పోయి అమ్మమ్మను పిలు. బన్నవన్నకు పూజ చెయ్యాలి....ఒరేయ్ కోటయ్యా! ఈలోగా నాగలి కట్టు! ఇదుగో - ఇలా చూడు! విన్నే! మనమ్మాయిని పిలు - లక్ష్మిని!

సీతమ్మ

ఆ!....లక్ష్మి!

రామయ్య

ఇక్కణ్ణుంచి పిలుస్తా వేం రాగం తీస్తూ! లోపలికి వెళ్లి పార్వతిని కూడా పిలు. పసుపు కుంకం మంగళహారతి - అన్నీ తెచ్చావా! ఒరేయ్ చిన్నబ్బాయా! కొత్త కోడలివి ఘోషాలో ఉంచా వేమిట్రా!

కోటయ్య

పిన్న కోడలు గారూ వొచ్చా రండి!

రామయ్య

ఏరా కోటయ్యా! నువ్వూ కొత్త బట్టలు కటుకున్నావా!

కోటయ్య

[సిగ్గుగా] పిత్తం!

రామయ్య

అరికుంకా ! కోటయ్యా ! షోగ్గా తయారయావురా !

నాగరాజు

వాడి డ్రెస్సూ నడకా అస్సీ మార్చేశాడు నాన్నా ఈమధ్య !

కోటయ్య

మద్దిమ్మక్క గారికొడ పాటలా కూడా నేర్చుకుంటున్నా నండీ !

రామయ్య

ఏదిరావులే ! ఊఁ ! చూస్తారేం ? కొమ్ములకీ, కాళ్లకీ, కాడికీ, మేడికీ కాస్త పసుపు పూసి కుంకం పెట్టండి !

పార్వతి

వదినా ! మీరు మంగళ హారతి పాడండి !

సీతమ్మ

ఊరికే పాడ్డం కాదు. ఆడపడుచుకి మంగళహారతి వస్లోం వస్తుంది.

రామయ్య

ఆ ! అలాగే ! దానికేం !

[కోడళ్లూ కూతురూ పాడతారు]

ఏరువా కమ్మకీ ఏమి కావాలి ?
ఎర్రనెర్రని పూలమాల కావాలి !

ఏరువా కమ్మకీ ఏమి కావాలి ?
ఎరుపు తెలుపుల మబ్బు పెంద కావాలి!
కాపు కర్రుచ్చుకుని గట్టు నిలవాలి!
కొడుకు మేడుచ్చుకొని కొండ్ర దున్నాలి!
బసవన్న తల ఊచి పాటు చెయ్యాలి!
పాలేరు పండించి పండుకోవాలి!

ఏరువా కమ్మనూ ఏమి కోరాలి ?
గరినెలందూ కొత్త సిరులు నిండాలి!
కొట్లలోపల కొత్త కొలుచు నిండాలి!
నట్టింట మహలక్ష్మి నట్టు వాడాలి!
పాడిపంటలు కోరి పరవసించాలి!

రామయ్య

కోటయ్యా! కొబ్బరికాయ కొట్టి మొక్కుకో!

[కొబ్బరికాయ కొట్టిన చప్పుడు]

కోటయ్య

తండ్రీ బసవన్నా! పీదే సలవ!

రామయ్య

ఒరేయ్ చిన్నబ్బాయి! కొత్త గిత్తల్ని నువ్వు తోలకు. కోటయ్య తోల్తాడు. వాడి కలవాటు. జాగ్రత్త! నీకు తొందర! కర్రు ఎడ్ల కాళ్లల్లో దిగేశావు సుమా!

సీతమ్మ

మీరుకూడా అందాకా వెళ్లిరండి: ఓ కొత్తకోడలా: ము వ్వె దురుగా రా:

• • •

"గున్నాసారి గున్నమ్మ:
ఓ గున్నసారీ గున్నమ్మా:
ఊపుపు లూడ్చేకాడా నీకూ
ఓడినిండా పసు పెందుకే: గున్నాసారి గున్నమ్మా:"

"గొప్పు తవ్వే కాడ నీకు
కొత్త పంచె లెందుకురో: కోరమీసం కోటియ్యా:"

"బిందలో నిలిసే కాడ నీకు
సందా లందెలు ఎందుకే: గున్నాసారి గున్నమ్మా:"

"చేలూ దున్నే కాడ నీకు
వాలూ గోసీ లెందుకురో: కోరమీసం కోటియ్యా:"

"కలుపు తీసే కాడా నీకు
కంటికి కాటికి ఎందుకే: గున్నాసారి గున్నమ్మా:"

"కత్తువబట్టే కాడ నీకు
కాశీకోక లెందుకురో: కోరమీసం కోటియ్యా:"

"మద్దేన్నం మరి దప్పికేస్తే
సల్దీ గెంజీ తాగేవో: గున్నాసారి గున్నమ్మా:"

"కొండెక్కేనూ సూరీడూ
ఎండెక్కేనూ కోటయ్యో! కోరమీసం కోటయ్యో!"

నారాయణ

ఏయ్ కోటయ్యా! నువ్వు పని చూసుకుని ఇంటికిరా - మే వెళ్లొస్తా. ఇవాళ ఇంట్లో పూజలూ అవీ ఉన్నాయి.

కోటయ్య

[నవ్వుతూ]! ఆదంగులకి కాదు బాబూ ఇయ్యాళ పూజలు! ఎల్లండి. మరి. ఎల్లేలోగా పొటిగరాపు తియ్యరూ నాకు! ఈతోపు కాడ తీస్తా నన్నారుగా!

నారాయణ

అలాగే! రేపు తీస్తా.

కోటయ్య

ఇయ్యాళ కొత్తపంచెలూ అయీ కట్టి. నేనూ గైరమ్మా ఇట్లా విలబడతాం.

గైరమ్మ

వాకొద్దు కోటయ్యా! ఓ పుగాకు పాయి ఇలా పడెయ్యా.

కోటయ్య

పుగా కిత్తే ఏమిత్తావ్!

గైరమ్మ

ఛీ ఛీ బిమ్మడ! ....కొత్త పెళ్లికూతురుగారు ఇక్కడే ఉన్నారు కామోసు!

కోటయ్య

మరి పనొగ్గేసి సినబాబుగారు ఇంటికి పరుగెత్తే దెందు కంటావ్ ? అందుకే ! వరసాలకే !

* * *

[లోగిలనుంచి స్త్రీలు పాడే క్షీరణ శుక్రవారం - మహాలక్ష్మి మీద పాట]

ఓ దేవి నీ మ్రోల ఒదిగియున్నా మమ్మ !
ఏదేని వరమడుగ ఎంతవారము తల్లి !
పాదాల తల లనే పారిజాతము లుంచి -
మోదాన బాష్పాల ముత్తెసరు లుంచి -
జనని దయారస హృదయ !
జలజవనీ నిలయ !
జయా జయా శుభాశ్రయా !
జయా జయా హరిప్రియా !

నొసట కలకాలమ్మ పసుపు కుంకుమ లుంచి -
నిసువు చిరునగవు దివ్వెల పీట వెలిగించి -
ససిచెడని సంసార మందార ముంచి -
బసచేసి మాయింట మసలేటి మహాలక్ష్మి !

సీతమ్మ

ఏం సుబ్బమ్మొడినా అప్పుడే వచ్చావు ! భోజన మయిందా ?

సుబ్బమ్మ

ఏంభోజనంలే సీతమ్మోదినా ! ఏదుం తిన్నా ఏకాశీ - పందుం తిన్నా పరగడుపే - అన్నట్టుంది నావని.

సీతమ్మ

ఏం ! అలాగంటున్నావు !

సుబ్బమ్మ

ఏముంది ! ప నంచే ఒళ్లు బిద్ధకిస్తుంది ; పాయస మంచే పరుగెత్తుతుంది.

సీతమ్మ

[నవ్వుతూ] నయమే కాదూ !

సుబ్బమ్మ

ఏమిటి విశేషం ! గుమ్మాలకు పసుపూ కుంకాలూ -

సీతమ్మ

శ్రావణమాసం కాదూ మరి ! శుక్రవారం నోములూ అవీ -

సుబ్బమ్మ

అవును. లోపల మహలక్ష్మీద ఎవరో పాట పాడుతూంచే వినిపించింది ; ఇలా వచ్చాను. ఎవరమ్మా పాడేది !

సీతమ్మ

మా అమ్మాయీ చిన్నకోడలూ !

సుబ్బమ్మ

అయ్యో నీయాల్లా బంగారం గామా: కొత్త పెళ్లికూతుర్ని తీసుకెళ్లలేదమ్మా పుట్టింటికి వాళ్లు:

సీతమ్మ

వాళ్లొచ్చారు చంద్రాన్ని పంపమని. మేమే పంపం అన్నాం. అమ్మాయికూడా ఇక్కడుంది కాదూ:

సుబ్బమ్మ

అవునమరీ. ఇద్దరు కోడళ్లూ కూతురూ కలిసి పూజ చేసుకుంటే, కలకల్లాడుతూ, ముగ్గురమ్మల్లాగ....వాళ్లందరూ ఏరి:

సీతమ్మ

లోపల పనులు చేసుకుంటున్నారు.

మబ్బమ్మ

చిన్నకోడలూనా:

సీతమ్మ

ఆ:

మబ్బమ్మ

అప్పుడే పనులు చేయాస్తున్నావూ: అవునమరీ: చేయించాలి. "దంచక్క కలగవే ధాన్యరాశుల్లా - వంచక్క వంగరే వనిత కోడళ్లు" అని ఊరికే అన్నారా:

సీతమ్మ

అదక్కండానే అన్నిపనులకీ అడ్డుపడుతుంది చంద్రం. నేనే వద్దంటున్నాను.

సుబ్బమ్మ

అయినా పట్నవాసపు పిల్ల. చదువుకుంది కూడా. కొంచెం మకుమారి మరి.

సీతమ్మ

ఆదేం లేదు పాపం। ఇంకా మన వారాయణే ఎప్పుడూ పదలకుండా తనతో కూచో మంటాడు.

సుబ్బమ్మ

అలా చేయగూడదు వాడు. "ముద్దుచేసిన కుక్క- మూతి కరిచే. వనువు చేసిన అది చంక నెక్కే-" అని. నువ్వోరగని దేముంది।

సీతమ్మ

[నవ్వుతూ] నువ్వోరగని దేముంది। మరి నీ చిన్నప్పటి ముచ్చట్లు మరిచి పోతే తప్ప. కుర్రాళ్లూ - కొత్త కాపరం అలా అనిపిస్తుంది. అస్తమానం పాడమంటాడు పెళ్లాన్ని. చాలా బాగా పాడుతుంది లే।

సుబ్బమ్మ

అయ్యో వీయబ్బ బంగారం గానూ। చెప్పావు కావూ।

సీతమ్మ

మొన్న పెళ్లినాటికి వాళ్లన్నయ్య ఓ పాట వ్రాశాడ్డ। ఎంత బాగా పాడిం దనుకున్నావు।

సుబ్బమ్మ

పిలమ్మా చంద్రమ్మని। నేనే పిలుస్తా।....ఓ చిలకమ్మోయ్। రామచిలకా। విన్నేనమ్మా చంద్రమ్మా। ఏమిటి - రా। ఇలారా।

మువ్వ్రేవన్నెల వినవకర్రవు. చదువుల సరస్వతివి. పాటల వీణవు కూడా నట:

చంద్రం

నాకేం రాదండి సుబ్బమ్మగారూ:

సుబ్బమ్మ

ఇదేమిటి - బొడ్డుకోసి పేరెట్టావు: నా మొహానికి గార్లు ఏమీ వద్దు. ఎంచక్కా 'సుబ్బమ్మ పిన్ని' అను. ఏదీ ఆపాట: అదేమిటి - మీ అత్తగారు చెప్పింది:

సీతమ్మ

నాకేపి చూస్తా వేమిటి చంద్రం: పాడు - మీ అన్నయ్య వ్రాపిన పాట.

చంద్రం

నామీద కా దది: తుంగభద్రమీద. సరదాకి పాడించాడు అన్నయ్య:

సీతమ్మ

ఏదో కానీ:

చంద్రం

వినవమ్మా చెల్లెలా:
గుణభద్రా: తుంగభద్ర:
వినవా నా చెల్లెలా:
గంగా యమునల తోడు -
గౌతమికే సైదోడు -

తుంగభద్ర విలుచు నాడు
బంగారపు వీడు !
వినవమ్మా చెల్లెలా !
గాలులా భయ్యాల లూగు
వేళలు చనె నమ్మా !
బాలవై సయ్యాట లాడు
ప్రాయ మేగె నమ్మా !
పోయిన జీవనం మళ్లీ
పొందవు సుమ్మీ చెల్లీ !
ఈయిల పండించుటయే
నీ ధర్మము తల్లీ !
వినవమ్మా చెల్లెలా !
గుణభద్రా ! తుంగభద్ర !

పొంగదు ఉప్పొంగదు కడు
పుణ్యశీల దయాలోల !
రంగ దాంధ్ర కర్ణాట ధ
రాంగన ముత్యాల మాల !

నుబ్బమ్మ

హమ్మ నా తల్లీ ! ఎంచక్కా పాడావు. ఇంక నా నో రడి పోయాంది. పాడితే వొచ్చే యిహ యీ వూళ్లో !

సీతమ్మ

పీ పాట కేం: అలా గంటావు గాని....మళ్లీ రా వొదినా:

సుబ్బమ్మ

తప్పకుండా వస్తాను. ఆ పాటదా నేర్చుకోవాలి.

• • •

ఒక మనమడు

తాతయ్యా: అప్పుడు చేశారు ఉంద్రాళ్లూ అవీ ఈ దసరా వండక్కి చెయ్యరేం:

రామయ్య

ఉహూఁ: అవి విష్ణ్వోళ్యరుకి ఇష్టం.

మనమడు

మన కిష్టమైతే:

రామయ్య

చేసుకోవచ్చు.

మనమడు

తాతయ్యా: అప్పుడు పూజ చేయించారు - ఆ ముసలాయన: ఆయనది విజం కడుపేనా:

రామయ్య

[నవ్వుతూ] అ:

కోటయ్య

చిన్నమనమడుగోరు పూజ్జేస్తున్నప్పుకు మద్ది మద్ది ఆకామయ్య గోరి పొట్టమీద ఓ పువ్వు వేపేవాట్ట సరదాకి. ఆ పొట్టమీదే యేలెట్టి

పొడవడం కూడా. పూజ అత్తమావం ఆయన కళ్లు దానిమీదే ఉన్నాయా. ఈపాలి ఆయన బొడ్లో యే లెవత నన్నారు నాతో. వొద్దు బాబూ: దాన్లో తేలుం డన్నాను.

రామయ్య

ఏదిశావులే వాగుడు: నేర్పి పెడుతున్నావా ఇల్లాంటివి పిల్లలకి: ఏదిరా శాతయ్యా దసరా పాట:

మనమడు

బట్ట లవస్నీ వేసుకొని, బాజాలు పట్టుకోండే పా పెల్లా వస్తుంది:

రామయ్య

పర్వాలేదులే: పాడండ్రా: అందాకా ఉత్తబోపి పెట్టుకొని. ఒరే కోటయ్యా: ఆమూల ఉన్న బాజా లియ్యా:

మనుమలు

పిల్లవాళ్లకు పెట్టు పప్పు బెల్లాలు:
అయ్యవారికి చాలు అయిదు వరహాలు:

రామయ్య

భేష భేష: పుస్తకాలకి పూజలూ అవీ చేశారా బాగా:

మనమడు

పూజ చేస్తే చదువక్కర లేదా శాతయ్యా:

రామయ్య

ఆరి కుంకా ! చదవొల్రా !

మనమడు

తాతయ్యా ! వెన్నెల పువ్వొత్తి ఆడుకుందామా ? నువ్వు వస్తావా ?

రామయ్య

అమ్మో ! నే నాడలేనురా ! ఇటూ అటూ తిరగలేను. కాతను కానూ ? నా క్కనపడదు కూడా.

మనమడు

నీ కళ్లజోడు నేను పెట్టుకు చూశా. ఏం కనపడదు. అది తీసెయ్య గూడదూ హాయిగా ?

రామయ్య

[నవ్వుతూ] వద్దురా ! మీ రాడుకోండి !

మనమడు

అరుగో ! అమ్మా చిన్నత్తయ్యా !

లక్ష్మి

అదేమిట్రా ఆ టోపీలూ మీరూ ? పెద్ద ఉద్యోగస్థుల్లాగ.

మనమడు

పాట పాడ్డానికి పెట్టుకున్నాం. అమ్మా ! నువ్వూ చిన్నత్తయ్యా వెన్నెల పువ్వొత్తి పాట పాడరూ ? మేం ఆడుకుంటాం.

లక్ష్మి

ఆలాగే కానీ:

[పాట పాడతారు]

వెన్నెలా, వెన్నెలా, వెన్నెలో - ఓ
వెన్నెల్ల పూవత్తి వెన్నెలో: - ఓ
రెల్లి పూలా వత్తి వెన్నెలో - ఓ
మల్లెపూలా వత్తి వెన్నెలో - ఓ

మల్లెల్లో కనబడదు వెన్నెలా - ఆ
తెల్లని పూవత్తి వెన్నెలా:
మొల్లల్లో కనబడదు వెన్నెలా - ఆ
తెల్లన్ని పూవత్తి వెన్నెలా - ఆ

పాలకడలీ మరిగి వెన్నెలో - ఓ
నేలంత నురుగుల్లె వెన్నెల్లో:
కైలాసమూ కరిగి వెన్నెలో - ఓ
బైలంత ధూళుల్లై వెన్నెలో - ఓ

ఎవరు విసిరేరమ్మ వెన్నెలా?
పాల, నురుగుల్లో కనబడదు వెన్నెలా: ఆ:
ఎవరు విసిరేరమ్మ వెన్నెలా?
వెంది, ధూళుల్లో కనబడదు వెన్నెలా: ఆ:

రామయ్య

బావుందర్రా: మీ రాడుకోండీ: కోటయ్యా: ఓపారి కర్రి లాతే: నేనూ రావిచెట్టుకాడి కెళ్లొస్తా. రామశాస్త్రిగారు పురాణం

చెపుతున్నారు. కోటయ్యా! నువ్వు ముందు పరుగెత్తి కెళ్లి రంగయ్యని సిద్ధంగా ఉండమను.

మనమడు

తాతయ్యా! కోటయ్య రంగయ్యమీద రెండుపాటలు చెప్పాడు.

రామయ్య

ఏమిట్రోయ్ అవి! పాడు త్వరగా!

మనమడు

రంగయ్య రంగయ్య!
నీ ఒళ్లు పెద్ద దుంగయ్య!
నీ జపం చూస్తే కొంగయ్య!
నీ కాళ్కింద గొయ్యయ్య!

రామయ్య

ఆరి గాడిదలూ!

మనమడు

రామశాస్త్రి భారతం పురాణం చెప్తుంటే
రావిచెట్టు ఊకొట్టు; రంగయ్య గురుపెట్టు!

[అందరూ నవ్వుతారు]

రామయ్య

ఆరి! కోటయ్యగాడిని తన్నాలి. ఇలాంటి పాటలు చెపుతున్నాడా! నే వెళ్లొస్తా! లోపలికి పిల్లల్ని తీసికెళ్లు అమ్మాయ్!

[నడిచి వెళుతున్నట్టు చెప్పులు చప్పుడూ, కర్రచప్పుడూ]

• • •

[దూరాన్నుంచి పురాణం వినబడుతూంటుంది]

రామశాస్త్రి

అప్పుడు, ఆ కార్తీకమాసంలో, ఆ క్షీరాబ్ధిలో, ఆ శేషతల్పం మీద నుంచి సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువులు యోగనిద్రనుండి మేల్కొన్నారు. అప్పుడు ఏం జరిగిం దయ్యా: మొదట కాస్త ఆ నీలమేఘంలాంటి ఒళ్లు విరుచుకున్నారు. ఆ ఒత్తిడికి ఆదిశేషువు వెయ్యి తలలూ రవంత ఊగాయి. తర్వాత ఆవులించారు. అప్పుడు ముక్కోటి దేవతలూ ఇట్లా చిటికలు వేశారు. అప్పుడు కళ్లు తెరిచారా ప్రభువులు. "సుఖంగా నిద్రపోయారా" అని సప్తఋషులూ కుశలప్రశ్న వేశారు. ఆ: అన్నట్టు చిరునవ్వు నవ్వారు ఆ విష్ణుమూర్తి. అప్పుడు లేవడానికని, కుడిచెయ్యి కాస్త శేషువుమీద ఊనే టప్పటికి, ఒక్కసారి ఆ అనంతుడు - అంటే ఆదిశేషువు - కుదించుకుపోయా. పడగలు కాస్త ఒకసారి ముడుచుకున్నాడు. తర్వాత లేచి కూర్చుంటే, ఆస్వామి వీపుమీద పాముకుబుసం ఉల్లిపొరలాగ అంటుకుని ఉంది. ఏదీ - వేంకటశాస్త్రీ చదువు - ఆ పద్యం - కాశీఖండంలోని పద్యం.

ఆభినవోన్మేషజం బైనట్టి తొలిచూపు
కౌస్తుభాలోక రేఖలకు నలగ -
సాంగభంగంబైన యావులింతకు, వేల్పు
లంగుళీ స్ఫోటనం బాచరింప -
సౌఖశాయనికులై సంవర్త భృగ్వాది
మునులు హస్తాంభోజములు మొగుడ్వ -

ధృత చేతనంబులై దివ్యాయుధంబులు
జయ జయ ధ్వనులతో సంస్తుతింప -
కలువరేకులబోలు పెంజిలువరేని
అరిది కుబుసంపుపొరలు మైనంటియుండ -
నిదుర మేల్కాంచి కూర్చుండె ఉదధినడుమ
విష్ణు డఖిలేశ్వరుడు శరద్వేళయందు :

* * *

రామయ్య

ఏం : ఈవేళ ఇల్లు సందడి లేకుండా ఉంది :

సీతమ్మ

ఏముంది : అబ్బాయిలు కుప్పనూర్పుల కెళ్లారు. దక్కాలూ దమ దమ బిళ్లూ అవీ కొనుక్కొందామని కోటయ్యని తీసికొని. మనమలు వెళ్లారు....అరుగో మాటలోనే వస్తున్నారు.

[తాతయ్యా - అమ్మమ్మా - అని పిల్లలు కేకలేస్తూ వస్తారు]

మనమడు

ఇది నీకోసం కొన్నాం తాతా - ఈ రంగు కళ్ళ జోడు....
అమ్మమ్మా : ఇదిగో - ఇది నీకు - ఈ తాడెక్కా బొమ్మ : ....
తీసుకో :

సీతమ్మ

బాగుందిరా : సరిగ్గా మీ తాతయ్య లాగ.

పిల్లలు

కాశయ్య కాడెక్కే టొమ్మోయ్ : [చప్పట్లు కొడతారు]...
కాశయ్య కాడెక్కే టొమ్మోయ్ :

మనమడు

ఈ సంగీతపు పెద్దై అమ్మకి.

రామయ్య

వరేసర్రా : అన్నీ బాగున్నాయి.

సీతమ్మ

తీర్థం బాగుందా :

మనమడు

ఓ : పెద్ద బుట్టబొమ్మ లొచ్చాయి. పెద్ద మామయ్య లాగ ఉన్నాయి. రథం మందర ఆడాయి. కాశీపటం - గారడీ - అన్నీ అన్నీ :

రామయ్య

అబ్బ : చాలురా :

మనమడు

ఒకడు మొహానికి సున్నం పూసుకుని, హాట్ పెట్టుకుని, ఆడాడు.

నారాయణ

వాడు మీ నాన్నలాగ ఉన్నాడు కాదూ :

సీతమ్మ

అలా అనకురా : వాళ్ళ కోపం వస్తుంది. ఏమర్రా : ఆడ

పిల్లలూ మీరూ అందరూ త్వరగా లోంచేసి పడుకోవాలి. పొద్దున్నే లేచి తలంటుకోవాలి. గొబ్బిళ్ళ పూజ చేయాలి....[పిల్లలు ఊఁ ఊఁ అంటారు]....లోవ లేదో అమ్మాయీ చిన్న కోడలూ లా గుంది - ఆ కూవిరాగాలూ అదీ: అమ్మాయే - ఏదో పాడుతూంది. మరదలి మీద:

[పాట - లోపలినుంచి]

చెప్పవే మరదలా చెప్పవే: ఈ చిక్కువిప్పి నీవే నిజం:
తప్పులేదు, నెల దప్పెనో, నీ చెరగు తిరగదేమో బుజం:
కళ్లు ఆపైపు తిప్పకే: ఉఁహూ: కొత్త చూడనీవే మొగం:
మెల్ల మెల్ల చిరునవ్వవే: ఆ పెదవి విరిచినట్లు సగం:
పులుపుపై మనసు పోయెనా? నీతలపు తలపవేమో మది:
అలసపై తే కూచోరాదే? ఆ లేచి లేవనట్లు - ఎది:
ఓప్పుకోను మగపిల్లాడైతే: ఊరుకుందువేమే సరిసరి:
ఎప్పుడెప్పుడని కోడలికోసం ఎదురుచూస్తి నమ్మా మరిమరి:

రామయ్య

దంద్రావికి నెలదప్పిందా యేమిటి: (నవ్వుతూ)

సీతమ్మ

చెపుదా మనుకున్నాను మీతో.

రామయ్య

ఆ భగవంతుడి దయంతా: అల్లుడు కూడా క్షేమంగా వస్తే వంవత్సరాదికి:

సీతమ్మ

రాకేం జేస్తాడూ: అమ్మాయికూడా ఏదో కులాసాగా తిరుగు తూంది గావి. అస్తమానం అతగాడి ధ్యాసే: పరధ్యానం అదీని:

• • •

[గంగిరెద్దు సన్నాయి వాయిద్యం లాంటిది - దూరాన]

సీరుచల్లిన ముంగిట్లో - పన్నీరు చల్లిన వాకిట్లో -
దారిపొడుగునా ముగ్గుల్లు: ముత్యాలు పోసినా ముగ్గుల్లు: ఆ దారిపొడుగునా సొరుగా ముత్యాల ముగ్గులా గొబ్బిళ్లు: ర త్నాల ముగ్గులా గొబ్బిళ్లూ:

నారుపోసిన ముంగిట్లో - గన్నేరు పూచిన వాకిట్లో -
బారుబారులు బంతుల్లు - ఆ చేరులయి చేమంతుల్లు: బం గారురేకుల బంతుల్లో చేమంతుల్లోపల గొబ్బిళ్లు:

సీరుచల్లిన ముంగిట్లో - పన్నీరు చల్లిన వాకిట్లో -
నారుపోసిన ముంగిట్లో - గన్నేరు పూచిన వాకిట్లో -
జారు జడలా కన్నెల్లూ - ఓయ్యారి నడలా కన్నెల్లూ - ఓ య్యారి నడలా జారుజడలా కన్నె లుంచినా గొబ్బిళ్లూ:

లక్ష్మి

లేచేరర్రా పిల్లలూ:

పిల్లలు

ఆఁ:

పార్వతి

గంగిరెద్దు,వాళ్ళని చూశారా:

పిల్లలు

ఓ ।

లచ్మి

బంతిపూలు పెట్టారా ; ప్రదక్షిణం చేశారా ;

పిల్లలు

ఓ। పక్కింటికి పాములా దొచ్చాడు. వాడికోపం చూస్తున్నాం.
అడుగో వస్తున్నాడు....అమ్మ బాబోయ్। ఆరు గెక్కి విలబడదాం.

[పాట వాద్యం దగ్గరగా వస్తుంది ...తరవాత పాట]

ఏ పుట్టా దాగేవు ; ఎంత పిలిచినా రావు -
నాగన్నా ; ఓ నాగన్నా ;
ఈ బుట్ట నీ కోసం అల్లే నన్నా ;
ఈ తేనె ఈ పాలు నీకే నన్నా ;

కనుమూసే ఉడతల్ని పనిబట్టి కాపాడే
గన్నేరు పొదకాడే ఉన్నావా నాగన్నా ;

వెండి తీగలాగ, వెన్నెల రేకలాగ
వెలగపూ వాకలా రావన్నా ఓ నాగన్నా ;

సీతమ్మ

వాడి కేదన్నా. దట్సీ బియ్యమో ఇచ్చి పంపండర్రా ;

పిల్లలు

నే విస్తా....నే విస్తా....

లక్ష్మి

ఇద్దరూ ఇవ్వండి ; .... సుబ్బమ్మత్త ఈ పాట వింటే బాగుండును.

సీతమ్మ

సుబ్బమ్మకి రానిపాటలు లేవు. నూర్పుల పాటలు. దంపుళ్ళ పాటలకూడా వస్తాయి. ఈ పెద్దవండుగలో సుబ్బమ్మకి గిరాకీ ఎక్కువ. ఇంటింటికీ వెళ్ళి. పాటలు పాడుతూ, తిరుగుతూ ఉంటుంది.

[లోపలనుంచి దంపుళ్ళ పాట వినబడుతుంది]

ఓ ఎలకా ! చిట్టెలకా !
ఊరికే చూస్తా వెందుకు ?
ఉలికులికి పడతా వెందుకు ?

వరిగింజకోసం మావాడు -
వరిచేను కెళ్లాడు మావాడు ;
వలలోను సిక్కాడొ - వడివెలకు దక్కాడొ -
మావాడు రాలేదు ;

ఓ లేడి ! ఓ లేడి !
ఊరికే చూస్తా వెందుకు ?
ఉరకల్లు వేస్తా వెందుకు ?

ఏటి ఒడ్డుకే మావాడు -
సీటికై వెళ్లాడు మావాడు ;

వేటకా దొచ్చాదొ - ఈపైన విసిరాదొ -
మావాడు రాలేదు!

ఓ పెళ్లికూతుర!
ఊరక చూస్తా వెందుకు?
ఉసురుస్సు రంటా వెందుకు?

ఊరేదొ పెళ్లాడు నామగడు -
దూరాన ఉన్నాడు నామగడు!
గోరింకనె చూశాదొ - నెలవంకనె చూశాదొ -
మావాడు రాలేదు!

సుబ్బమ్మ

ఏం పేరమ్మా! ఇంట్లో ఎవరూ లేరూ? ఏమిటి దంపుళ్లూ ఇవీ?

పేరమ్మ

కొత్త దాన్నెం వచ్చి కొట్లు! నిండిపోయాయా. అల్లాడుగా రొత్తున్నారు. పిన్న కోడలుగారికి వేవిళ్ళు. సంవత్సరాది పండు గొస్తుంది. మరి. దంపుళ్ళూ యిసురుళ్ళూ లేకపోతే యెట్టా?

[సుబ్బమ్మ తోపలికి వెళుతూ]

ఊరేదొ వెళ్ళాడు నీ మొగుడూ!
దూరాన ఉన్నాడు నీ మొగుడూ!

[ఆలా పాడు తూన్నట్టు అంటూ వెడుతుంది]

సుబ్బమ్మ

ఏం లక్ష్మీ, మీ ఆయన వస్తున్నాడని కాదూ?

లక్ష్మి

అవును సుబ్బమ్మత్తా, ఈవేళో రేపో రావాలి. టెలిగ్రాం కోసం చూస్తున్నాం.

సుబ్బమ్మ

తండ్రికోసం పిల్ల లేం బెంగ పెట్టుకున్నారో గాని. నువ్వు మాత్రం సగం చిక్కిపోయావు. వస్తున్నాడుగా, మళ్ళీ వర్షాకాలం వచ్చేసరికి, నువ్వుకూడా పీ కొత్తమరదల్లా ఉంటావు - వర్షాకాలంలో గోదావరిలా - విండుగా!

లక్ష్మి

చాల్లెండి, నాకు పీ ల్లిద్దరూ -

సీతమ్మ

లక్ష్మీ, అల్లుడొస్తున్నాడ్డి, టెలిగ్రాం వచ్చింది.

[అందరూ బైటికి వస్తారు - "ఎప్పుడు", "ఏ రైలునీడ" అంటూ]

కోటయ్య

ఇప్పుడే నమ్మా, నే పవారిదండీ తీసుకెడుతున్నా రైలుకి.

పిల్లలు

మేమూ వస్తాం. చిన్నమామయ్యా, మవ్వా రా!

లక్ష్మి

ఆదేమిట్రా ; ఆ పుట్టబట్టలూ మీరూ ; ఆ కొత్తబట్టలు మేము కోండి ; కాతయ్య కుట్టించినవి.

[పిల్లలు పద్దు పద్దు అని దూరంగా పాపిపోతారు]

నుబ్బమ్మ

అల్లుడుగా రొచ్చిందాకా నేనూ ఉండి చూసిపోతా. పీనుగుంటి వచ్చాక ఎలా ఉంటాడో ;

లక్ష్మి

లోవలికి రా నుబ్బమ్మత్తా ; పిల్లి ఏడుస్తోంది. ఇక్కడ కూచుందాం.

నుబ్బమ్మ

అవును. మొగుడొచ్చేవరికి కోపంగా చెక్కుగా ఉండాలి. చాలా రోజు లయింది కాదూ ;

లక్ష్మి

ఇప్పుడే వడుకో బెట్టాను చంటిదాన్ని. అప్పుడే లేచింది. చూడత్తా దానివేషం ; ఎప్పుడూ పక్కవే పాడుతూ కూచోవాలి - వాళ్ళ నాన్న పోలిక ;

నవ్వంటే కాబిల్లి - పువ్వంటే మల్లి ;
నవ్వేటి పువ్వంటే నాచిట్టి తల్లి ;
దొంగా కళ్లల్లో తొగల రేకుల్లో
తుమ్మెదలు మెదలు మళ్లీ మళ్లీ ;

చిలిపి కళ్లమీద చెక్కిళ్లమీద
ముంజేతి కాటుకలు ఎవరు పూసేరో!
మళీ మళ్లీ మళ్లీ నా చిట్టి తల్లీ!

కాకమ్మ మేకమ్మ కథ చెప్పినాను....ఊకొట్టి తాను!
రాకాసి దోబూచి రాకండా చూసి, జో కొట్టినాను!
ఆవంత ఆలాగు అరిగొచ్చే సరికి
దొంగకళ్లల్లోను తుమ్మెదలు మెదలు!
మళీ మళ్లీ మళ్లీ నా చిట్టి తల్లీ!

పువులూ కాయలు అల్లి, చిలకల్లు అల్లి,
సవరించి పానుపున ఆ పాలవెల్లి,
వాళ్లమ్మ ఆలాగు వెళ్లొచ్చేసరికి
కళ్లు చెక్కిళ్లు కాటుకలు పాకె!
మళ్లీ మళ్లీ మళ్లీ నా చిట్టి తల్లీ!

మీ అన్న కళ్లేమొ నీలాలపైని!
నీ దొంగ కళ్లేమొ దూలాలపైని!
నీ నాన్న కళ్లేమొ బాలల్లపైని!
మళ్లీ మళ్లీ మళ్లీ నా చిట్టి తల్లీ!

[బండి ఆగిన చప్పుడు, పిల్లలు లోపలికొచ్చి - "కాళ్లు చ్చాడు - మామయ్యొచ్చాడు" అన్న కేకలు]

రామయ్య

పామాను దింపరా కోటయ్యా!....ఏమోయ్! బాగున్నావా? కులాసాగా ఉన్నావా?

వేంకటేశ్వరరావు

అ! విషేపంలా....ఏం అత్తగారూ! అందరూ బాగున్నారా?

సీతమ్మ

ఉందవోయ్! దిష్టి తియ్యనీ!

వేంకటేశ్వరరావు

అ! నా కెందు కండీ!

సీతమ్మ

ఇదిగో - మీ చిన్నబావ వెళ్ళాం....ఓరే! మీ రిద్దరూ బావకి దణ్ణం పెట్టండి!

వేంకటెశ్వరరావు

దణ్ణం పెడితే, నా కేమనాలో తెలీదండీ అత్తగారూ! త్వర లోనే మా అబ్బాయిగాడికోసం ఒక అడపిల్లని!కనమన్నా?

పిల్లవాడు

నాన్నా! నీ కోసం దసరాబాణం, నక్కిబోపి, దబదబ బండీ, అన్నీ కొనుండా.

వేంకటేశ్వరరావు

అవి నా కెందుకురా! మీ పినమామయ్యకు ఇయ్యి. లంచానికి పిల్లి విస్తాడు....ఆ! లష్మీదీ!

సీతమ్మ

అలిగి కూచుంది లోపల.

వేంకటేశ్వరరావు

ఓ! నేనే వెడతాను లోపలికి....[కడుతూ]....హలో! గుడ్ మార్నింగ్ సుబ్బమ్మగారూ!

సుబ్బమ్మ

అదేమిటోయ్! నేను సీమ దొరసాని ననుకున్నావా! మ వ్వాచ్చేసరికి మీ ఆవిడ ఏం పాట పాడుతూందో తెలుసా! "వీ దొంగ కళ్ళేమో వీలాలపైని - మీ వాన్న కళ్ళేమో బాలికలపైని" అవీ.

[అందరూ నవ్వుకొంటారు]

వేంకటేశ్వరరావు

అన్నివ్వండి - ఇష్టమొచ్చిన మాటలా! స్థానబలం మరీ! [అందరూ నవ్వుకొంటారు]....ఓ! ఏమిటీ సున్నాలూ తోరణాలూను! నే నొచ్చాననా! ఈ వేళ వంవత్సరాది కాదూ! సరిగ్గా వచ్చాను. అబ్బా! ఇలా మూసుకున్నారేం కిటికీలూ తలుపులూ! తెరవండి! తెరవండి!

తెరవండీ తలుపులు! వీధితలుపులు!
పురాణ మీ దివాణమూ బూజు పట్టకుండా!
వినరమ్మా పిలుపులు! మేలు కొలుపులు!
ప్రశాంత మీ ప్రభాతం పరుగెత్తి పోకుండా!

బూజు దుమ్ము ధూళి మూసెను తిమిరాళి ;
మూసె ఈహవేళి ;

ఊర్చెను పరికొత్త కొత్త వార్త లెవో గాలి ;
తీర్చెను ద్వారముల స్వర్ణతోరణముల హేళి ;
విరాన తెరవరేం
పురాణ మీ దివాణం చెడి బూజుపట్టకుండా ;

అదిగదిగో తల లూపుచు ఎదటి మావి చిగుళ్లు ;
ఎర్ర కోర్కె చిగుళ్లు ;
ఊరక పులకించె నిదే ఓగరువేప ఒళ్లు ;

రగులు వలపు జల్లు ;
మరలిరావు మనయింటికి సీతుకారు దిగుళ్లు ;
చీకటి రాత్రుళ్లు ;

గుమ్మము ముంగిట కోయని కోయిల ఆర్చె ;
కోయిలకన్నా మున్నే గున్నమావి ఊర్చె ;
మావికన్న మున్నె మలయమారుతమ్ము వీచె ;
మలయానిలకన్న మున్నె మల్లెపొదలా లేచె ;

గౌతమి

/

గౌతమి

[గోదావరీ తీరానికే ఒక గ్రామం. ఉదయం కేవు దగ్గర. సాధారణంగా ఏ పల్లెలో నైనా ప్రొద్దుటనే వినబడే ధ్వనులు వినబడతాయి. గోదావరి గలగలలు, కోడి కూత, అంభారవమూ, గంగిరెద్దువాని సన్నాయి వాద్యమూ, పొలంనుంచి దూరాన వచ్చే పొలికేక వంటివీ, నీళ్ళలో బిందెలు ముంచునప్పటి చప్పుడూ, స్నానం చేస్తూ నీటిలో మునుగుచున్నప్పటి ధ్వనీ కూడా వినబడతాయి.]

హరికాత్రి

దేవి! శంభో ర్జటాజూట నివాసిని! శివప్రియే!
లోకరక్షణ కార్యార్థ ముద్భూతాయై నమోస్తుతే
ఏకైనేవ స్వరూపేణ భీమనాథస్య సన్నిధౌ
సదా సన్నిహితా స్యత్ర గోదావరి నమోస్తుతే!

సన్నాని

సాత్తుల్లుగారికి పలీ లేదు. నోరూ నేదు. తెల్లారకుండానే గోడ్లో మువక లేత్తారు.

సుబ్బన్న

ఏంరోయ్ వన్నాసీ! ఆర్ని సూసి మవ్వూ దిగుతున్నా వేంటిరా!

వన్నాని

మనం దిగుతే అదంగుదాకా వొకటే దిగుడు. మరి నెగడం ఉండదు.

వెంకన్నతాత

అది మరీ వయం ఖిరగద్దై పోతావ్ యెదవకానా ; వన్నాసీ... వరవా లేదుతా ఓరేయ్ ; అలాగే మంతరాలు నదువుతూ దిగేవ్.

నుబ్బన్న

యేడిగాడు ; ఆ పీనుక్కి నోరు తిరగొద్దూ ;

హరికాత్రి

ఏంవిరా వన్నాసీ ; అక్కడేనట్రా నువ్వు ముళం కడగడం వుమ్నా. తిమ్మెయ్యడంవున్నా ;

వన్నాసి

త ప్పేనంది బాబయ్యా. త ప్పే నంది.

వెంకన్నతాత

త ప్పంటే సాలదు. దవడలు వాయించుకో ;

[స్త్రీ కంఠాలు పాడుతున్న నీలాటిరేవుపాట దూరంనుంచి స్పష్టాస్పష్టంగా వినబడుతుంది]

వన్నాసి

కామయ్యగారి కోడలు మంచిరంగుగా తయా రయాందే ;

వెంకన్నతాత

అద్గో. కుక్కబుద్ది. నోర్ముయ్ యెదవకానా. యెప్పుడూ నీలాటిరేవుకాడే బైటాయిత్తాడీ పోకిరీ. యెవళ్ళో వప్పగా వొళ్లసుద్ది పేసిందాకా.

[సిలాటికేవు పాట దగ్గరకు వస్తుంది]

ఉరకలు వేసీ పరుగులు తీసీ
చెంగూ చెంగున పొంగుతు వచ్చే గోదారీ:
వంతెనకాడా పంతా లాడక
వంతూ లేసుకు వంకరదారీ పోదారీ:
కడియా లండెలు గాజుల సందడి
కడవల సిళ్లా గలగల గలగల ఒయ్యారీ:
సీటూ నేయకు గోటూ వేయకు
పాటీరేవూ ఏటూ వాలే సింగారీ:

హరికాత్రి

ఏమి టా విసురూ: మీద సీళ్లు వడతాయి.

[ఆడవాళ్ళ నవ్వులు]

ఒక ఆడగొంతు

సూరన్న కాపర్రోయ్:

సూరన్న

ఏఁవి బ్రా ఆదీ. పిన్నా పెద్దా లేకుండా: కాస్తుల్లుగారివి దూసుకో వొద్దూ: కాస్తుల్లుగారూ. దండాలు.

హరికాత్రి

[ఆశీర్వదించును] పుత్రపౌత్రాభి వృద్ధి రస్తు: ధనకనక వస్తు వాహన సమృద్ధి రస్తు: ఏం సూరన్న కాపూ: ఉదయాన్నే రేపు దగ్గర కొచ్చావ్:

సూరన్న

మా అమ్మాయీ, అల్లుడూ రావా లండీ కోటిపల్లి వదవమీద. పెద్దబ్బాయి వెళ్ళాడు తీసుకు రాడానికి.

వెంకమ్మ

ఏం సూరయ్యన్నా: లక్ష్మిందేవి పురిటి కొస్తోందా ఏవిటి:

సూరన్న

మరే వెంకమ్మక్కయ్య గారూ:

హరిశాస్త్రి

సూరన్న కాపు కేం: గోదావరితల్లి చల్లగా చూస్తున్నంత కాలం పాడీ పంటా, సిరీ సంపదా, పిల్లా మేకా—గుప్పాన్నిబట్టే అన్నీనీ.

సూరన్న

అంతా తమ చలవే కాస్తుల్లుగారూ:

[దూరాన్నుంచి వడవపాట దగ్గరగా వస్తూ]

సన్నాని

అది గదిగో వొచ్చేత్తుంది రాదారీ వడవ:

[పడవ పాట]

గోదారీ జోతలో:

పాదాల జోతలో:

మాతల్లీ గోదారీ మూలచ్మీ జోతలో:

పదమటింటి కోనబుట్టి, పల్లాలా అడుగుబెట్టి,
పాపికొండ లోయ గొట్టి, బద్రాద్రి దాపులో,
పట్టీసం సుట్టి బెట్టి, కోనసీమ తోపులో,
పాయపాయ లైనావా : పాడిపంట లిచ్చావా-
పైడిపంట లిచ్చావా : గోదారీ జోతలో....

పాలపిట్ట, గువ్వజంట, పావురాయి కూత లంట :
ఆవలొడ్డున ఈవలొడ్డున తెల్ల రెల్లుపూత లంట :
అద్దరినీ, ఇద్దరినీ పైరునేల కోత లంట :
సూసుకుంట మెచ్చావా, రాసుకుంట వొచ్చావా

॥గోదారీ॥

నరంగుల గొంతుకులు

"ఓరే : దమాను దింపరా"
"గెడెయ్ : గెడెయ్ :"
"దరికి పట్టు దరికి పట్టు :"
"వెక్కా సరిగ్గా యెయ్యరా సరిగ్గా ఎయ్."

సూరన్న

వొచ్చావా అమ్మా : పిల్లాణ్ణి ఇలా గియ్యా.

హరిశాస్త్రి

ముందు ఆల్లుడుగార్ని పలకరించవోయ్ సూరయ్యా కాపూ :

వెంకమ్మ

తరవాత కోపాలూ తాపాలూ వస్తే కొంచెక్కా కూచుంటాడు.
వట్టివాసం ఆల్లుళ్ళకి పట్టింపు లెక్కవ.

అల్లుడు

పాతదిపోయాం. ఇంక మా పట్టింపు లేం చెల్లుతాయా లెండి.

వెంకమ్మ

ఓహోహో! లక్ష్మిందేవి కాబోసు. "మొగుడి చాటువ దాగి ముద్దూలగుమ్మా" (పాటలాగ) రా ఇవతలికి రా!

లక్ష్మిదేవి

రా గున్నారా వెంకమ్మత్తగారూ!

వెంకమ్మ

రా గుండ కేం తల్లీ! మహాలక్ష్మిలాగ మవ్వు కనబడుతుంచే. "వీరంత వెళ్ళిన్న ఇసక వన్నంపు. ఏరు దా టొచ్చింది ఎవ రాడ బడుచు" అని. మహారాణివి నీ కేం తల్లీ! [అందరూ నవ్వులు] "గోదారి కద్దకీ ఇద్దకీ పంట" అన్నట్లు ఈ చంక నో బిడ్డ ఆ చంక వో బిడ్డ మా లక్ష్మిందేవికి.

ఒక ఆడగొంతు

పాటల వెంకమ్మగారి నోటికి తాళం ఉండదు. [అందరూ కవ్వుతారు.]

సూరన్న

సరే లెండి! ఇంక కదలండి.; చూస్తావేంరా సన్నాసీ! పెట్టి బేడా నెత్తి నెత్తుకో. ఊ. నడవం డమ్మా!

... ...

[గంగిరెద్దు వాడి పాట్నాయి]

గంగిరెద్దువాడు

డూడూ డూడూ బసవన్నా.

సూరన్న

ఒరేయ్ వక్కకి తప్పుకో ! అమ్మాయి లోవలికి వెడుతుంది.

గంగిరెద్దువాడు

అమ్మాయి గారూ అల్లుడు గారూ వచ్చారు. ఇయ్యాల బవ వన్న బియ్యంతోనూ బిచ్చంతోనూ పోడండి.

బసవన్నా ! అమ్మాయిగారికి దణ్ణంపెట్టూ.

డూడూ డూడూ

అల్లుడిగారికి దణ్ణంపెట్టూ

డూడూ డూడూ

సూరన్న

అద్వాయ్ ! వీడి కో పేరు బియ్యం. పాతవంచా. చీరా ఇచ్చి వంపించు. ఇదిగో. అమ్మాయీ అల్లుడూ మనమడూ వచ్చారు.

సీతమ్మ

అమ్మా వొచ్చావా. ప్రాణా లన్నీ వీమీదే పెట్టుకున్నాను ఈ త్రంతా. గోదారి పూటుగా వచ్చింది. రావయ్యా అల్లుడుగారూ !

మనవడు

అమ్మ మ్మోయ్, నాన్న నాకూ అమ్మకీ వడవమీద పొటో తీశాడు.

సీతమ్మ

ఆబ్బో అబ్బో ఇలా రావోయ్. నన్నెత్తుకోసి. ఏఁవయ్యా. అత్తమానూ అలాగ పొటోలు తియ్యకూడ దటి. కళ తగ్గిపోతుం దటి. రండి డిష్టి తీసి పారేస్తాను.

అల్లుడు

పరే కానియ్యండి. మీ అమ్మాయికీ మనవడికీ తియ్యండి. బాలా. వాళ్ళకి మిమ్మల్ని చూడడంతోనే ఎక్కడ లేనికళా వొస్తుంది.

నూరన్న

ఒరే అబ్బాయి ! నువ్వు ముందు పొలం వెళ్ళు. కూలీలు కవి పెట్టి కుంటారు.

అబ్బాయి

ఏం బావా. నువ్వూ వస్తావా ఏఁవిటి ?

అల్లుడు

వ వ్వొనిలేద్దూ. వ న్నెందుకు చంపుతావు. ఆ బాడీ బిందలో ?

అబ్బాయి

పొలంలోకి తారురోడ్డు వేయిస్తాలే బావా. నీ కోసం. నే నెడు తున్నాను నాన్నా ! ఒరే నన్నాసీ. నువ్వు ముందు వరుగెయ్.

... [అర చిటికె విరామం] ...

వన్నాసి

ఏయ్ కూలీలా కదలండి. ఇనకా పొత్తున్నాడు. ఏయ్ ఏల్లా! దిక్కుటా సూడకు. కాలు జారి గప్పున వా వొళ్ళో పడగలవ్!

పిల్లి

పాల్లే వయ్యా వన్నాసయ్యా! సిగ్గూ పివడా ఉందొద్దూ!

మరోస్త్రీ

వన్నాసయ్యాకా, మరి సిగ్గేంది!

పిల్లి

వన్నాసి మావా! ఒక పుగాకు పా యిలా పడెయ్యవయ్యా!

వన్నాసి

పొగా కిత్తే వు వ్వే ఎవిత్తావ్!

ఒక మగ కూలి

ఏడిసిన ట్టున్నాయ్ వరపాటా! యెవకా లొత్తున్నాడు ఇవకాసు. వడవం దల్లా, వడవండి.

వన్నాసి

రండి, అదు గెయ్యండి.

[పాటం పాట]

రండి రా రండి కనరండి కమలారా! రైతుజనులారా!

మోతుబరులారా!

వ. దండి వడవండి బూదేవి సల్లనితల్లి
రైతుజనులారా ! మోతుబరులారా !

గోదారి గంగమ్మ గొప్ప ఇల్లాలు
ఆ దేవి సల వుంటె ఆదె మాకు సాలు !

విండు చూలాలల్లె పండి వొరిగే వేలు !
దండిగా రాలు బంగారు ధాన్యాలు
గరిశెల్లు పండగా గాదుల్లు విండ

॥రండి రా రండి॥

పండేటి గరిశల్లు పదివేలు తెచ్చు - పెదకాపు కిచ్చు
మాబాబు కొరిగితే మాకేమి వొచ్చు ? -
మా బతుకు లొచ్చు !

(ఈ అంటే (ఆ అంటే ఉప్పాదకోక - ఉల్లిపొర రైకలు
కూ లంటే నా లంటే కోపతాపాలు - కోర మీసాలు
అయ్యగారికి లేవు వావివరసాలు
రొయ్యకైనా లేవు అయ్య మీసాలు ॥రండి రారండి॥

... [పాట దూరాన కరిగిపోతుంది] ...

హరికాత్రి

మూరన్న కాపూ. మూరన్న కాపూ.

మూరన్న

అయ్యా. కాస్తుల్లగారూ ! రండి లోవలికి రండి !

హరిశాస్త్రి

ఇదిగో అల్లుడుగారికో కూచుని మంతనా లాడుకున్నావూ; రాత్రి పురాణానికి అల్లుణ్ణికూడా పిలవడానికి వచ్చాను. ఏదో మా దోరణికూడా కాస పింటా డని.

అల్లుడు

నా కేం తెలుస్తాయండీ పురాణాలు;

హరిశాస్త్రి

తెలియడాని కేం ఉం దయ్యా. వచ్చి విను. పురాణం చెపితే మీ సినిమాలాగ కళ్ళకి కట్టిన ట్టుండాలి. ఇప్పుడు భీమేశ్వర పురాణం అని - చాలా గొప్ప గ్రంథం- అది కాలక్షేపం చేస్తున్నాం. శ్రీనాథ మహాకవి స్కాందంలోనుంచి ఆంధ్రంలో మహా పసందుగా వ్రాశాడు. అంతా గోదావరీ మాహాత్మ్యమే. కవిత్వంకూడా భద్ర వదంలో గోదావరిలా నడుస్తుంది. తప్పకండా రా నాయనా; అదిగో అమ్మాయి నీకు కాపీ ఫలహారం తెస్తోంది. నే వెడతా.

అల్లుడు

అదేంటి; మరి మన శాస్త్రుల్లుగారికి కూడా తీసుకురా;

హరిశాస్త్రి

హ హ్హా హ్హా; మంచి సరసంగా చెప్పావు. అంతవరకు ఇంకా నేను వదువుకో లేదు నాయనా. అల్లుడు మహా చురుకైనవాడు సూరన్న కాపూ;

కృష్ణాపి వాటికది

లక్ష్మీదేవి

కాస్తుల్లగారు మన పద్మనాభష్ట బ్రాహ్మల్లాగ కాదు. మన పల హారాది తినరు.

సూరన్న

పద్మనాభాలు మరిగి పల్లెటూళ్ళ మర్యాదలు బొత్తిగా మర్చి పోయా రయ్యా మీలాంటివాళ్ళు. షరాణాలంటే మాకేం తెలిత్త య్యంటారు. పొలం వెళ్ళు మంటే బాడీ బిందా అంటారు.

అల్లుడు

అలా చీవాట్లు పెట్టకండి. రాత్రి పురాణానికీ వస్తా. ఇప్పుడు పొలానికీ బయలుదేరుతున్నా. బావ రమ్మన్నాడు కూడా పొద్దున్న.

సూరన్న

పన్నాసి! అల్లుడుగారివి పొలం తీసుకెళ్ళరా!

సన్నాసి

పొటిగరాపు పెట్టికూడా పట్రండి బాబూ!

అల్లుడు

పరే, తెస్తున్నాలే. పదు.

... ...

అబ్బాయి

ఇదుగో బావా, రా పన్నావ్ వొచ్చావే!

అల్లుడు

ఎంతపే పని ఇంట్లో కూచుంటాను?

చిన్నమ్మి

అల్లాడుగో రేంటి బాబయ్యా?

అబ్బాయి

అవునులే - జాం పొద్దుండగానే పనొగ్గేశా రేవిటి? పదండి.

చిన్నమ్మి

ఏటి బాబూ, పొద్దు కూ కొస్తుంచేను.

సన్నాసి

ఇక పొటిగరాపు తియ్యండి బాబయ్యా! ఓలే పిన్నమ్మి. పక్క విలిదే. పిన్నమ్మికి సినిమాల్లో ఎయ్యా లనుంది బాబయ్యా!

చిన్నమ్మి

ఏ పిజి మ్మడ - వచ్చినోడా?

అబ్బాయి

ఇయ్యాల కింక పని ఎగేసినట్టేనా ఏంటి? మ వ్వొచ్చి మా మంచిపని చేశావ్ బాబా?

అల్లుడు

ఉండండి, లేవకు - పీ ఫొటోకూడా తియ్యసి బాబా? ఒక్క నిమిషం. ఆ. కొంచెం నవ్వు. [బ్లర్...ర్...క్లిక్]

అబ్బాయి

రేపు పెందరాళే రండి....రా బావా. పోదాం.

... ...

[తందానో తాన తందనానో అని ఆలాపనం, తప్పెట్లూ కొంద లైనవి వినబడతాయి.]

అల్లుడు

ఏఁవిటది? బుర్ర కథలా ఉందే. ఆ దారినే పోదాం.

అబ్బాయి

మరే. రామ కోవిలకాడ. రా. వెడుతూ కాస్త ఆగి విని పోదాం.

[బుర్ర కథ]

తాన తాన తందానా - తాన తందనాన
ఆంధ్రదేశమున అయ్యలందరూ దాన కర్ణులండీ
ఆంధ్రదేశమున అమ్మలందరూ అన్నపూర్ణ లండీ
అది గది గదిగో తెలుగుతల్లి మనపాలి కల్పవల్లీ
అది గది గదిగో తెలుగుతల్లి అందాల పాలవెల్లి.
దక్షిణదేశపు ధాన్యలక్ష్మి మాతల్లి తెలుగుతల్లీ
అక్షయసంపద కాలవాల మీ అమ్మ తెలుగుతల్లి
ఆ - తెలుగుతల్లి మెడ తారహారమే గౌతమి గోదారి
గోదావరి ఒడిలోన కులికే బిడ కోనసీమ.
ఏడుపాయలా గోదావరికి - వీడు కోనసీమ
పాడిపంటలా పైడిరాసులా - నాడు కోనసీమ

కొబ్బరితోటల దారులూ....నై
పోకతోపుల బారులూ....నై
పచ్చపచ్చనీ పైరులూ....నై
పనసా అరటీ తీరులూ....నై
దేవలోకపూ పూవుతోటలకు ఈడు కోనసీమ
జోడు కోనసీమ.

అది గది గదిగో తెలుగుతల్లి మనపాలి కల్పవల్లి
అది గది గదిగో తెలుగుతల్లి అందాల పాలవెల్లి
దేశదేశాలకూ రాణీరా....నై
కళల కెల్లి రాజధానిరా....నై
తెలుగుభాష దివ్యవాణిరా....నై
తెలుగువాడె అభిమానిరా.

... [క్రమంగా దూరం అవుతుంది] ...

కరణం

సూరన్న కాపూ ! సూరన్న కాపూ !

సూరన్న

ఏవిటి కరణంగారూ ! దయచెయ్యండి. అమ్మాయాపెళ్ళి మా వైభవంగా చేస్తున్నారు.

కరణం

కాపు లందరూ బా గుంటేనే కరణం వైభవం.

సూరన్న

కరణంగారి చల వుంటేనే కాపులు బావుంటారు. అయితే, పెళ్ళిపెద్దలు తమరే దయచేశా రేవిటీలా !

కరణం

పట్నం నుంచి అమ్మాయి లొచ్చారు - ఇప్పుడు భరతనాట్యం వుంది. మీ అల్లు దొచ్చా డని విన్నాను. మరి వ్యయంగా వొచ్చి పిలవకపోతే బా వుంటుందా: మన గ్రామంమీదే అలుగుతాడు.

సూరన్న

ఛా ఛా.బాగా అన్నారు. అరుగో. మాటలోనే వచ్చారు అల్లుడూ అబ్బాయీవి. ఇదుగో నయ్యా. కరణంగా రింట్లో భరత నాట్యం ఉందట. వీన్ను పిలవడానికి స్వయంగా వచ్చారు. ఇలాగే వెళ్ళొద్దాం. పదండి.

అల్లుడు

పరే నండి.

... ...

[భరతనాట్యము]

సుందరా: పురందరా: శచీమానసమందిరా: ఏ
మందురా: మదిలోన వలపులు మరిగి
తొందర లాయెరా:

అందె రవళులు విందువా: నా
అందచందాల్ కందువా: ఓ సుందరా....
మందపవనుడు తరలెరా,
మందాకినీ నది తెరలెరా: మన
నందనోద్యానమ్ములో మందారమధువులు ఉరలెరా: ఏ
మందురా, మదిలోని వలపులు మరిగి
తొందర లాయెరా: ఓ సుందరా....

ఓర చూపులా తరలు నెవ్వనికై ।
దోర పెదవులా విరియు నెవ్వనికై ।
జారు పయ్యెదలోని ఎదలో
ఊరు రాగము లెవనికై ? ఓ సుందరా....

సూరన్న

కానా బా వుంది. అమ్మాయిలా కానా చురు కైనవాళ్ళు.

అల్లుడు

పీ శ్ధర్ని నే నెరుగుదు నండీ. అక్క చెల్లెళ్ళు. సినిమాల్లో వేస్తూంటారు. మధురానగరిలో అనేపాటి చాలా బాగా అభినయస్తారు.

సూరన్న

వెలి విప్పించండి కరణంగారూ।

కరణం

మంచిది.

... [సన్నాయి] ...

సూరన్న

ఇదుగో- చూడు. కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తే. భోజ నాకి లేస్తాం.

అల్లుడు

నా కిప్పు డప్పుడే ఆకలిగా లేదు. మీ అమ్మా యేది ?

సీతమ్మ

అరుబయట పిల్లాడికి అన్నం పెడుతోంది.

[బుగ్వాపాట]

కీలకీల నగవుల కులకుల నెడకల
జిలిబిలి పలుకుల చిరుచిరు సొగసుల
చిన్నారి చిల కేదే పాపా ! పొన్నారి మొల కేదే !
చందమామ కొద్దూ గానీ, పందెమేసి తిందూ గావి
ముందు నీకే విందుగాని ముద్దులయ్యా !
ఇంద ఇంద నీబువ్వ పాపా ! ఎందు కయ్య ఈ రవ్వ !

నీలాల మేడమీద తేలేటి జాబిల్లి
పాల పానుపుపయి పవ్వళించేనే
నిదురకు వే ళాయె పాపా ! కుదురుగ తినవాయె !
చందమామ రావే జాబిల్లి రావే
ఇంద ఇంద ఈ బువ్వ నువ్వే తినిపోవే
పాపకింత వొద్దు లేవే ! పోవే ! రేపు మళ్లి తిరిగి రావే !

అల్లుడు

అబ్బో ! మా ఊళ్ళో ఎప్పుడూ కంఠంవే విప్పేదానివి కావు. చాలా బాగా పాడుతున్నావే. పుట్టిల్లు చూడగానే పుట్టుకొచ్చిందేవిటీ పాట ?

లక్ష్మీదేవి

(ఆ. ఆక్కడ పనులంతోటే తీరిపోతుంది. పాటక్కూడా తీరి కెక్కడ ?

అల్లుడు

పెళ్ళిచూపులు కొచ్చినప్పుడు ఈలాటి పాట పాడలేదే. "లంతో-రర" పాట పాడేవు గాని.

లక్ష్మీదేవి

[నవ్వి] మిమ్మల్ని చూడగానే అది పాడ బుద్ధేసింది.

అల్లుడు

మీ ఇంట్లో ఉన్నా వన్నా ; ఏవిటో బోరుగా మిమరు తున్నావు. నరే, ఇక్కడే ఉండిపోదాం, మీ వాళ్ళకి అభ్యంతరం లేక పోతే. వసీ ఎగె య్యొచ్చు. మాటా వినరొచ్చు. పాటా పాడొచ్చు. ఏవి టలా వెళ్ళిపో తున్నావ్ ;

లక్ష్మీదేవి

బాబు నిద్రపోయాడు.

అల్లుడు

వదుకోబెట్టి రా. గోదావ రొడ్డు కెరదాం.

... ...

అల్లుడు

[హుషారుగం తీసి పద్యం చదువుకొంటూ]

కనరో గౌతమి కన్నతల్లివి
దయా కల్లోలివిన్ తియ్య తీ
యని ఆ వెన్నెల పాల మీగడల
శయ్యన్ పవ్వళించేను మె

ల్లివి రాగాల పదాల లాలనల
జోలల్ పాడుచున్ చల్ల చ
ల్లివి కేలన్ తన బిడ్డలన్ విదుర
డోలన్ తూగగా నూపుచున్.

లక్ష్మదేవి

మీకూ రాగా లొస్తున్నాయే!

అల్లుడు

రావూ మరి నీవు పక్కనుంచే! లక్ష్మి. ఈ పడవమీద కూచుందాం. చెయ్యి పట్టుకో జారకుండా! (ఆ. (ఆ. జాగ్రత్త! లక్ష్మి. ఎంత బా వుంది దిక్కడ! పుస్తకాల్లో చదివినట్లూ, సినిమాల్లో చూసినట్లూ ఉంది దిదంతా. పైరు చేలూ, పచ్చని తోటలూ వడమ విండు గోదావరీ, పైన పండువెన్నెలా సృష్టిలో ఎక్కడా మన కోవ పీమలాంటి దేశం లేదు తెలుసా!

[సాకీ]

ఈ ప్రశాంత యామిని - ఈ గౌతమి - ఈ వెన్నెల
ఈ చల్లని దారులలో - ఎవరో - ఎవ రోహో!

లక్ష్మదేవి

(పాట)

అదే జాబిలి.

అల్లుడు

ఇదే నా చెలి!

ఇద్దరూ

చదిని నావ కదలాలీ -

లక్ష్మీదేవి

తరుల గుబురులో తారీ చేరీ
తరంగాల చిరుగాలీ.

ఇద్దరూ

నదివి నావ కదలాలీ;

అల్లుడు

కనులు కనులలో కరగాలీ;

లక్ష్మీదేవి

క్షణము క్షణ మిలా జరగాలి.

ఇద్దరూ

నా మది నీ మదిపై ఒరగాలీ
నీవూ, నేనూ, రేయీ హాయీ
ఇటులే నిలవాలీ
నదిని పడవ విలవాలీ;

ఈ ప్రశాంత యామిని - ఈ గౌతమి - ఈ వెన్నెల
ఈ చల్లని దారులలో - ఎవరో - ఎవ రోహో;

... ...

మారన్న

ఇదిగో: చూడు. వేను గుళ్ళోకి పురాణాని కెడుతున్నాను. అల్లా దొచ్చాక. భోజనా లయాక అద్దాయిసీ. అతన్ని పంపించు-

సీతమ్మ

అలాగే.

... ...

[పురాణ కాలక్షేపం]

హరిశాస్త్రి

ఆ తరవాత భరద్వాజుడూ. గౌతముడూ మొద లైన మహర్షులా ఏడుగురున్నూ దక్షిణాపథాన్నుంచి కదలి గోదావరితీరానికి వేంచేసి ఈవిధంగా ఆ దేవిని కీర్తించారు. ఏ వని: అమృతోపమానా లైన పిళ్ళతో జంతుకోటిని రక్షిస్తున్నావు నువ్వు. తల్లి వనదాని కేని వంశయం: గోదావరమ్మా: నీవు పృథివి నెల్లనూ రక్షించు పేరం టాలవు:

"గోదావరి గోదావరి
గోదావరి యంచు బిల్కి గుణవంతులకున్
గోదావరి తల్లీ సం
పాదింతు గదమ్మ నీవు భవ్యభదంబుల్"

అని వరమ ఋషులు ఆ తల్లిని చేతు లెత్తి ఆహ్వానించారు.

ఏవిధంగా ఆహ్వానించారయా:

"విచ్చేయ వమ్మ శ్రీ వృషభవాహన ధర
సామజ కటమ దాసారధార:

పయనమ్మ గావమ్మ భర్గ జటాటవీ
కుటజ శాఖా శిఖా కోరకంబ!

రా వమ్మ యాదిమ బ్రహ్మదో: పల్లవ
స్థిత కమండలు పుణ్య తీర్థజలమ!

లేవమ్మ విశ్వంభరా వధూటీ కంఠ
హార మౌక్తిక హార దామకంబ!

తెరలతో పీచికలతోడ తరులతోడ,
విమల డిండీర ఖండ తండములతోడ,

మురువు, తీవియు, నామోదమును, జివంబు,
వడువు నొప్పంగ గంగమ్మ నడువ వమ్మ!"

అని నత్త మహామునులూ ఆహ్వానించడమున్నూ, గౌతమీ గంగ ఆలకించడమున్నూ, కొండెత్తు కెరటాలతో, మరిగిపోయే మరుగులతో, వట్టరాని వేగంతో మున్యాశ్రమాన్ని చుట్టిబెట్టి ముంచె తే పే అద్దరిసీ, ఇద్దరిసీ-

"ప్రాగ్వంశంబులు స్రుక్కువంబులును
యూపస్తంభ పంక్తుల్ హవి
ర్భుగ్వేదీ నిలయంబులున్ —"

మరిన్నీ—

దేవార్చనా
నగ్నాసోమటికాకమండలు బ్రుసీ సంఘాతమున్

అన్నీ ఒక్కపెట్టున కొట్టుకు పోయాయా - అలాగ వచ్చింది ఆ బ్రహ్మాండ మైన వరద.

[సిటి హోరూ, కొంచెం దూరంగా కలకలం, గోలా, ఆర్తనాదాలూ-దూరాన్నుంచి దగ్గరగా, మరీ దగ్గరగా]

"వరద వరద సూరన్న కాపుగా రోయ్!"

"బాబూ కరణం గారూ, పల్లపు చేనుపక్క గండి పడి పోయిం దండి బాబోయ్!" "లెండి లెండి లేవండోయ్." "గోదావరి కాటిచెట్టు విలువున పొం గొచ్చేస్తోంది బాబోయ్." "పదమచేపుని కొంపలన్నీ మునిగి పోయాయా బాబోయ్!"

హరిశాస్త్రి

(ఆ.—ఏవిటీ - అలవి గానిప్రళయం వొచ్చిందే! ఉంగారు వదకండి. సూరన్న కాపూ, కరణంగారూ, నడవండి....

సూరన్న

పన్నాపీ! ఆ రేవుకాడ పడవ లెన్నున్నాయో తీయాండు—

కరణం

ముందు ఆడవాళ్ళనీ, పిల్లల్నీ మొరక పొలం చేర్చండి.

సూరన్న

ఒరే మబ్బన్నా! అడుగో ముంచుకు వచ్చేస్తుంచేనూ— ప్రాణాలు దక్కితే చాలు - పెట్టీ బేడా పంగతి తర్వాత చూదొచ్చు.

[హోరు పెద్దది పోతుంది]

దవ్వు దవ్వుల తరలి రెవరో
రివ్వు రివ్వున కదలి రెవరో
జలప్రళయం జలప్రళయం
మహావిలయం, మహావిలయం

క్రుద్ధ రుద్ర జటాటవీ స
న్నద్ధ గంగా తుంగ భంగా
లెపుడు దుమికినవో భువిపై
ఏల యురికినవో

జలప్రళయం జలప్రళయం
మహావిలయం మహావిలయం

విలయకాలపు మృత్యువా అది
ప్రళయ భైరవ నృత్యమా అది
మహాంకాళీ పటుకరాళీ
చటుల కరవా లోగ్ర ధారా
పటల విద్యుద్వహ్నులా :

జలప్రళయం జలప్రళయం
మహావిలయం మహావిలయం

ఝరియా మంజీర కిన్నెర
చేతులా చేతులా కలిపేయ్ :
జెబ్బలా జెబ్బలా కలిపేయ్ :

లోతులా విండేయ్;
గౌతమి పొంగి పొర్లింది

జలప్రళయం జలప్రళయం
వరదలూ, వరదల్లా వరదల్లా
ముళ్లంది పరవళ్లవిడి పరు
గుల్లవది తిరుముల్లసది నుర
గల్లా గ్రగిక్కింది - ఆదిగో
పుల్లి తొక్కింది - అరరే
గట్లి వెక్కింది!

వరదలూ వరదల్లా వరదలు
మిట్టి పల్లా లేకమై,
మిర్రు లోయలు ఏకమై,
పట్టణా ల్పల్లెలూ దిగబడి,
కట్టలూ కాలువలు తెగబడి,
పిట్టలై మానవులు భయపడి,
చెట్టు కొకరై లోకువై -
అర్ధరాత్రి ఇదేమి ప్రళయం!

జలప్రళయం జలప్రళయం
వరదలై పొంగింది గౌతమి
వరదలూ వరదల్లా వరదలు

తాను కడలికి తరలి తొందర:
కడలి తానై కదలి తొందర:
కడలి ఏదో గాథ మేదో:
ఏక మైనవి ఏడుపాయలు:
సప్తగౌతములా ఋషియే:
సప్త వార్నిధులా:

వరదలూ వరదల్లూ వరదలు

గోడలా కూలేని, మరి, పెను
మేడలా రాలేని - అయయో:
గొడుగోదం పాడిపంటా
కొట్టుకుని పోయేని - అరరే
కూలిపోతున్నాయ్ - అయయో
రాలిపోతున్నాయ్:

చెల్లిచెదరై పిల్లమేకా
చెదరి పోతున్నాయ్ - అసువులు
బెదరి పోతున్నాయ్
అయ్యయో అని అనే దెవరో
అయ్యయో అన వినే దెవరో
అర్ధరాత్రివి జలప్రళయం
జలప్రళయం:

తల్లి గౌతమి మనసు నొ౦తే
పిల్లలకు గతి యేది తల్లీ ;
అమ్మ గౌతమి ఆగ్రహి౦తే
బిడ్డలకు ది క్కేది తల్లీ ;

పిల్లలా లోపాల నెంచకు
బిడ్డలా పాపాల నెంచకు
పిల్ల మేకా పొలం పుట్రా
చల్లగా కాపాడు మమ్మా
నిన్నె నమ్మిన వార మమ్మా
కన్నతల్లీ వృద్ధ గౌతమి ;
కాంతి కాంతీ కాంతి గౌతమి ;

వేణుకుంజం

వేణుకుంజం

[ప్రకటనలో పిలా గానం. ఇర్ఫాదమాత్రం వినిపిస్తుంది]

కవి

విజయమునీ చెప్పింది వేణుకుంజం - ఒట్టు!
విజయమునీ చెప్పింది వేణుకుంజం!
ఓనాడు ఏటితో ఊసుపోకా, మనసు
ఊరికే విప్పింది వేణుకుంజం! విజయ.

ఊరు పదమటి ఏరు ఉన్నదా?

గొంతులు: ఉన్నది

చేరి మామిడితోట ఉన్నదా?

గొంతులు: ఉన్నది

తోటకూ ఒక పుంతబాటకూ నడుమనే
పాట పాడే వేణుకుంజం!

గొంతులు: ఆఁ! ఆఁ! విజయ.

తలయెత్తి ఇటు అటూ చూస్తుంది!

గొంతులు : చూసి ?

చూపింది మనసులో దాస్తుంది !

గొంతులు : అపుడు ?

వలిగాలి మెల మెల్ల వీస్తుంది !

చలియించి కథ చెప్పి వేస్తుంది !

గొంతులు : ఆఁ ! ఆ ! ॥నిజ॥

మగగొంతు

ఏమిటో - వేణుకుంజం చెప్పిన కథ ఏమిటో ?

కవి

కన్నె పేరంటా లిది. వించే. కడుపు చెరు వవుతుంది.

ఆడగొంతు

మాకు చెప్పగూడదో ఆ కథ ?

కవి

ఆ వేణుకుంజంలాగ చెప్పగలనో లేనో అని. ఆ సాయం కాలపు గాలీ. ఆ యేరు ఊ కొట్టడం - ఉఁ హూఁ - నే నలాగ చెప్పలేను. ఆ రోజునమాత్రం కథ ఒకే ఒక వెదురు చెప్పింది. నడుమ నడుమ కథ ఊపులో ఉండబట్టలేక, వెదుళ్ళన్నీ కలిసి పాడేయి - ఆడ వేణువులూ, మగ వేణువులూ. నాడు విన్న కథ నేటిదాకా మనస్సులో ఇముడ్చుకున్నాను. ఆలకించేవా రుంటే -

Check List

Book Number	MBOLSB09	Date	28/12/2021
Front Cover	NO	Back Cover	NO
Blank Pages	2, 40, 42, 62, 78, 126, 156		
Missing Pages	i to ii,		
Prepared By	Ch. Ramya	Cutting By	Ch. Ramya
Scanned By	Ch. Ramya	Pages	175